# ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



# వార్త

బుధవారం 14, ఆగస్టు 2024 | 16 పేజీలు




16వ పేజీలో...

## బీఆర్ఎస్ పాలనలో రాష్ట్రం అన్ని రంగాల్లో విధ్వంసం

కీర్తి, ప్రతిష్ఠ, ప్రచారం కోసం బటన్ నొక్కే వ్యక్తిని కాదు

హరీష్‌రావు వ్యాఖ్యలపై మంత్రి తుమ్మల తీవ్ర భావోద్వేగం

# రాజమార్గాన్నే.. రవాణా




2 లో..

## ఖమ్మంలో జోరుగా చాపకింద నీరులా గుట్కా వ్యాపారం

గుట్కా వ్యాపారంలో కోట్లకు పడగలెత్తిన ఎంఎన్ఆర్, ఇకేఆర్, గెల్లాలు

పట్టించుకోని పోలీస్‌శాఖ

ఖమ్మం బ్యూరో, ఆగస్టు 13, ప్రభాతవార్త: జిల్లాలో ఒకవైపు గంజాయి, మరోవైపు ఆన్లైన్‌లో మత్తు పదార్థాల రవాణా వణికిస్తుండగా, ఇంకో వైపు నిషేధిత గుట్కా మహమ్మారి వ్యాపారం మూడు పువ్వులు, ఆరు కాయలుగా విరాజిల్లుతూ యువతను మత్తుకు బానిసలుగా చేస్తూ యువతను నిర్వీర్యం చేస్తోంది. ఉమ్మడి జిల్లాలోని యువతను గుట్కాకు మత్తు పదార్థాల బానిసలుగా చేసి కోట్లాది రూపాయలు దండుకుంటున్న ఎంఎన్ఆర్, ఇకేఆర్, గెల్లాలు మత్తు పదార్థాల వ్యాపారం మాఫియాలుగా తయారయ్యారు. వీటిలో ప్రధానంగా పొగాకు, నికోటిన్ లాంటి ప్రాణహాని కలిగించే పదార్థాలకు మైనర్ల నుంచి మేజర్లు వృద్ధుల వరకు మహిళలతో సహా బానిసలుగా మారీ రోగ పీడతులవుతున్నారు. గుట్కా,ఖైనీ, గంజాయి, అంబర్, రేషన్‌బియ్యం అక్రమ దందాను కట్టడి చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు

## పశువుల్లా మారి... పసికందు ప్రాణం తీశారు



2వ పేజీలో...

-భద్రాద్రిలో దారుణ ఘటన

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త : రాను రాను మానవీయ విలువలు మంట కలిసిపోతున్నాయి ... ప్రేమ, జాలి, దయ, కరుణ వంటి మనోభావాలు తొలగి మనుషులు పశువులా కంటే క్రూరంగా తయారవుతున్నారడానికి ఇంతకన్నా సాక్ష్యం అవసరం లేదు. వివరాలలోకి వెళితే .. అప్పుడే పుట్టిన శిశువు (బాలుడు) రక్తపు మడుగులో భద్రాచలం గోదావరిలోని రాళ్ళపై మృత్యువాత పడి దర్శనమిచ్చింది. అటుగా వచ్చిన జాలర్లు, బ్రిడ్జిపై నుంచి వెళ్తున్న కొందరు పాదచారులు గమనించి పోలీసులకు సమాచారాన్ని అందించడంతో




16వ పేజీలో...

## స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల ఏర్పాట్లు సక్రమంగా నిర్వహించాలి

జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్

# పనులు చేయకుండానే.. బిల్లులు?

- పేపర్ల మీద లెక్కలకే పరిమితమైన సీతారామ ప్రగతి
- జిల్లా అధికారుల అండదండలతోనే భారీ కుంభకోణానికి తెర
- అక్రమార్కులను శిక్షించాలని జిల్లా ప్రజల డిమాండ్



కొత్తగూడెం, ప్రభాతవార్త: "ఇంటి దొంగను ఈశ్వరుడైనా పట్టుకోలేడు" అన్న సామెతను మనోళ్లు నిజం చేసే పనిలో పడ్డారనుకుంటాం... అందుకే ఆ రేంజ్‌లో అవినీతి అక్రమాలకు పాల్పడుతున్నారు. "దీపం ఉండగానే ఇల్లు చక్కదిద్దుకోవాలి" అన్నట్లు మన చేతిలో పవర్ ఉన్నప్పుడే అందినకాడికి

2వ పేజీలో...

## రాజమార్గాన్నే.. రవాణా

(మొదటి పేజీ తరువాయి..)

ఎంఎన్ఆర్ గుట్కాకు ప్రధాన డీలర్గా అవతారమెత్తి హైద్రాబాద్ నుంచి దొడ్డిదారిన లారీలలో గుట్కా బస్తాలను గల్లీ నుంచి ప్రతి పల్లెకు... పట్టణాల్లోని ప్రతి గల్లీ, ప్రధాన కూడళ్లలో వ్యాపారాన్ని కొనసాగిస్తున్నాడు. ఇదే తరహాలో మరో వ్యాపారి ఇకేఆర్ పొగాకుతో మత్తు పదార్థాలు కలిపిన వ్యాపారానికి మరో ప్రధాన డీలర్గా అవతారమెత్తి పాన్షాపులు, కిరాణా షాపులు, అంగళ్లలో యథేచ్ఛగా వ్యాపారం సాగిస్తున్నాడు. వీరితో పాటు ఖమ్మం రూరల్ మండలం నాయుడపేట, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు, ఖమ్మం అర్బన్ మండలం కొత్తగూడెం శ్రీనివాస్నగర్, గాంధీచౌక్ తదితర ప్రాంతాల్లో సబ్ డీలర్ల వద్ద నిషేధిత గుట్కాను స్టాక్లుగా ఉంచుతూ పాన్షాపులకు సరఫరా చేస్తున్నారు.

**– అధికార పార్టీ ముసుగులో....**

**పట్టించుకోని పోలీస్ శాఖ**

అధికార పార్టీ నాయకుల అండదండలు ఉన్నాయంటూ బహిరంగంగానే ప్రచారం చేసుకుంటూ మత్తు పదార్థాల వ్యాపారాన్ని కొనసాగిస్తున్నారు. ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు మీటింగ్లు జరిగే సందర్భంలో మత్తు పదార్థాల మాఫియా హడావిడి సృష్టిస్తూ అధికార ముద్రతో వ్యాపారాన్ని విచ్చలవిడిగా కొనసాగిస్తున్నారు. మత్తు పదార్థాలకు ప్రజలు బానిసలు కావొద్దంటూ ప్రకటనలు కురిపిస్తున్న పోలీస్శాఖ నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరించడం పట్ల పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఉమ్మడి జిల్లాలో నిషేధిత గుట్కా నికోటిన్ పొగాకు ఉత్పత్తులు బహిరంగంగా విచ్చలవిడిగా అమ్మకాలు కొనసాగిస్తూ ప్రజల ప్రాణాలతో చేలగాటమాడుతున్నారు.

**గుట్కాతో క్యాన్సర్ ( డాక్టర్ గొంగూర వెంకటేశ్వర్లు)**

గుట్కాకు నమలడం వల్ల తల,మెడ, నోటి క్యాన్సర్, నోటి సబ్ మ్యూకస్ ఫైబ్రోసిస్, అన్నవాహిక క్యాన్సర్, ప్యాంక్రియాటిక్ క్యాన్సర్ సోకే ప్రమాదం ఉంది.హృదయ సంబంధ వ్యాదులతో పాటు జీర్ణకోశ వ్యవస్థ కూడా దెబ్బ తింటోంది. ఆరోగ్యంగా ఉన్న జీవితాన్ని డబ్బుతో మత్తు పదార్థాలు కొనుగోలు చేసి సేవించడం వల్ల నిండు ప్రాణాలు పోయే ప్రమాదం ఉంది. ప్రధానంగా ఇటీవల కాలంలో యువత వీటికి బానిసలయ్యి పోతున్నారు. వీటి అమ్మకాన్ని ప్రభుత్వం నిషేదించాలి. అలాగే బాధ్యత యుత పౌరులంగా వీటి అమ్మకాలు జరగకుండా చూడాల్సిన బాధ్యత పౌర సమాజంపై ఉంది.

## కొత్తగూడెం రైల్వేస్టేషన్ వద్ద రోడ్డు విస్తరణకు అనుమతించండి

**- కరోనా కాలంలో నిలిచిన ఐదు రైలు సర్వీసులను పునరుద్ధరించండి**

**- దక్షిణ మధ్య రైల్వే జీఎంతో భేటీలో కోరిన ఖమ్మం ఎంపీ రఘురాంరెడ్డి**

**- ఉభయ జిల్లాలకు సంబంధించిన పలు అంశాల ప్రస్తావన**



**కొత్తగూడెం, ఆగస్టు 13 – ప్రభాతవార్త:**

ఉభయ జిల్లాలకు సంబంధించిన పలు రైలు సమస్యలను పరిష్కరించాలని ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాంరెడ్డి దక్షిణమధ్య రైల్వే జీఎం అరుణ్కుమార్ జైన్ను కోరారు. .మంగళవారం సికింద్రాబాద్లోని రైల్ నిలయంలో ఆయనతో భేటీ అయ్యారు. పలు గ్రామాలను అనుసంధానించే రోడ్డు కొత్తగూడెం రైల్వేస్టేషన్ సమీపంలో.... చాలా ఇరుకుగా ఉందని, దీని విస్తరణ అనేక ఏళ్లుగా అపరిష్కృతంగా ఉందని ప్రస్తావించారు. రైల్వేకి సంబంధించిన స్థలాన్ని రోడ్డు విస్తరణకు కేటాయించాలని, ఇందుకోసం కేంద్ర రైల్వే మంత్రిని సంప్రదించి వివరిస్తానని తెలిపారు. ఇంకా కోవిడ్ ఆపత్కాలంలో నిలిచిపోయిన, ముఖ్యంగా ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల రైల్వే ప్రయాణీకుల సౌకర్యార్థం ఆ సర్వీసులను పునరుద్ధరించాలని ఎంపీ కోరారు. మణుగూరు – ఖాజీపేట, డోర్నకల్ – భద్రాచలం రోడ్, బెల్గాం – భద్రాచలం రోడ్, ఖాజీపేట – విజయవాడ , విజయవాడ – పెద్దపల్లి రైలు సర్వీసులను తిరిగి ప్రారంభించాలని జీఎంను కోరారు. సికింద్రాబాద్ నుంచి భద్రాచలం రోడ్ రైలును మణుగూరు వరకు పొడిగించాలని జీఎంను కోరారు. ఖమ్మం రైల్వే స్టేషన్ సమీప శ్రీనివాసనగర్ వద్ద అదనపు ట్రాక్ విస్తరణ పనులతో డ్రైనేజీ వ్యవస్థను దెబ్బతిందని, ఇకనకడ అండర్గ్రౌండ్ డ్రైనేజీని నిర్మించాలని ఎంపీ రఘురాంరెడ్డి తెలిపారు.కొత్త రైల్వే లైన్ల కోసం ప్రణాళిక రూపొందించాలని అన్నారు. ఈ సందర్భంగా రైల్వే జీఎం స్పందిస్తూ... తప్పకుండా ఆయా సమస్యలను వీలైనంత త్వరగా పరిష్కరిస్తామని ఎంపీకి హామీ ఇచ్చారు.

## లక్ష్యసాధనపై దృష్టి సారించాలి

**రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి**

ప్రభాతవార్త, సూర్యాపేట:

విద్యార్థులకు చదువే లక్ష్యం కావాలని, చదువే జీవితంలో ఎదురయ్యే ప్రతి సమస్యకు పరిష్కారం చూపుతూ అభివృద్ధి బాటలో పయనింప చేస్తుందని రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి అన్నారు. సూర్యాపేట జిల్లా కేంద్రానికి చెందిన భూక్య దమోదర్ తన తల్లి భూక్య లక్ష్మి జ్ఞాపకార్థం ఇమాంపేట మోడల్ స్కూల్, కేజీబీవీ విద్యార్థినీలకు అందజేసిన బెడ్ షీట్స్ను విద్యార్థులకు పంపిణీ చేసి మాట్లాడారు. తాను పాఠశాలను దత్తత తీసుకొని ఇప్పటికే 10 లక్షల విలువ చేసే పరుపులను పంపిణీ చేసినట్లు తెలిపారు. అలాగే రూ.3లక్షలతో తలుపులు కిటికీలను రిపేరు చేయించడంతో పాటు బెంచీలకు రంగులు వేయించినట్లు వివరించారు. మోడల్ స్కూల్ సమస్యలపై కలెక్టర్కు విన్నవించగా ఆయన ఏడు లక్షలు కేటాయించడం హర్షనియమన్నారు. విద్యార్థులు చదువుకుంటే సమాజం అభివృద్ధి చెందుతుందని, సమాజం అభివృద్ధి చెందితే దేశం బాగుంటుందన్నారు. పాఠశాల అభివృద్ధికి దాతలు ముందుకు వచ్చి సహాయ సహకారాలు అందించాలని కోరారు. తాను మోడల్ స్కూల్కు కంప్యూటర్లు అందించేందుకు సిద్ధంగా ఉన్నానని అన్నారు. మోడల్ స్కూల్కు చెందిన ఇద్దరు విద్యార్థులు ఎంబిబిఎస్లో సీట్లు సాధిస్తారని ప్రిన్సిపాల్ చెపన్పడం అభినందనీయమన్నారు. పాఠశాలకు మంచి ప్లేగ్రౌండ్, సిసి రోడ్డు, బాస్కెట్ బాల్ కోర్టు ఏర్పాటు చేయించేందుకు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో డిసిడిఓ పూలమ్మ, ప్రముఖ వైద్యులు డాక్టర్ రామ్మూర్తి యాదవ్, దాత భూక్య దామోదర్, ప్రిన్సిపాల్ శంకర్ నాయక్, కేజీబీవీ ప్రిన్సిపాల్ హుక్సేన బేగం, నాయకులు వల్దాస్ దేవేందర్, ప్రభాకర్, ఉపేందర్పాల్గొన్నారు.

## పనులు చేయకుండానే బిల్లులు...?

(మొదటి పేజీ తరువాయి..)

దోచుకోవాలని గత రెండేళ్లుగా పనులు చేయకుండానే సీతారామా ప్రాజెక్టుకు సంబంధించిన బిల్లులు మార్చుకున్నట్లు సమాచారం. అయితే సీతారామా ప్రగతి మొత్తం పేపర్లకే పరిమితం చేశారు తప్ప క్షేత్రస్థాయిలో సీతారామా ప్రగతి మచ్చుకైనా కనపడటం లేదంటూ జిల్లా వాసులు ఆరోపిస్తున్నారు. కోట్ల రూపాయలు దండుకొని విలాసవంతమైన జీవితాలు గడుపుతున్నట్లు వినికిడి. ఓ పుణ్యక్షేత్ర పరిధిలోని విలువైన ప్లాట్లు, విల్లాలు, ఉమ్మడి జిల్లా కేంద్రంలో, భాగ్యనగరంలో కోట్ల రూపాయలు విలువ చేసే ప్లాట్లు కొనుగోలు చేసినట్లు కూడా జిల్లా ప్రజలు ఆరోపిస్తున్నారు. గత ప్రభుత్వ హయాంలో బాగానే దండుకున్నట్లు పలువురు చెప్పుకుంటున్నారు. అడిగే వారు లేకపోవడంతో, అందిన కాడికి దోచుకున్నప్పటికీ అధికారుల అండదండలు పుష్కలంగా ఉండటం, జిల్లాస్థాయి అధికారుల అండదండలతో ఈ భారీ కుంభకోణానికి తెరలేపుతున్నట్లు తెలుస్తోంది. సీతారామా ప్రాజెక్టు ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసి గత రెండేళ్లుగా జరిగిన అన్ని పనులపై సమగ్ర సర్వే నిర్వహించి అక్రమార్కులను చట్టపరంగా శిక్షించి ప్రభుత్వ ధనాన్ని కాపాడాలని జిల్లా ప్రజలు కోరుతున్నారు.

## పశువుల్లా మారి... పసికందు ప్రాణం తీశారు

(మొదటి పేజీ తరువాయి..)

చూస్తే మంత్రసానులు డెలివరీ చేసిన విధంగా ఉందనే అనుమానాలను సైతం వ్యక్తం చేస్తున్నారు. పట్టణ వ్యాప్తంగా ఉన్న సీసీ కెమెరాలను క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు. ఏది ఏమైనా ఇంతటి విషాధకర సంఘటన చూపరులను చెమర్చింది. పెండ్లిళ్లు అయ్యి యేండ్లు గడిచినా సంతానం లేక ఎంతోమంది దంపతులు బాధపడుతుంటారని, అటువంటి వారిని సంతాన భాగ్యం కలిగించకుండా సంతాన భాగ్యం విలువ తెలియని వారికి ఎందుకు ఈ వరం ప్రసాదిస్తావయ్య రామచంద్రా అంటూ కన్నీటిపర్యంతమయ్యారు.

## బయ్యారంలో కలెక్టర్ సుడిగాలి పర్యటన

**బయ్యారం, ఆగస్టు13, ప్రభాతవార్త**

మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ అద్వైత్కుమార్సింగ్ మంగళవారం బయ్యారం మండలంలో సుడిగాలి పర్యటన చేశారు. నామలపాడులో ఏకలవ్య పాఠశాలను తనిఖీ చేసి పిల్లలకు అందిస్తున్న భోజన మెనూ, విద్యార్థుల సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు. డైనింగ్హాల్, కిచెన్, క్లాస్రూమ్స్, గ్రౌండ్ను పరిశీలించి పిల్లలకు ఎలాంటి ఇబ్బంది కలిగించకుండా సౌకర్యాలు కల్పించాలని, రుచికరమైన భోజనం అందించాలని సిబ్బందిని ఆదేశించారు. అనంతరం గంధంపల్లి, బయ్యారం, ఇర్సులాపురం ప్రాథమిక ఆరోగ్యకేంద్రాలను తనిఖీ చేసి సిబ్బంది వివరాలు, ఖాలీలను అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్య కేంద్రం పరిధిలో గ్రామాలలో ఏఎన్ఎం, ఆశ కార్యకర్తలు ఇంటింటి సర్వే నిర్వహించి విష జ్వరాలు రాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఫైలేరియా నివారణ కార్యక్రమం విస్తృతంగా నిర్వహించాలని పూర్తిస్థాయిలో ప్రజలకు అవగాహన కల్పించాలని, షెడ్యూల్ ప్రకారం కార్యక్రమం నిర్వహించుటకు సంబందిత వైద్యసిబ్బందిని ఆదేశించారు. ఆరోగ్య కేంద్రంలో నిత్యం వైద్యసేవలు అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని తగినన్ని మందులు సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు. సిబ్బంది హాజరు పట్టిక, మందుల స్టాక్ వివరాలు, ఓపి, ఐపి రిజిస్టర్లు తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో కలెక్టర్ వెంట తహశీల్దారు విజయ, ఎంపిడివో ధైవదీనం, ఆర్సిఓ హరిసింగ్, డాక్టర్ విజయ్కుమార్, డాక్టర్ సాగర్, కళావతి, రజిత, పవన్, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

## ఆసుపత్రిలో వైద్య సేవలు ప్రారంభానికి చర్యలు : జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా

**ఆసుపత్రిలో ఏర్పాట్లను క్షేత్ర స్థాయిలో పరిశీలించిన కలెక్టర్**

**నర్సంపేట, ఆగస్టు 13, ప్రభాతవార్త**

నర్సంపేట జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య సేవలు ప్రారంభానికి వేగవంతంగా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ అధికారులతో కలిసి నూతనంగా నిర్మించిన జిల్లా ప్రభుత్వ వైద్య కళాశాలలో సమకూర్చిన పరికరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కళాశాల నిర్వహణ, ఆస్పత్రిలో సేవలందించేందుకు అవసరమైన బోధన, బోధనేతర సిబ్బంది, ఇతర మౌలిక వసతులు, పరికరాలు సమకూర్చుకొని వైద్య సేవలు అందించుటకు చర్యలు తీసుకోవాలని ప్రిన్సిపాల్ను కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వైద్య కళాశాల ప్రిన్సిపాల్ మోహన్ దాస్, మెంటర్ డాక్టర్ రాంకుమార్ రెడ్డి, ఆసుపత్రి సూపరింటెండెంట్ గోపాల్, తహసీల్దార్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థి దశలో ప్రతీనిమిషం ఎంతో విలువైనది

## విద్యను ఎప్పుడూ నిర్లక్ష్యం చేయకూడదు... జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా

జనగామ టౌన్, ఆగస్టు 13 ప్రభాతవార్త : విద్యార్థులు విద్యను ఎప్పుడూ నిర్లక్ష్యం చేయకూడదని, విద్యార్థి దశలో ప్రతీ నిమిషం ఎంతో విలువైనదని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా సూచించారు. జనగామ జిల్లాకేంద్రంలోని మైనార్టీ జూనియర్ కళాశాలతోపాటు మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాలను, మహాత్మా జ్యోతి భా పూలే రెసిడెన్షియల్ పాఠశాలను మంగళవారం కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈసందర్భంగా కలెక్టర్ విద్యార్థుల వసతిగృహాలను, కళాశాల, పాఠశాలకు సంబంధించిన వంటశాలలను నిశితంగా పరిశీలించి నాణ్యతా ప్రమాణాలను అడిగి తెలుసుకున్నారు. నరవభుత్వ పాఠశాలలన్నీ ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉండాలని, విద్యార్థుల హాజరు శాతాన్ని పెంచాలన్నారు. సీజనల్ వ్యాధులపట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. చుట్టూ పరిసరాలన్నీ ఎప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, పాఠశాలలో మౌళిక వసతులపట్ల దృష్టిసారించాలన్నారు. చదువులో వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక తరగతులను నిర్వహించి వారిని ఇంప్రూవ్ చేయాలని ప్రిన్సిపాల్‌కు సూచించారు. అనంతరం కలెక్టర్ రిజ్వాన్‌భాషా విద్యార్థులతో మాట్లాడుతూ విద్యను ఎప్పుడూ నిర్లక్ష్యం చేయకూడదని, విద్యార్థి దశలో ప్రతీ నిమిషం ఎంతో విలువైనదని, నిరంతరం విద్యపైన శ్రద్ధపెట్టి వందశాతం ఉత్తీర్ణత సాధించి ఉన్నత విద్యను అభ్యసించాలన్నారు. ఈసందర్భంగా కలెక్టర్ ఇబ్బందులు ఏమైనా ఉన్నాయా.. మెనూ ప్రకారం భోజనం అందుతుందా లేదా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి బి.రవీందర్, కళాశాల ప్రిన్సిపాల్ పి.అనిల్‌బాబు, పాఠశాల ప్రిన్సిపాల్ కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.





# కాజీపేట ఏసీపీ కార్యాలయాన్ని సందర్శించిన సిపి



వరంగల్ క్రైమ్, ప్రభాతవార్త : వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా మంగళవారం కాజీపేట ఏసీపీ కార్యాలయమును సందర్శించారు. ఈ సందర్భంగా కాజీపేట డివిజన్ పరిధిలోని పోలీస్ అధికారులతో సమావేశమయి కాజీపేట డివిజన్ పరిధిలో నేరాల నియంత్రణకు తీసుకోవాల్సిన ముందస్తు చర్యలతో పాటు పెండింగ్ కేసులపై పోలీస్ కమిషనర్ అధికారులతో ముచ్చటించారు. ఈసమావేశంలో సెంట్రల్ జోన్ డీసీపీ షేక్ సలీమా, కాజీపేట ఏసీపీ తిరుమల్‌తో పాటు ఇన్స్‌పెక్టర్లు ఎస్ఐ పాల్గొన్నారు.

# తెలంగాణ అకాడమీ ఆఫ్ సైన్సెస్ ఫెల్లో పత్రాలు అందుకున్న బాధ్యులు



ఎడ్యుకేషన్ కేయూ, ఆగస్టు 13 ప్రభాతవార్త : తెలంగాణ అకాడమీ ఆఫ్ సైన్సెస్ (టీఏఎస్) ఫెల్లో లుగా కేయూ ఆచార్యులు ఆచార్య బి.వెంకట్రామరెడ్డి (ఫిజిక్స్), ఆచార్య ఎన్.ప్రసాద్ (ఫార్మసీ), ఆచార్య టి.సవితా జ్యోత్స్న(కెమిస్ట్రీ), ఆచార్య ఎస్.రామ్‌రెడ్డి(బోటనీ), డాక్టర్ టి.శాస్త్రీ (బయోటెక్నాలజీ), అసోసియేట్ ఫెల్లోలుగా డాక్టర్ బి.మంజుల, డాక్టర్ డి.రమేష్(కంప్యూటర్‌సైన్స్), డాక్టర్ ఎన్.శ్రీధర్ (జియాలజీ), డాక్టర్ ఎం.రజనీకాంత్ (బయోటెక్నాలజీ) ఉన్నారు. దీనికి సంబంధించిన పత్రాలు హైదరాబాద్ ఎన్‌జీఆర్‌ఐలో జరిగిన ఓ సమావేశంలో వారు అందుకున్నారు. ఈసందర్భంగా వీరిని బోధనా బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు అభినందించారు.

# ప్రణాళిక బద్ధంగా నాటు సారాపై ఉక్కు పాదం మోపండి

## ఆగష్టు 31 నాటికి వరంగల్ జిల్లాను నాటుసారా రహిత జిల్లాగా మార్చండి.

### వరంగల్‌జిల్లా ఎక్సైజ్ అధికారుల సమీక్ష సమావేశంలో ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టర్ కమలాసన్ రెడ్డి ఆదేశాలు




వరంగల్ క్రైమ్, ప్రభాతవార్త : పల్లెల్ని, తాండాలను పట్టిపీడిస్తున్నటువంటి నాటు సారాను తుద ముట్టించడానికి అందరూ పూర్తిస్థాయిలో పనిచేయాలని ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టర్ విబి కమలాసన్‌రెడ్డి సూచించారు. ఉమ్మడి వరంగల్ జిల్లా స్థాయి ఎక్సైజ్ అండ్ ఇన్ఫోజిమెంట్ అధికారుల సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈసమావేశం హనుమకొండ కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆగస్టు 31 నాటికి ఉమ్మడి వరంగల్ జిల్లాలో నాటు సారా లేకుండా చేయడానికి మీ వంతుగా కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని పేర్కొన్నారు. ఇప్పటివరకు వరంగల్ జిల్లాలో నాటు సారాపై ఉక్కుపాదం మోపడానికి యంత్రాంగం చేసిన కృషి చాలా ప్రశంసనీయంగా ఉందని మరింత చొరవ తీసుకొని పూర్తిస్థాయిలో నిర్మూలించాలని డైరెక్టర్‌గారు ఎక్సైజ్ సిబ్బందిని ఆదేశించారు. ప్రధానంగా నాటు సారా తయారీ తయారీకి వినియోగించే బెల్లం ఆలం సరఫరాపై గట్టిగా నిఘా పెట్టాలని సరఫరా చేస్తున్న వ్యక్తులపై కూడా కఠినమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అవసరమైతే పీడీ యాక్ట్ కూడా పెట్టి వారిని కోర్టు మెట్లు ఎక్కించాలని ఆదేశించారు. నాటు సారాపై కేసుల చేయడంతో పాటు అవసరమైన నిందితులు కోర్టు మెట్లు ఎక్కాలంటే చార్జిషీట్ ఫైల్ చేసి పకడ్బందీగా వారికిజైలు శిక్ష పే విధంగా ఆర్థికంగా నష్టం కలిగే విధంగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. పెండింగ్‌లో ఉన్నటువంటి కేసులను త్వరితగతిన పూర్తిచేసి, కొత్త కేసులను పకడ్బందీగా తయారుచేసి నిందులకు శిక్షపడే విధంగా అవసరమైన చర్యలు చేట్టాలని కోరారు. నాటు సారాతో పాటు డ్రగ్స్ ఎన్‌డిపిఎస్ కేసులపై దృష్టి పెడుతూనే మరోపక్క పెండింగ్ నిందితులకు నోటీసులు ఇచ్చి వారిని కోర్టు వరకు రప్పించాలని అన్నారు. కిందిస్థాయి సిబ్బందికి ఎప్పటికప్పుడు ఆయా ఎక్సైజ్ సూపరిండెంట్స్ ఏఈఎస్‌లు అసిస్టెంట్ కమిషన్లు డిప్యూటీ కమిషనర్ ఎప్పటికప్పుడు వారికి తగిన సూచనలు సలహాలు ఇస్తూ ముందుకు సాగాలన్నారు. ఈ సమావేశానికి ప్రత్యేకంగా హాజరైన వరంగల్ పోలీస్ కమిషనర్ అంబరీ కిషోర్ జా మాట్లాడుతూ ఎక్సైజ్ శాఖకు మా డిపార్ట్మెంట్ పూరిన స్థాయిలో సహకారం అందిస్తామని నాటుసారా గంజాయి ఇతర డ్రగ్స్‌పై కలిసి సమిష్టిగా పనిచేసి ముందుకు సాగుతామని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వం ఇచ్చినటువంటి ఆదేశాల మేరకు అందరం కలిసి వరంగల్‌ను డ్రీ డ్రగ్స్ ఏరియా ఫ్రీ నాటుసారా ఏరియాగా తీర్చిదిద్దాలన్నదే మా లక్ష్యం అని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈసమావేశంలో ఎక్సైజ్ ఎన్ఫోర్స్‌మెంట్ జాయింట్ కమిషనర్ ఖురేషి, ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ అంజన్‌రావు, అసిస్టెంట్ కమిషనర్ నాగేందర్ రావుతో పాటు ఐదు జిల్లాల ఎక్సైజ్ సూపరింటెంట్లు సిఐలు ఎస్ఐలు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

# గతుకుల రోడ్డుకు అతుకులు ఎప్పుడో...?

**చిన్నపాటి వర్షానికే అధ్వాన్నంగా మారుతున్న రోడ్లు**
**ప్రమాదకరంగా మారిన గుంతలు**
**రాకపోకలకు తపని తిప్పలు**
**పట్టించుకోని సంబంధిత అధికారులు**
**బిటి రోడ్డు వేయాలని గ్రామస్తుల మొర**

మోతె,13ఆగస్టు,ప్రభాతవార్త:



అధికారుల నిర్లక్ష్యం పాలకుల అలసత్వంతో గ్రామాలకు వెళ్లే రోడ్లు పూర్తిగా ధ్వంసమై గుంతలమయంగా మారాయి. చిన్న వర్షానికే చిత్తడిగా మారి ప్రయాణికుల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతుందని మండలంలోని వివిధ గ్రామాల ప్రజలు ఆవేధన వ్యక్తం చేస్తున్నారు. విద్యార్థులతోపాటు వివిధ పనుల నిమిత్తం మండల కేంద్రానికి వెళ్లేవారు ఇబ్బందులు ఎదు ర్కొంటు న్నారు. వర్షంపడి గుంతల్లో నీరు నిలుస్తుండటంతో రోడ్డు ఏదో.. గుంత ఏదో అర్థం కాక వాహనదారులు ప్రమాదాలబారిన పడుతునారు. ఇలాంటి రోడ్లపై ప్రయాణించాలంటే నరకం కనబడుతుందని గ్రామస్తులు వాపోతున్నారు. మండలంలో ప్రధానంగా అన్నారిగూడెం నుండి కరక్కాయల గూడెం వరకు, కరక్కాయల గూడెం నుండి నర్సింహాపురం, ఉర్లుగొండనుండి సర్వారం వరకు ,నరసింహాపురం నుండి రంగాపురం తండా వరకు రోడ్లు పూర్తిగా ధ్వంసం అయ్యాయి. వర్షం పడిందంటే కంకర రోడ్డుపై ప్రయాణం ప్రజలకు నరకయాతనగా మారిందని ప్రజలు వాపోతున్నారు. గత ప్రభుత్వ హయాంలో ఎన్నికలముందు ఆయా గ్రామాల రోడ్ల నిర్మాణ పనులకు హడా వుడిగా శంకుస్థాపన చేసినప్పటికీ పనులు శంకుస్థాపనలకే పరిమితం అయ్యాయి. ఈ రోడ్లపై ప్రయా ణించాలంటేనే ప్రయాణికులకు తిప్పలు తప్పడం లేదు. అయినప్పటికీ సంబంధిత అధికారులుగాని, నాయకులుగాని పట్టించుకున్న దాఖలాలు లేవనే చెప్పవచ్చు. గత కొన్నేళ్ల క్రితం నిర్మించిన ఈ రహ దారులు ధ్వంసం అయ్యాయి. ద్విచక్రవాహనదారులతో పాటు అవ సరాల నిమిత్తం వచ్చే భారీ వాహనాలకు ఈ రోడ్లపై వెళ్లాలంటే చుక్కలు కనిపి స్తున్నాయి. గుంతలమయంగా మారిన ఈ రోడ్లకు మరమ్మత్తు చేపట్టి నూతన బిటి రోడ్లు ఎప్పుడు వేస్తారోనని ,ఈ రోడ్లకు మోక్షం ఎప్పుడో అని వాహన దారులు,ప్రజలు ఎదురుచూస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు,ప్రజా ప్రతినిధులు స్పందించి రోడ్ల నిర్మాణానికి పూనుకోవాలని గ్రామాల ప్రజలు ,ప్రయాణికులు కోరుతున్నారు.

# క్రీడలు మానసిక ఉల్లాసానికి ఎంతో దోహదపడుతాయి: ధర్మానాయక్

మిర్యాలగూడ, ఆగస్టు 13 ప్రభాతవార్త

క్రీడలు మానసిక ఉల్లాసానికి ఎంతో దోహదపడుతాయని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి.ధర్మానాయక్ అన్నారు. మంగళవారం 78వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు వ్యాసరచన, క్విజ్, కబడ్డీ క్రీడలను నిర్వ హించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతి భను వెలికి తీసేందుకు క్రీడలు దోహదపడుతాయన్నారు. ఈ కార్య క్రమంలో ఉపాధ్యా యులు ఉపేందర్, ముంతాజ్, కొర్ర కృష్ణకాంత్ నాయక్, తావుర్య, సంతోష్, అనిత, జ్యోతి, ధనలక్ష్మి, అశ్విని, స్పందన, వెంకట్రాం రెడ్డి, బేబిరాణి, వినోద, కాంతయ్య, కరుణాకర్, సుప్రజ, సీమా, నసీన్, పేరయ్య, రేణుక తదితరులు పాల్గొన్నారు.




# వచ్చిన అవకాశాలు యువత అందిపుచ్చుకోవాలి

**-జాబ్‌మేళాలో ఐటిడిఏ పీవో బీ.రాహుల్**

*భద్రాచలం, ప్రభాతవార్త :*

నిరుద్యోగులైన గిరిజన యువతి, యువకులు పై స్థాయి వరకు చదువుకుని ఇంటిపట్టునే ఖాళీగా ఉండకుండా ప్రస్తుతం అందివచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని, తనకు తాను జీవిస్తూ తన కుటుంబాన్ని తల్లిదండ్రులను పోషించుకుని, అర్హత మేరకు ప్రభుత్వ ఉద్యోగం వచ్చే వరకు జీవనోపాధికి వెసులుబాటు కల్పించుకోవాలని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బీ.రాహుల్ అన్నారు. మంగళవారం ఐటిడిఏ ప్రాంగణంలోని గిరిజన భవనంలో నిర్వహించిన మెగాజాబ్ మేళాలో ఆయన పాల్గొని, వివిధ కంపెనీల నుంచి వచ్చిన ప్రజాప్రతినిధులు గిరిజన యువతి, యువకులు అందిస్తున్న సలహాలు, సూచనలు సావధానంగా విన్న అనంతరం ఆయన మాట్లాడుతూ ..



చిన్నతనంలో మన తల్లిదండ్రులు 10వ తరగతి వరకు చదువుతే నీ జీవితం బాగుపడిపోతుందని సలహా ఇచ్చేవారని, ఆ తరువాత ఇంటర్మీడియట్‌లో ఎంపీసీ తీసుకుంటే ఇంజనీరింగ్, బైపీసీ తీసుకుంటే డాక్టర్‌లు, అలాగే బీ.టెక్ డిగ్రీ కోర్సు చేసిన తరువాత ఈ నాలుగు సంవత్సరాల కాలంలో అనుకున్న ఉద్యోగం సాధించుకోవచ్చనే ఆత్మవిశ్వాసం ప్రతి ఒక్కరికి కలుగుతుందని ఆయన అన్నారు. కానీ ప్రభుత్వం ఉద్యోగం అనేది ఈ పోటీ ప్రపంచంలో సాధించాలంటే ఎంతో శ్రమించాలని, అందుకు ప్రతి ఒక్కరూ మెగా జాబ్ మేళాలో వివిధ కంపెనీలలో అర్హత మేరకు ప్రైవేటు ఉద్యోగంలో చేరి పనులు చేసుకుంటున్నారని అన్నారు. అనంతరం 19 కంపెనీల ప్రతినిధులు గిరిజన యువతీ, యువకులకు ఇస్తున్న సలహాలు, సూచనలను ఆయన పరిశీలించారు. యువతి యువకులు 1200 మంది హాజరు కాగా జాబ్‌మేళాలో విద్యార్హతలు బట్టి 400ల మంది ఎంపిక అయ్యారు. వీరికి ఐటిడిఏ పీవో బీ.రాహుల్ నియామక పత్రాలను అందించారు. ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అదికారి డేవిడ్‌రాజ్, జేడీఎం హరికృష్ణ, వివిధ కంపెనీల ప్రతినిధులు, గిరిజన యువతి, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యతోనే దేశాభివృద్ధి సాధ్యం

**-తహసిల్దార్ ముజాహిద్**

*బూర్గంపహాడ్, ప్రభాతవార్త :*




విద్యాభివృద్ధితోనే దేశ అభివృద్ధి సాధ్యమవుతుందని తహసిల్దార్‌ముజాహిద్, ఐటీసీ కాంట్రాక్టర్‌ల అసోసియేషన్ అధ్యక్షుడు పాకాల దుర్గాప్రసాద్ అన్నారు. మంగళవారం సోంపల్లి ప్రాథమిక పాఠశాలలో బదిలీపై వెళ్ళిన ఉపాధ్యాయులు సన్మాన కార్యక్రమం పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోవిందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ఈ సన్మాన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .. సోంపల్లి పాఠశాలలో 12 సంవత్సరాలుగా పనిచేసి విద్యార్థులకు చక్కటి పునాది విలువలతో కూడిన విద్యను అందజేసి, పర్యావరణ పరిరక్షణలో భాగంగా మట్టి వినాయక విగ్రహాలను ప్రతి సంవత్సరం విద్యార్థులకు స్వయంగా తయారు చేసి పంపిణీ చేస్తూ వారి అభివృద్ధ్యే ధ్యేయంగా, పాఠశాల అభివృద్ధికి అహర్నిశలు కృషి చేసి మౌళిక వసతులు ఏర్పరిచి కార్పొరేట్ పాఠశాలకు ధీటుగా తీర్చిదిద్ది స్వచ్ఛభారత్ పురస్కార్ అవార్డును అందుకుని జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును కలెక్టర్ చేతులమీదుగా, రాష్ట్ర స్వచ్ఛ విద్యాలయ పురస్కారం ఆనాటి విద్యాశాఖ మంత్రి ద్వారా అందుకుని పాఠశాలతో పాటు సోంపల్లి గ్రామానికి మంచి పేరు తీసుకుని వచ్చిన ఉపాధ్యాయులను అభినందించారు. గ్రామాలలోని పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు, విద్యార్థుల పట్ల ప్రత్యేకమైన దృష్టి చూపడం ద్వారా విద్యార్థులు ఉన్నతమైన స్థాయికి ఎదిగేందుకు అవకాశాలు ఉంటాయన్నారు. అంతేకాకుండా పిల్లల తల్లిదండ్రులు పిల్లలను చదివించే విషయంలో అశ్రద్ధ తీసుకోవాలన్నారు. అనంతరం బదిలీపై వెళ్ళిణ మోహన్, సైదులు, రవి, తిరుపతమ్మను ఘనంగా గ్రామస్తులతో కలిసి శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సన్మాన కార్యక్రమంలో కాంప్లెక్స్ హెచ్.ఎం.ఉషారాణి, మొరంపల్లి బంజర్ హై స్కూల్ హెచ్‌ఎం ఆదినారాయణ, మొరంపల్లి బంజర్ హై స్కూల్ రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు కే.వెంకటేశ్వర్లు శిరోమణి, పోలవరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉమా గ్రామస్తులు గాదె నర్సిరెడ్డి, బాగి వెంకట్‌రావు, నస్కూరి లక్ష్మీనారాయణ, పండుగ రాములు, బర్ల ప్రభాకర్, పాఠశాల సిబ్బంది, పిల్లల తల్లిదండ్రులు, బర్ల అనసూర్యమ్మ, పండుగ సుశీల, అంగన్‌వాడీ టీచర్ గోపోజి, దేవామణి, తదితరులు పాల్గొన్నారు.

## ఐటిఐలలో ప్రవేశాల కొరకు ధరఖాస్తుల ఆహ్వానం

*భద్రాచలం, ప్రభాతవార్త :*



2024 - 2025 విద్యా సంవత్సరమునకు గాను ప్రభుత్వ, ప్రైవేటు ఐటిఐలలో ప్రవేశాల కొరకు, మూడవ విడత ఆన్‌లైన్ ధరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ప్రభుత్వ ఆశ్రమ పారిశ్రామిక శిక్షణ సంస్థ, కృష్ణసాగర్ ఇంచార్జ్ ప్రిన్సిపల్ ధర్మాచారి ఒక ప్రకటనలో తెలిపారు. అభ్యర్థులు ఐటీఐ.తెలంగాణ.జీవోవి.ఇన్ అనే వెబ్‌సైట్ నందు ధృవీకరణ పత్రాలు అప్‌లోడ్ చేసుకుని, పదవ తరగతి పాస్ అయ్యి, 01.08.2024 తేదీ నాటికి 14 సంవత్సరాలు నిండిన వారై ఉండి, ఈ నెల 17న తేదీ వరకు ఆన్‌లైన్ ద్వారా ధరఖాస్తులు సమర్పించాలని ఆయన అన్నారు.

## ఆదివాసీ మహిళలు స్వశక్తితో జీవనాధారం పెంపొందించుకోవాలి

**-ఐటిడిఏ పీవో బీ.రాహుల్**

*భద్రాచలం, ప్రభాతవార్త :*



ఆదివాసీ, గిరిజన మహిళలు ఇంటిపట్టునే ఖాళీగా ఉండకుండా ఐటిడిఏ సహకారంతో స్వశక్తితో జీవనాధారం పెంపొందించుకోవడానికి చిన్న తరహా పరిశ్రమలు నెలకొల్పుకుని ఇంటికి అవసరమైన వస్తువులతో పాటు ఆరోగ్యాన్ని ఇచ్చే తినుబండారాలు తయారు చేసి వాటిని అమ్మకాలు జరిపి వారి కుటుంబాన్ని పోషించుకోవడమ కాక పదిమందికి ఉపాధి కల్పిస్తున్న మహిళలకు ప్రతి ఒక్కరూ చేయూత అందించాలని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బీ.రాహుల్ అన్నారు. మంగళవారం ఐటిడిఏ ప్రాంగణంలోని గిరిజన భవనం నందు ఏర్పాటు చేసిన మెగా జాబ్‌మేళా కార్యక్రమం సందర్భంగా భద్రాద్రి శ్రీరామజాయింట్ లియాబిలటీ యూనిట్ మహిళలు చిన్న తరహా పరిశ్రమలు నెలకొల్పుకుని ఆదివాసీ మహిళలు వారే సొంతంగా తయారు చేసిన నాప్‌కిన్‌లు చేసి మూడు నెలలకు ఒకసారి చొప్పున 50వేల చొప్పున జీసీసీకు సరఫరా చేసి ఆర్థికంగా లబ్ధిపొంది జీవనోపాధికల్పించుకుంటున్నారని, ఖాళీ సమయాలలో ప్రతి మనిషికి ఆరోగ్యానికి పనికి వచ్చే మిల్లెట్ బిస్కెట్లు కొర్రలతో తయారు చేసి బిస్మిల్లా బాద్, రాగి, జొన్న బావా, ప్రతి సోమవారం ఐటిడిఏ కార్యాలయానికి వచ్చే ప్రజలకు ముఖ్య సందర్భాలలో స్టాల్స్ ఏర్పాటు చేసి ప్రముఖులకు సరైన ధరలకు అమ్మకాలు జరుపుకోవడానికి అవకాశం ఇవ్వడం జరిగిందని అన్నారు. ఎటువంటి కల్తీ లేకుండా వారు సొంతంగా తయారు చేసిన ఈ తినుబండారాలు ప్రతి ఒక్కరూ కొనుగోలు చేసి వారిజీవన బృతికి తోడ్పాటు అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్‌రాజ్, మేనేజర్ ఆదినారాయణ, జేడీఎం హరికృష్ణ, గ్రూప్ మహిళలు వెంకటలక్ష్మి, లలిత, సమ్మక్క, మంగవేణి, నాగప్రమీల, చుక్కమ్మ, రూప తదితరులు పాల్గొన్నారు.

## నిత్యాన్నదానం నిమిత్తం విరాళం

*భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :*

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహించే నిత్యాన్నదాన పథకానికి మంగళవారం ఖమ్మం పట్టణంలోని మామిళ్ళగూడెంకు చెందిన ఊటుకూరు శ్రీనివాసరావు రూ.1,00,116ల విరాళాన్ని సమర్పించారు. శ్రీస్వామి వారి దర్శనార్థం విచ్చేసిన వీరు ముందుగా ఈ విరాళాన్నిదేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎల్.రమాదేవికు అందేశారు. ఈ సందర్భంగా దేవస్థాన అధికారులు శ్రీస్వామి వారి అంతరాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహింపజేశారు. వేదపండితులు దేవస్థాన ఆవరణంలోని శ్రీలక్ష్మీతాయారమ్మ వారి సన్నిధిలో వేదాశీర్వచనం అందజేశారు. ఈవో వెంట పర్యవేక్షకుడు లింగాల సాయిబాబాకు, ప్రధానార్చకులు కే.ఈ.స్థలశాయి, మురళీకృష్ణమాచార్యలు ఉన్నారు.

## ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి కాంట్రాక్ట్ కార్మికుల మెరుపు సమ్మె

*భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :*



భద్రాచలం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో వివిధ విభాగాలలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులు శానిటేషన్, పేషెంట్‌కేర్, సెక్యూరిటీ, ఇతర విభాగాల్లో పనిచేస్తున్న సుమారు 100 మంది కార్మికులు గత నాలుగు నెలలుగా వేతనాలు రావడం లేదని మంగళవారం మెరుపు సమ్మెకు పిలుపునిచ్చి విధులను బహిష్కరించి ఏరియా ఆసుపత్రి ప్రధాన గేటు వద్ద బైఠాయించారు. సమ్మె ప్రారంభానికి ముఖ్య అతిథిగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఏ.జే.రమేష్ సమ్మె శిభిరాన్ని ప్రారంభించి మాట్లాడారు. అనేకసార్లు స్థానిక ఎమ్మెల్యే, ఆసుపత్రి సూపరింటెండెంట్, ఆఖరికి కమీషనర్ దృష్టికి కూడా తీసుకుని వెళ్ళి వినతిపత్రాలు ఇచ్చి ఆ వేతనాలను ఇవ్వాలని చెప్పి కోరారని, వెంటనే మేము ఏర్పాటు చేస్తామని హామీలు ఇచ్చినటువంటి అధికారులు కానీ, ప్రజాప్రతినిధులు గాని పట్టించుకోవడం లేదని వాపోయారు. కార్మికుల వేతనాల సమస్య పరిష్కారం కానీ ఫలితంగా కడుపు మంటతో ఆకలి మంటలతో మెరుపు సమ్మెకు కార్మికులు దిగారని స్పష్టం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం అధికారులు స్పందించి రావాల్సిన నాలుగు నెలల వేతనాలు వారి వ్యక్తిగత ఖాతాలో జమ చేయాలని డిమాండ్ చేశారు. సమ్మకు సీపీ(ఐ)ఎం పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి మద్దతు తెలపగా, ఆ పార్టీ నాయకత్వం కార్మికులకు అండగా నిలిచారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ పట్టణ నాయకులు బీ.శరత్‌బాబు, వై.వీ.రామారావు, పీ.సంతోష్, నాగరాజు, జీ.లక్ష్మణ్, అప్పారి రాము, హస్పిటల్ వర్కర్స్ యూనియన్ నాయకులు రమాదేవి, వరలక్ష్మి, రమణమ్మ, నరసింహారావు, రమేష్, నాగరాజు, నిర్మల, భాస్కర్, గీత, నరేందర్, మెహబూబ్, కార్మికులు పాల్గొన్నారు.

## నేడు దుమ్ముగూడెం సొసైటీలో రైతులకు రుణమాఫీలు పంపిణీ

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*

దుమ్ముగూడెం గ్రామంలో ఉన్న పీఏసీఎస్ కార్యాలయంలో రుణమాఫీ లబ్ధిదారు రైతులకు రుణాలు పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తున్న సంఘ సీఈవో బిందు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇటీవల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు వ్యవసాయ రుణాలు మాఫీ ప్రకటించడంతో రుణమాఫీ పొందిన రైతులకు స్థానిక ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావు, డీసీసీబీ సీఈవో చేతులమీదుగా రుణాల పంపిణీ కార్యక్రమం జరుగుతుందని రుణమాఫీ లబ్ధిదారు రైతాంగం బుధవారం జరిగే కార్యక్రమానికి హాజరు కావాలని ఆమె ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

## అగ్నిప్రమాదంలో పూరిల్లు దగ్ధం

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*

మండల పరిధిలోని బూర్రవేముల గ్రామంలో ప్రమాదవశాత్తు జరిగిన అగ్నిప్రమాదంలో ఒక పూరిళ్ళు దగ్ధం అయ్యింది. బుర్రవేముల గ్రామానికి చెందిన అనుముల నర్సింహారావు అనే వ్యవసాయ కూలీకు సంబంధించిన పూరిళ్లు ప్రమాదవశాత్తు జరిగిన అగ్ని ప్రమాదంలో దగ్దం అయింది. ఈ అగ్నిప్రమాదంలో పలు నిత్యావసర సామాగ్రి, వస్తువులు దుస్తులు దగ్ధమయ్యాయి. చుట్టుపక్కల వారు మంటలను అదుపు చేసే లోపు పూరిళ్ళు దగ్ధం అయింది.

## ఇరిగేషన్ ఎంప్లాయిస్ యూనియన్ సభ్యత్వ నమోదు దిగ్విజయం

*బోనకల్, ఆగస్టు 13, ప్రభాతవార్త :*



బోనకల్ మండలం ఇరిగేషన్ ఎంప్లాయిస్ యూనియన్ సభ్యత్వ నమోదు మంగళవారం దిగ్విజయంగా నిర్వహించారు. మండలంలో ఇరిగేషన్ డిపార్ట్‌మెంట్‌లో పనిచేస్తున్న ఉద్యోగస్తుల సమస్యలపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా వారికి రావాల్సిన యూనిఫాం, ఇండ్ల ప్లాట్లు ఇప్పించుట గురించి తీర్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అధ్యక్షులు అధ్యక్ష కార్యదర్శులు బజ్జూరి రమణారెడ్డి, శ్రీనివాసరావు, జాయింట్ సెక్రటరీ దుప్పటి వెంకటేశ్వర్లు, ఆర్గనైజింగ్ సెక్రటరీ సైదులు, పబ్లిసిటీ సెక్రటరీ సురేష్, గౌరవాధ్యక్షులు ఎం వెంకటి, నాగేశ్వరరావులు పాల్గొన్ని ప్రసంగించారు. అనంతరం మధిర డివిజన్ నుండి ఎన్నికైన జిల్లా కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ ఈఈ రామకృష్ణ, డీఈఈ తమ్మవరపు వెంకటేశ్వర్లు, ఏఈఈ కూరపాటి రాజేష్, ఆఫీస్ సిబ్బంది అహ్మద్‌బేగ్ తదితరులు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజన కార్మికులకు రూ.10వేల వేతనం ఇవ్వాలి

**-పథకాన్ని ఫౌండేషన్‌కు అప్పజెప్పే ప్రతిపాదన ఉపసంహరించుకోవాలి**

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*




మధ్యాహ్న భోజన పథకంలో పనిచేసే కార్మికులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీల ప్రకారం రూ.10వేల వేతనం చెల్లించాలని తెలంగాణ మధ్యాహ్న భోజన వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ జిల్లా అధ్యక్షురాలు) జీ.పద్మ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మధ్యాహ్న భోజన పథకం కార్మికులతో కలిసి దుమ్ముగూడెం వనరుల కేంద్రం వద్ద ధర్నాను మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా జీ.పద్మ మాట్లాడుతూ ... మధ్యాహ్న భోజన పథకం హరే రామ హరే కృష్ణ ఫౌండేషన్‌కు అప్పజెప్పే ప్రయత్నాలు జరుగుతున్నాయని, తక్షణమే అటువంటి ప్రతిపాదనలు ఉపసంహరించుకోవాలని ఆమె డిమాండ్ చేశారు. రాష్ట్రంలో అనేక సంవత్సరాలుగా కార్మికులు కష్టనష్టాలతో విద్యార్థులకు మధ్యాహ్న భోజనం తయారు చేసి అందిస్తున్నారని, ప్రైవేటు ఫౌండేషన్‌కు అప్పజెప్పితే వేలాది కార్మికులు ఉపాధి కోల్పోయే అవకాశం ఉందని ఆమె తెలిపారు. ఈ సందర్భంగా సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని విద్యావనరుల కేంద్రంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకుడు మర్మం చంద్రయ్య, కార్మికులు చెల్లమ్మ, సుశ్మిత, కుమారి, జయమ్మ, కనకమ్మ, ఉల్లెమ్మ, పుల్లెమ్మ, నర్సమ్మ, కాంతమ్మ, జయలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## నాటుసారా పట్టివేత

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*

భద్రాచలం ఎక్సైజ్ సీఐ రహీమున్నీసాబేగం ఆదేశాల మేరకు ఎక్సైజ్ సిబ్బంది దుమ్ముగూడెం మండలంలోని పలు గ్రామాల్లో మంగళవారం దాడులు నిర్వహించి నాటుసారాను పట్టుకుని ఆరుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకుని దుమ్ముగూడెం తహసిల్దార్ ముందు బైండోవర్ చేశారు. మండల పరిధిలోని చిన్ననల్లబెల్లి, చిన్నబండిరేవు, గోవిందాపురం, సీతానగరం, సాటివారిగూడెం తదితర గ్రామాలలో ఈ దాడులు నిర్వహించి సుమారు 15లీటర్ల గుడుంబాను స్వాధీనం చేసుకున్నారు. ఈ దాడుల్లో ఎక్సైజ్ ఎస్సై అల్లూరి సీతారామరాజు, సిబ్బంది అలీమ్, వీరబాబు, రాకేష్, మనోహర్, వెంకట్, పాల్గొన్నారు.

## అర్చకసంఘం ద్వారా ఆర్థిక సహాయం

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*



దుమ్ముగూడెం మండలంలోని సున్నంబట్టి గ్రామంలో వెలసి ఉన్న శ్రీవేంకటేశ్వర స్వామి వారి ఆలయంలో అర్చకుడిగా పనిచేస్తున్న జలకర వీరయ్యకు అర్చకసంఘం ఆధ్వర్యంలో మంగళవారం ఆర్థిక సహాయాన్ని అందించారు. ఇటీవల వచ్చిన గోదావరి వరదలకు ఆలయం ముంపుకు గురైందని అర్చకుడు వీరయ్య ఆర్థికంగా చితికిపోయాడని, కుమారుడికి రోడ్డు ప్రమాదం, అలాగే వీరయ్యకు కంటి ఆపరేషన్ జరిగి పలు సమస్యలను ఎదుర్కొంటున్నాడని, ఈ నేపథ్యంలో భద్రాద్రికొత్తగూడెం జిల్లా దీపదూప నైవేద్య అర్చక ఆత్మీయ సమ్మేళనం సంఘం సభ్యులు రూ.5వేలను వీరయ్యకు అందించారు. ఈ కార్యక్రమంలో అర్చక సంఘం ప్రధాన కార్యదర్శి పురాణి కిరణ్‌కుమార్‌శర్మ, జిల్లా అధ్యక్షుడు అంజనికుమార్ శర్మ, కోశాధికారి ప్రసాదశాస్త్రి, ఉపాధ్యక్షుడు ఆరుట్ల రాజగోపాలాచార్యులు, ఈసీ సభ్యుడు రాఘవశర్మ, నోముల భీష్మాచారి, తదితరులు పాల్గొన్నారు.

## భద్రాద్రి రామయ్య సేవలో కష్టమ్స్ కమీషనర్ డీ.పీ.నాయుడు

*భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :*



భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారిని మంగళవారం హైద్రాబాద్ కస్టమ్స్ కమీషనరేట్ ప్రిన్సిపల్ కమీషనర్ డీ.పీ.నాయుడు కుటుంబసమేతంగా దర్శించుకున్నారు. మంగళవారం శ్రీస్వామి వారి దర్శనార్థం వచ్చిన ఈయన ముందుగా దేవస్థాన పర్యవేక్షకుడు కత్తి శ్రీనివాస్ మర్యాదపూర్వకంగా స్వాగతం పలికారు. ముందుగా బలిపీఠంను దర్శించుకుని అంతరాలయం చుట్టూ ప్రదక్షణ గావించారు. ఈ సందర్భంగా అర్చకస్వాములు దేవస్థాన ప్రాశస్త్యాన్ని వివరించారు. అంతరాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాల అనంతరం దేవస్థానం ఆవరణంలోని శ్రీలక్ష్మీతాయారమ్మ వారి సన్నిధిలో దేవస్థానం అధికారులు శాలువాతో సత్కరించి, శ్రీస్వామి మెమోంటో, పట్టువస్త్రాలు, మహాలడ్డుప్రసాదం, కళ్యాణ అక్షింతలను బహూకరించారు. వేదపండితులు వేదాశీర్వచనం అందజేశారు.

## వృద్ధాప్య ఆయుర్వేద శిబిరం విజయవంతం

*భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :*

భద్రాచలం ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాల వైద్యాధికారి క్యాంపు ఇంచార్జ్ గుమ్మడి అరుణ ఆధ్వర్యంలో స్థానిక సరోజిని వృద్ధాశ్రమంలో వృద్ధాప్య వైద్యశిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి అరుణ మాట్లాడుతూ .. ఆయుర్వేద మందులు వాడటం వలన ఎటువంటి సైడ్ ఎఫెక్ట్స్ ఉండదని, దీర్ఘకాలిక వ్యాధులకు ఆయుర్వేదిక మందులు మంచిగా పనిచేస్తాయని అన్నారు. ఈ వైద్య శిబిరాన్ని 150 మంది వృద్ధులు వినియోగించుకున్నారని, ఈ వైద్యశిబిరంలో కీళ్ళనొప్పులు, అజీర్ణం, రక్తపోటు, మధుమేహం, చర్మ వ్యాధులకు పరీక్ష చేసి ఉచితంగా మందులు సరఫరా చేశారు. ఈ వైద్యశిబిరంలో జిల్లా ఇంచార్జ్ డా.వెంకటేశ్వరరావు, జిల్లా ప్రోగ్రాం మేనేజర్ మహేష్‌గౌడ్, ఫార్మాసిస్టు జీ.వీరయ్య, బీ.విజయ్‌కుమార్, ఎంఎన్‌వో ఆశ్రమ నిర్వాహకుడు రఫీ, తదితరులు పాల్గొన్నారు.






## 15న వైరాలో జరిగే సీఎం రేవంత్‌రెడ్డి సభను విజయవంతం చేయాలి

*మధిరరూరల్, ఆగస్టు 13, ప్రభాతవార్త:*



ఈనెల 15వతేదీన వైరాలో జరిగే సీఎం రేవంత్‌రెడ్డి బహిరంగ సభను జయప్రదం చేయాలని మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సూరంశెట్టి కిషోర్ పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతులకు రూ.రెండులక్షల రుణమాఫీ ఇచ్చిన హామీ మేరకు ఈ సభలో విడుదల చేస్తారని తెలిపారు. ఉమ్మడి జిల్లాలో 6.30లక్షల ఎకరాలకు సాగునీరందించే సీతారామ ప్రాజెక్టు మూడు పంపుహౌజ్‌లను సీఎం రేవంత్‌రెడ్డి ప్రారంభిస్తారని పేర్కొన్నారు. ఈ బహిరంగ సభలో సీఎం రేవంత్‌రెడ్డితోపాటు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు, ఎమ్మెల్యేలు పాల్గొంటారని మండల, పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, రైతులు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు దారా బాలరాజు, అద్దంకి రవికుమార్, కర్నాటి రామారావు, బొమ్మకంటి హరిబాబు, నిడమానూరి వంశీకృష్ణ, అయిలూరి సత్యనారాయణరెడ్డి, షేక్.జహంగీర్, బిట్రా ఉద్దండయ్య, ఆదిమూలం శ్రీనివాసరావు, దూదేకుల జానీ పాల్గొన్నారు.

## ఆంజనేయస్వామి ఆలయం వద్ద అన్నదానం

*మధిరరూరల్, ఆగస్టు 13, ప్రభాతవార్త:*



మండల పరిధిలోని ఆత్కూరు ఆంజనేయస్వామి దేవాలయం వద్ద మంగళవారం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రభుత్వ ఉపాధ్యాయుడు రేగళ్ల బ్రహ్మారెడ్డి, సునీత దంపతులు ఈ అన్నదానానికి వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో వెలగపూడి పూర్ణ, దాల్ కృష్ణ పాల్గొన్నారు.

## వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల కరపత్రాల ఆవిష్కరణ

*మధిరరూరల్, ఆగస్టు 13, ప్రభాతవార్త:*

మధిర మునిసిపాలిటీ పరిధిలోని మడుపల్లి గ్రామంలో వెంచేసియున్న శ్రీపద్మావతి అలివేలుమంగ సమేత శ్రీ కళ్యాణ వెంకటేశ్వరస్వామి వారి బ్రహ్మోత్సవాలకు సంబంధించిన కరపత్రాలను మంగళవారం భరత్ విద్యాసంస్థల అధినేత శీలం వెంకటరెడ్డి తెలిపారు. ఈనెల 19వతేదీ నుంచి 29వతేదీ వరకు ఈ బ్రహ్మోత్సవాలు జరుగుతాయని ప్రతిరోజూ నిత్యాభిషేకాలు, పూజా కార్యక్రమాలు జరుగుతాయని వివరించారు. ఈనెల 28వతేదీన శ్రీపద్మావతి అలివేలుమంగ సమేత శ్రీ కళ్యాణ వెంకటేశ్వరస్వామి శాంతి కల్యాణంతో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు చెప్పారు. ఈ బ్రహ్మోత్సవాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని సూచించారు.



## చేతన ఫౌండేషన్ సేవా కార్యక్రమాలు అభినందనీయం

**- గ్రామీణ ప్రాంతాల్లో స్వచ్ఛందంగా సేవలు విస్తరించాలి**

**- కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు**

**- వంద మంది విద్యార్థులకు స్కూల్ బ్యాగులు పంపిణీ**

***కొత్తగూడెం, ఆగస్టు 13 - ప్రభాతవార్త:***

చేతన ఫౌండేషన్ దశాబ్ద కాలంగా చేపడుతున్న స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు అభినందనీయమని కొత్తగూడెం నియోజకవర్గ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. లక్ష్మీదేవిపల్లి మండలంలోని రేగళ్ల



గ్రామ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో వందమంది పాఠశాల పిల్లలకు రూ.25 వేలు విలువ చేసే స్కూల్ బ్యాగులను కూనంనేని చేతుల మీదుగా మంగళవారం పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.... మారుమూల ఏజెన్సీ ప్రాంతంలో నివసిస్తున్న పేద విద్యార్థుల విద్యాభివృద్ధికి తమవంతు సహకారాన్ని అందించేందుకు ముందుకు రావడం అభినందనీయమని, వీరిని ఆదర్శంగా తీసుకొని గ్రామీణ ప్రాంతాల్లో సేవా కార్యక్రమాలను విస్తరించేందుకు స్వచ్ఛంద సేవాసంస్థలు, ఆర్థిక స్థోమత ఉన్న వ్యక్తులు ముందుకు రావాలన్నారు. ప్రభుత్వ సేవలు మారుమూల పల్లెలకు చేరే పరిస్థితి లేనప్పుడు సేవా సంస్థలు తోడ్పాటు ఒకింత ఆసరాగా నిలుస్తుందన్నారు. చేతన ఫౌండేషన్ సేవలు మరింతగా విస్తరించాలని, అందుకు సహకరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా, చంద్రగిరి శ్రీనివాసరావు, దీటి లక్ష్మీపతి, దారా శ్రీను, కోడి లింగయ్య, కుంజా రాంబాబు, సేవా సంస్థ ఆరనగనైజర్లు ఎస్‌కే రషీద్, రూప్లా నాయక్, రవికుమార్, దాతలు భూక్యా రాంబాబు, దొబ్బల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## అశ్వారావుపేట ఎస్సై మృతికి కారకులైన వారిని వెంటనే అరెస్టు చేయాలి

***కొత్తగూడెం టౌన్, ఆగస్టు 13 - ప్రభాతవార్త:***

జిల్లాలోని అశ్వారావుపేట ఎస్సై శ్రీరాముల శ్రీనివాస్ ఆత్మహత్యకు కారణమైన సీఐ జితేందర్‌రెడ్డిని, నలుగురు కానిస్టేబుళ్లను వెంటనే అరెస్టు చేయాలని తెలంగాణ ఎస్సీ,ఎస్టీ,బీసీ, మైనార్టీ, విద్యార్థి, యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా అతవాలే జిల్లా అధ్యక్షుడు కోటా శివశంకర్ డిమాండ్ చేశారు. ఈ కేసును ప్రత్యేక కేసుగా పరిగణించి నేషనల్ ఎస్సీ కమీషన్ చైర్మన్ ఢిల్లీలో ప్రత్యేక కోర్టు నిర్వహించాలని ఆయన కోరారు. ఈ మేరకు కేంద్ర సామాజిక సాధికారత మంత్రి రాందాస్ అత్తవాలేని హైదరాబాద్‌లో కలిసి సమస్యనంతా రాతపూర్వకంగా వివరించారు. ఈ కార్యక్రమంలో కుల వివక్ష నిర్మూలన సమితి రాష్ట్ర అధ్యక్షుడు, అడ్వకేట్ రాజు, ఎస్సై భార్య కృష్ణవేణి, తల్లి రాజీరమ్మ, శంకరమ్మ, రాము పాల్గొన్నారు.



## బీజేపీ ఆధ్వర్యంలో జాతీయ జెండాల పంపిణీ

***జూలూరుపాడు, ఆగస్టు 13 - ప్రభాతవార్త:***

హర్‌ఘర్ తిరంగా అభియాన్ కార్యక్రమంలో భాగంగా మంగళవారం జూలూరుపాడు మండల కేంద్రంలో కొమరంభీం విగ్రహం సెంటర్‌లో



ప్రజలకు బీజేపీ నాయకులు జాతీయ జెండాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి చిలుకూరి రమేష్ మాట్లాడుతూ... ఆగస్టు 15వ తేదీన దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన రోజు సందర్భంగా పౌరులందరూ దేశభక్తిని చాటుతూ స్వాతంత్ర్య ఉద్యమంలో ప్రాణాలు అర్పించిన నాయకులను స్మరించుకుంటూ ప్రతీ ఒక్కరూ తమ ఇంటిపై జాతీయ జెండాను ఆవిష్కరించాలని హర్ ఘర్ తిరంగా ప్రధానమంత్రి నరేంద్రమోడీ దేశ ప్రజలకు పిలుపునిచ్చారు. మనమందరం కూడా మన ఇళ్లపై జాతీయ జెండాను ఎగురవేసి దేశభక్తిని చాటుకుందామని అన్నారు. ఈ కార్యక్రమంలో మాదినేని సతీష్, భూక్యా రమేష్, వందనపు సుబ్బు పాల్గొన్నారు.

## గంగారం తండాలో హెల్త్ క్యాంపు

***జూలూరుపాడు, ఆగస్టు 13 - ప్రభాతవార్త:***

మండలంలోని గంగారంతండాలో హెల్త్ క్యాంపును నిర్వహించి జ్వరం, జలుబు, దగ్గు, ఒళ్లు నొప్పులు బాధపడుతున్న వారిని వైద్యం చేయడం



జరిగింది. జ్వరంతో బాధపడుతున్న వారి నుంచి రక్తపు నమూనాలు సేకరించడం జరిగింది. మధుమేహం, రక్తపోటుతో బాధపడుతున్న వారిని మందులు ఇవ్వడం జరిగింది. పరిసరాల పరిశుభ్రత వ్యక్తిగత పరిశుభ్రత గురించి వివరించారు. నీరు నిల్వ లేకుండా మురుగునీరు పారిశుధ్యం గురించి లార్వాలు పెరుగుదల లేకుండా చూసుకోవాలని చెప్పడం జరిగింది. తాగునీటి పారిశుధ్యం గురించి వివరించారు. కలుషితమైనటువంటి ఆహారాలు పానీయాలు తీసుకోకుండా తగు జాగ్రత్తలు వహించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వెంకటేశ్వర్లు, హెల్త్ అసిస్టెంట్ కృష్ణ, ఏఎన్‌ఎం, ఆశాలు పాల్గొన్నారు.

## పంద్రాగస్టు సందర్భంగా చిత్రలేఖనం పోటీలు

***పాల్వంచ టౌన్, ఆగస్టు 13 - ప్రభాతవార్త:***

స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని పాల్వంచలోని రిలయన్స్ ట్రెండ్స్ ఆధ్వర్యంలో స్టార్ చిల్డ్రన్ హైస్కూల్‌లో మంగళవారం పర్యావరణ పరిరక్షణ అనే అంశంపై విద్యార్థులకు చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. విజేతలుగా నిలిచిన జయలేఖ, కార్తీక్, సాయిచరణ్‌లకు బ్రాంచ్ మేనేజర్ బి.రవిరాజ్ నగదు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు బాలబాలికలకు చిన్నతనం నుంచే పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించి కాలుష్య రహిత సమాజాన్ని స్థాపించాలని కోరారు. చిన్నారులు గీసిన చిత్రాలను వీక్షించి అభినందించారు. స్టార్ చిల్డ్రన్ హైస్కూల్ ప్రిన్సిపాల్ భాస్కర్, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.






## బదిలీపై వెళ్తున్న గని మేనేజర్ ఐఎన్‌టీయూసీ సన్మానం

***రుద్రంపూర్, ఆగస్టు 13 - ప్రభాతవార్త:***

పీవీకే 5 షాఫ్ట్ గని మేనేజర్‌గా విధులు నిర్వహిస్తూ కార్పోరేట్‌కు బదిలీపై



వెళ్తున్న పాలడుగు శ్రీనివాస్‌ను ఏజెంట్ రవీందర్, ఐఎన్‌టీయూసీ పిట్ కార్యదర్శి చిలక రాజయ్య ఆధ్వర్యంలో సన్మానించారు. ఏరియా ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్ పాల్గొని ఘనంగా సన్మానించారు. ఆయన సేవలను కొనియాడారు. ఐఎన్‌టీయూసీ నాయకులు, కార్యకర్తలు, మిత్రులు, శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణ చేసేందుకు తీసుకున్న ప్రాతిపదిక ఏమిటి

**- జాతీయ రహదారిపై మాలమహానాడు నిరసన**

***చంద్రుగొండ, ఆగస్టు 13 - ప్రభాతవార్త:***

ఎస్సీ వర్గీకరణ చేసేందుకు తీసుకున్న ప్రాతిపదిక ఏమిటని మాలమహానాడు నాయకులు డిమాండ్ చేస్తూ చంద్రుగొండ రావిచెట్టు సెంటర్‌లో మాలల ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. మండల బాధ్యులు బేతి నాగబాబు మాట్లాడుతూ... సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు రాజ్యాంగానికి వ్యతిరేకమని, వర్గీకరణ రాష్ట్రాల పరిధిలో అమలు చేస్తే ప్రభుత్వాలు పతనం తప్పదని, బీజేపీ, టీడీపీ పార్టీలు ఎస్సీ ఉపకులాల మధ్య చిచ్చుపెట్టడం భావ్యం కాదని అన్నారు. రాబోయే రోజుల్లో బీజేపీ పార్టీకి తగిన గుణపాఠం తప్పదని అన్నారు. అనేక రాష్ట్రాల్లో ఎస్సీలు వర్గీకరణను వ్యతిరేకిస్తున్నారని, ప్రభుత్వం నిర్దిష్టంగా, వివక్షత, అంతరం, జనాభా, ఆర్థిక, సామాజిక స్థితిగతులు పరిగణలోకి తీసుకోవాలని ఆయన అన్నారు. మాలలను తెలుగు రాష్ట్రాల్లో ఉద్యోగ, పదవుల దోపిడీదారులుగా చూస్తున్నారని అన్నారు. మాలలు ఎదుర్కొంటున్న సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణకు వినతి పత్రం అందజేయడం జరిగిందని అన్నారు. రాబోయే రోజుల్లో వర్గీకరణ ఆపకపోతే ప్రజా ఆందోళన పోరాటాలు ఉధృతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మాలమహానాడు పెద్దలు దాసరి బాబు, బడుగు శంకర్, బేతి రాంబాబు, దాసరి రామారావు, తంబళ్ల మంగయ్య, బడుగు కృష్ణవేణి, ఇల్లంగి ముత్తయ్య, ఎల్లమందల వెంకటి, తలారి రాంబాబు, తలారి గిరి, బడుగు చిన్ని వెంకటేష్, పోతురాజు రాజారావు, అంబేద్కర్ యూత్ సభ్యులు పాల్గొన్నారు.





# మీ ఇంటికి మీ జారె కార్యక్రమంలో పాల్గొన్న జారె

**లబ్దిదారులకు కల్యాణలక్ష్మి, సిఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ**

ములకలపల్లి, ఆగస్టు 13 (ప్రభాతవార్త): అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ మంగళవారం ములకలపల్లి మండలంలో పర్యటించి మీ ఇంటికి మీ జారె కార్యక్రమంలో భాగంగా లబ్దిదారులకు ప్రభుత్వం నుండి మంజూరి కాబడిన చెక్కులను పంపిణీ చేశారు. పాతగంగారం పంచాయతీ పాలవాగు గ్రామం మొదలు కొని రెవెన్యూ మరియు వివిధ శాఖల అధికారులతో కలిసి పలువురిని ఆప్యాయంగా పలకరించుకుంటూ కల్యాణలక్ష్మి, సిఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు. మండలంలోని పాలవాగు, ముత్యాలంపాడు, జగన్నాధపురం, నర్సాపురం, సాయిరామ్‌పురం, మూకమామిడి, మొగరాలగుప్ప, గడ్డంవారిగుంపు, చౌటిగూడెం, పొగళ్ళపల్లి, తిమ్మంపేట, తాళ్ళపాయ, ములకలపల్లి, భగత్‌సింగ్ నగర్, రామాంజునయపురం, మామిళ్ళగూడెం, చాపరాల పల్లి,రామ చంద్రాపురం, అమలాపురం, సీతాయిగూడెం, నల్లముడి, టేకులగుంపు తదితర గ్రామాల్లో పర్యటించిన జారె నేరుగా లబ్దిదారులకు సంబంధిత చెక్కులను పంపిణీ చేశారు. పొగళ్ళపల్లి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలను ఎమ్మెల్యే జారె ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులతో మాట్లాడి సామర్ధ్యాలను పరిశీలించారు. అనంతరం పాఠశాల ఆవరణను పరిశీలించి పరిశుభ్రంగా ఉంచాలని సిబ్బందికి సూచించారు. ఇదే క్రమంలో తిమ్మంపేట ప్రాథమికోన్నత పాఠశాలలో జరిగిన సైకిల్స్ పంపిణీలో పాల్గొన్నారు. గ్రామ పెద్దలు విద్యార్థులకు సమయంగా సైకిళ్ళను పంపిణీ చేయడం సంతోషకరైన విషయమని ఎమ్మెల్యే జారె దాతలను అభినందించారు. అక్కడ నుండి తాళ్ళపాయి సమీపంలో వరదల కారణంగా ఆర్అండ్‌బి రోడ్డు కోతకు గురై



తెగిపోవడంతో తాత్కాలికంగా నిర్మించిన ఐరన్ బ్రిడ్జిని ఎమ్మెల్యే జారె పరిశీలించి అధికారులతో మాట్లాడారు. ప్రజలు ఇబ్బందులు పడకుండా శాశ్వత పరిష్కారం కోసం పనులు త్వరగా పూర్తిచేయాలన్నారు. అనంతరం నిర్మాణ దశలో అసంపూర్తిగా ఉన్న డబుల్‌బెడ్‌రూమ్‌లను జారె పరిశీలించారు. ఈ కార్యక్రమాలలో తహశీల్దార్ పుల్లారావు, ఎంపిడిఓ నాగలక్ష్మి, ఎంపిఓ లక్ష్మయ్య, మిషన్‌భగీరధ ఎఇ శివప్రసాద్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తాండ్ర ప్రభాకర్‌రావు, మాజీ సర్పంచ్‌లు కారం సుధీర్, సున్నం సుధాకర్, కీసరి శ్రీను, గాదె తిరపతిరెడ్డి, కాంగ్రెస్ నాయకులు కొప్పుల రాంబాబు, పోరంపల్లి చెన్నారావు, గుంపున రవితేజ, శేషగిరి, మడకం నర్సింహారావు, దుగ్గి సంపత్, రాజేష్, సాయిరామ్, గిరిబాబు, మడకం వెంకటేష్, అజీజ్, సిరమప్ప, కవులూరి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# మౌనరోధనలో భావోద్వేగానికి లోనైన భాగ్యలక్ష్మీ




– ప్రాణత్యాగానికి న్యాయం చేసిన అటవీ శాఖ

– ధన్యవాదాలు తెలిపిన చలిమల భాగ్యలక్ష్మీ

**చంద్రుగొండ, ఆగస్టు 13 - ప్రభాతవార్త:** అడవిని రక్షించే విధి నిర్వహణలో తన ప్రాణత్యాగం చేసిన ఫారెస్టు రేంజర్ చలమల శ్రీనివాసరావుకు ఫారెస్టు శాఖ మంగళవారం చంద్రుగొండ మండలం బెండాలపాడు గ్రామ శివారు అడవిలో స్మృతి వనం ప్రారంభోత్సవ కార్యక్రమానికి వచ్చిన శ్రీనివాసరావు భార్య చలమల భాగ్యలక్ష్మీకి ఫారెస్టు అధికారులు చంద్రుగొండలో నూతనంగా ప్రారంభించిన ఫారెస్టు కార్యాలయంలో ఘనంగా స్వాగతం పలికారు. కార్యాలయంలో వెళ్ళిన భాగ్యలక్ష్మీ తన భర్త శ్రీనివాసరావు ఫోటో చూడగానే భావోద్వేగానికి లోనై కంటతడి పెట్టారు. పక్కనే ఉన్న ఫారెస్టు అధికారులు ఫారెస్టు డిపార్ట్‌మెంట్ అంతా మీ వెంటే ఉన్నాం శ్రీనివాసరావు భౌతికంగా లేక పోవచ్చు కానీ ఆయన్ని చిరకాలం గుర్తుండేలా ఐదు జిల్లాల ఫారెస్టు అధికారులు, సిబ్బంది హాజరై చేస్తున్న ఈ కార్యక్రమానికి శ్రీనివాసరావు గొప్పతనం ఏంటో అర్ధమైంది అంటూనే వారు సైతం భావోద్వేగానికి లోనవుతూనే భాగ్యలక్ష్మీకి ధైర్యం ఇస్తూ ఓదార్చారు. అనంతరం శ్రీనివాసరావు గొత్తికోయల చేతిలో హత్య జరిగిన స్థలం వద్దకు రాగానే ఆమె భర్తకు ఏర్పాటు చేసిన స్థూపం, స్మృతివనం, తన భర్త చేపట్టిన ఫారెస్టు పనులను ఫోటో ఎగ్జిబిషన్ ద్వారా పెట్టిన ఫోటోలు చూస్తూ మరింత భావోద్వేగానికి లోనై తనభర్త ప్రాణత్యాగానికి తగిన గుర్తింపు ఇచ్చిన ఫారెస్టు డిపార్ట్‌మెంట్‌కు ధన్యవాదాలు తెలుపుతూ కంటతడి పెట్టి కూర్చున్న ఆమెను చూసి కార్యక్రమంలో ఉన్న పలువురు ఫారెస్టు అధికారులు, సిబ్బంది కూడా కంటతడి పెట్టడం అక్కడున్న అందరినీ కలచివేసింది.

## మూకమామిడిలో మాస్‌లైన్ కార్యలయం ప్రారంభం

ములకలపల్లి, ఆగస్టు 13 (ప్రభాతవార్త):



మండల పరిధిలోని మూకమామిడిలో సిపిఐఎంఎల్ మాస్‌లైన్ పార్టీ కార్యాలయాన్ని మంగళవారం ప్రారంభించడం జరిగింది. ముందుగా పార్టీ జెండాను జిల్లా కార్యదర్శి ముద్దా భిక్షం ఎగురవేయగా ఈ ప్రాంత సీనియర్ నాయకులురాలు తాటి రత్తక్క రిబ్బన్ కట్‌చేసిఇ కార్యాలయాన్ని ప్రారంభించారు. అనంతరం వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన సభలో ముద్దా భిక్షం మాట్లాడుతూ నేడు మనం ప్రారంభించుకున్న పార్టీ ఆఫీస్ ఈ ప్రాంత పేద ప్రజల సమస్యల పరిష్కారానికి కేంద్రంగా ఉండాలన్నారు. ఈ ప్రాంతంలో మనపార్టీ అనేక పోరాటాలు చేసి విజయం సాధించిందని అన్నారు. ఇదే క్రమంలో పాలకుల తీరుపై ప్రజల తరపున నిలబడి మరిన్ని పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కార్యదర్శి జి ప్రభాకర్, అమర్లపూడి రాము, నూపా భాస్కర్, కల్లూరి కిషోర్, పోతుగంటి లక్ష్మణ్, నిమ్మల రాంబాబు, కోర్స రామకృష్ణ, ముత్యాలరావు, బుచ్చిరాజు, నూపా సరోజిని, మడకం విజయ, రామారావు, నాగేశ్వరరావు, లక్ష్మణ రావు, చలమన్న, నాగేంద్రబాబు, బాబూరావు పాల్గొన్నారు.

# నిరుపేద విద్యార్థులకు బ్యాగులు పంపిణీ

– పాల్గొన్న ఎమ్మెల్యే కూనంనేని

**లక్ష్మీదేవిపల్లి, ఆగస్టు 13 - ప్రభాతవార్త:** జిల్లాలోని లక్ష్మీదేవిపల్లి మండలం మారుమూల ఏజెన్సీ మైలారం పంచాయతీలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుకుంటున్న వంద మంది నిరుపేద గిరిజన విద్యార్థులకు చేతన ఫౌండేషన్ సహకారంతో కొత్తగూడెం నియోజకవర్గ ఎమ్మెల్యే కూనం నేని సాంబశివరావు బ్యాగులను పంపిణీ చేశారు. పేద విద్యార్థులకు సాయం చేయడానికి ముందుకొచ్చిన ఫౌండేషన్ సభ్యులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఈకార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా, ఫౌండేషన్ సభ్యులు రషీద్, రూప్లా, రవికుమార్, బి.రమేష్, సీపీఐ నేతలు చంద్రగిరి శ్రీనివాస్, లక్ష్మీపతి, దారా శ్రీనివాస్, కుంజా రాంబాబు, జలీల్‌పాషా, భూక్యా రాంబాబు, కోడి లింగయ్య తదితరులు పాల్గొన్నారు.






## యువరైతు కంటెం శ్రీను మృతిపట్లసంతాపం తెలిపిన కొత్వాల

పాల్వంచ క్రైం, ఆగస్టు 13 - (ప్రభాతవార్త):



మండలంలోని యానంబైలు గ్రామానికి చెందిన యువరైతు కంటెం శ్రీను అనారోగ్యంతో మరణించారు. మంగళవారం యానంబైలులోని ఆయన స్వగృహంలో భౌతిక కాయానికి కొత్వాల పూలమాల వేసి నివాళులర్పించారు. ప్రగాఢ సానుభూతి, సంతాపం తెలిపారు. ఆయన వెంట యర్రంశెట్టి ముత్తయ్య, బుడగం రాంమోహన్‌రావు, యర్రంశెట్టి మధు సూదన్ రావు, మహేష్, కందుకూరి రాము, పులి సత్యనారాయణ, దారా చిరంజీవి, పైడిపల్లి మహేష్, ఉండేటి శాంతివర్ధన్, అజిత్ పాల్గొన్నారు.

## మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్ష బరిలో నాగరాజు ముదిరాజ్

పాల్వంచ టౌన్, ఆగస్టు 13 - (ప్రభాతవార్త):



పాల్వంచ మండల యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న యువ నాయకుడు విద్యావేత్త సమస్యల పట్ల అవగాహన ఉన్న వ్యక్తి యువత అభ్యున్నత్యానికి ముందు నిలబడే వ్యక్తి. ఆయన తండ్రి వెంకటేశ్వర్లు 30 సంవత్సరాల నుంచి కాంగ్రెస్ పార్టీని నమ్ముకొని జెండాలు మోసిన ఘనత వీరి కుటుంబంది. ప్రజలకు సుపరిచితుడులాగా ఉండే వ్యక్తి వారి కుటుంబం నుంచి కుమారుడు బండి నాగరాజు ముదిరాజ్ పదవికి పోటీ బరిలో ఉన్నారు. పాల్వంచ మండల యువత 18 నుంచి 35 సంవత్సరాల వయస్సు ఉన్న అన్నదమ్ములు అక్క చెల్లెలు కాంగ్రెస్ అభిమానులు యూత్ కాంగ్రెస్‌లో ఓటు నమోదు చేసుకొని నాయకు మీ అమూల్యమైన ఓటువేసి యూత్ కాంగ్రెస్ మండల ప్రెసిడెంట్ బండి నాగరాజు ముదిరాజ్ ని అత్యధిక మెజార్టీతో గెలిపించగలరని మీకు సమస్కరిస్తూ వేడుకుంటున్నానని అన్నారు.

## రామచంద్ర కాలేజీ నూతన ప్రిన్సిపాల్‌గా చిన్నప్పయ్య

లక్ష్మీదేవిపల్లి, ఆగస్టు 13 - (ప్రభాతవార్త):



మండలంలోని శ్రీరామచంద్ర ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ డిగ్రీ కళాశాలలో నూతన ప్రిన్సిపాల్‌గా డాక్టర్ చిన్నప్పయ్య బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా కళాశాల అధ్యాపకులు ఆయనకు పుష్ప గుచ్ఛాలు అందించి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ వనిజ, అధ్యాపకులు పూర్ణచందర్, వెంకన్న, వెంక టేశ్వర్లు, మధు, సుష్మి, రజిని, సునీత, పాల్వంచ కళాశాల ప్రిన్సిపాల్ పి.పద్మ, టేకులపల్లి జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్ సులోచనారాణిలు పాల్గొన్నారు.

# ఘనంగా హర్ ఘర్ తిరంగా అభియాన్ ర్యాలీ

**- బీజేపీ జిల్లా అధ్యక్షుడు కేవీ రంగాకిరణ్**

**కొత్తగూడెం, ఆగస్టు 13 - ప్రభాతవార్త:** హర్‌ఘర్ తిరంగా అభియాన్ కార్యక్రమంలో భాగంగా బీజేపీ జిల్లా అధ్యక్షుడు కేవీ రంగాకిరణ్ ఆధ్వర్యంలో పట్టణంలోని ముర్రేడు వాగు బ్రిడ్జి వదనడ నుంచి పోస్టాఫీస్ సెంటర్ వరకు బీజేపీ నాయకులు, కార్యకర్తలు, విద్యార్థులు సుమారు 600 మందితో ప్రదర్శన చేశారు. జాతీయ జెండాలు చేతబూని ప్రదర్శన నిర్వహించారు. అంబేద్కర్ సెంటర్ వద్ద సామూహిక జాతీయ గీతాలాపన ఆలపించారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 77 సంవత్సరాలు పూర్తి చేసుకొని 78వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా దేశ ప్రధాని నరేంద్రమోడీ మదిలో మెదిలిన ఆలోచనకు అనుగుణంగా బీజేపీ రాష్ట్ర, జాతీయ కమిటీ పిలుపు మేరకు స్వాతంత్ర్యం కోసం పోరాటం చేసిఅమరులైన వారిని గుర్తు చేసుకుంటూ ఈ




కార్యక్రమం నిర్వహించామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రతీ ఒక్కరిలో జాతీయత భావం పెంపొందుతుందని, ఆగస్టు 15న ప్రతీ ఒక్కరూ ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేసి దేశంపై ప్రేమాభిమానాన్ని చాటి చెప్పాలని సూచించారు. ఈ కార్యక్రమంలో భాగస్వాములైన వివేకవర్ధని, ప్రియదర్శిని యాజమాన్యంకు, విద్యార్థులకు సహకరించిన పోలీస్ సిబ్బందికి,




మీడియాకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్టేట్ కౌన్సిల్ మెంబర్ కుంజా ధర్మ, ముస్కు శ్రీనివాసరెడ్డి, తాటిపాముల ఐలయ్య, నోముల రమేష్, బైరి నిర్మలాదేవి, ఆవుల సుబ్బారావు, గొడుగు శ్రీధర్, గాంధీ, రాపాక రమేష్, సాయికిరణ్, కటికల రంజిత్, గుమలాపురం సత్యనారాయణ, సాంబ తదితరులు పాల్గొన్నారు.




## రైతు సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

**- ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు**

**పాల్వంచ టౌన్, ఆగస్టు 13 - ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలోని రైతుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని కొత్తగూడెం నియోజకవర్గ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. ఇటీవల రెండు విడతలుగా రుణమాఫీ అయిన రైతులకు పాల్వంచ కో ఆపరేటివ్ సొసైటీ ద్వారా రుణాల పంపిణీ కార్యక్రమం ప్రారంభించారు. సొసైటీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రైతులకు కూనంనేని చెక్కులు పంపిణీ చేశారు. పాల్వంచ సొసైటీ ద్వారా 530 మంది రైతులకు రూ.1.54 లక్షలు మాఫీ అయింది. ఈ సందర్భంగా డీసీఎంఎస్ చైర్మన్, రాష్ట్ర మార్క్‌ఫెడ్ డైరెక్టర్, పాల్వంచ సొసైటీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన సభలో కూనంనేని మాట్లాడుతూ... రూ.2లక్షలు ఒకే దఫా రుణమాఫీకి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. త్వరలోనే రైతు భరోసా చేపట్టి రైతులకు పెట్టుబడి సాయం అందజేయనున్నట్లు తెలిపారు. ఖమ్మం జిల్లా కేంద్ర సహకార బ్యాంకు చైర్మన్ దొండపాటి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ... రైతులకు సకాలంలో రుణాలు అందజేయడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ వైస్ చైర్మన్ కాంపెల్లి కనకేష్ పటేల్, తహసీల్దార్ వివేక్, ఎంపీడీవో విజయభాస్కర్‌రెడ్డి, ఏవో శంభోశంకర్, డీసీసీబీ మేనేజర్ స్వప్న, సొసైటీ డైరెక్టర్లు బుడగం రాం మోహన్‌రావు, కనగాల నారాయణరావు, జరబన సీతారాంబాబు, చౌగాని పాపారావు, మైనేని వెంకటేశ్వర్‌రావు, భూక్యా కిషన్, బార్ల వెంకటరమణ, సీపీఐ నాయకులు సాబీర్‌పాషా, ముత్యాల విశ్వనాథం తదితరులు పాల్గొన్నారు.



## డ్వాక్రా మహిళా సంఘాల యూనిట్లు ప్రారంభించిన ఎమ్మెల్యే

**రూ. 10 లక్షల విలువైన యూనిట్లు ప్రారంభం**

**సత్తుపల్లి, ఆగస్టు 13, ప్రభాతవార్త:** సత్తుపల్లి మండలంలోని వివిధ గ్రామాలలో డ్వాక్రా గ్రూప్ మహిళా సంఘాల సభ్యులకు ప్రభుత్వం బ్యాంక్ లింకేజీల ద్వారా రూ. 10 విలువైన వివిధ యూనిట్లు ఏర్పాటు చేసుకోగా డ్వాక్రా మహిళా సంఘాల యూనిట్లను మంగళవారం ఎమ్మెల్యే డా. మట్టా రాఘమయి దయానంద్ ప్రారంభించారు. ఇందిరా మహిళా శక్తి లో భాగంగా బుగ్గపాడు గ్రామంలో తేజశ్రీ గ్రూప్ సభ్యురాలు రూ. 2 లక్షలతో ఏర్పాటు చేసిన ఎంబ్రాయిడింగ్ అండ్ శారీస్ యూనిట్‌న, రూ. 2 లక్షలతో ఏర్పాటు చేసిన జగదాంభ ఎలక్ట్రికల్ షాప్, అదే విధంగా మహాలక్ష్మీ గ్రూప్‌చే రూ. 2 లక్షలతో ఏర్పాటు చేసిన న్యూడిల్స్ యూనిట్‌ను, గౌరిగూడెంలో రూ. 2లక్షలతో ఏర్పాటు చేసిన ఎంటర్ ప్రైజస్ ఫోటో స్టూడియోను, బేతుపల్లిలో భాగ్యలక్ష్మీ గ్రూప్ రూ. 3 లక్షలతో బోటింగ్ అం డ్ మగ్గం యూనిట్‌ను ఎమ్మెల్యే డా. మట్టా రాఘమయిచే ప్రారంభించడం జరిగింది. ఈ రోజు డ్వాక్రా మహిళా సంఘాలచే రూ. 10 లక్షల విలువైన యూనిట్లను ఎమ్మెల్యే డా. రాఘమయిచే ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏపిఎం సుబ్బారావు, సీసీలు, వీవోఏలు, గ్రూప్ సభ్యులు, ఎస్‌బిఐ బ్యాంక్ మేనేజర్ వేణు, ఏపిఎం శ్రీనివాసరావు, సిసిలు నరేంద్ర, శ్రీనివాస్, రామారావు, కృష్ణ, సంఘ సభ్యులు , బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీనన్న ఏడని అడవి అడుగుతోంది



**- రేంజర్ శ్రీనివాసరావు పేరిట స్మృతివనం నిర్మాణం హర్షణీయం**

**- రాష్ట్రంలోనే వనంను రోల్ మోడల్‌గా తీర్చిదిద్దండి**

**- అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ**

**చంద్రుగొండ, ఆగస్టు 13 - ప్రభాతవార్త:** అడవి రక్షణ కోసం నిరంతరం కృషి చేసిన రేంజర్ శ్రీనివాసరావు (శ్రీనన్న) ఏడని అడవి అడుగుతుందని ఎమ్మెల్యే జారె ఆదినారాయణ అన్నారు. కనకగిరి అటవీ ప్రాంతంలో రేంజర్ శ్రీనివాసరావు విధినిర్వహణలో అసువులు బాసిన ప్రదేశంలో ఆయన పేరిట ఏర్పాటు చేసిన స్మృతివనాన్ని ఎమ్మెల్యే జారె ఆదినారాయణ, చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ బీమా నాయక్‌తో కలిసి మంగళవారం ప్రారంభించారు. అనంతరం అటవీ ప్రాంతంలో ఎమ్మెల్యేతో పాటు శ్రీనివాసరావు భార్య చలమల భాగ్యలక్ష్మీ మొక్కలు నాటారు. అడవులు ప్రాధాన్యత, వాటి సంరక్షణ కోసం రేంజర్ శ్రీనివాసరావు తీసుకున్న చర్యలు, విధుల పట్ల ఆయన అంకితభావంపై ఎమ్మెల్యే సభావేదికపై చిరుగేయం ఆలపించారు. రాష్ట్రంలోనే ఈ స్మృతివనం రోల్ మోడల్‌గా తీర్చిదిద్దాలని ఎమ్మెల్యే అటవీ అధికారులను కోరారు. విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన శ్రీనివాసరావు కుటుంబానికి రూ.50 లక్షలు ఆర్థికసాయం, డిప్యూటీ తహసీల్దార్ ఉద్యోగం ఇచ్చామన్నారు. త్వరలోనే



ఖమ్మంలో 500 గజాల ఇంటి స్థలం ఇవ్వనున్నట్లు రెవెన్యూ మంత్రి పొంగులేటి హామీ ఇచ్చారని ఎమ్మెల్యే తెలిపారు.

**- మొక్కలు నాటడమే ఆయనకు నిజమైన నివాళి: సీసీఎఫ్ బీమానాయక్**

గొత్తికోయల చేతిలో రేంజర్ శ్రీనివాసరావు కిరాతకంగా హత్య గావించడం బాధాకరమని సీసీఎఫ్ బీమా నాయక్ అన్నారు. అడవి సంపదను కాపాడమే ఆయన లక్ష్యంగా పనిచేశారని ఆయన ఆశయాల మేరకు మనమందరం పనిచేయాలని బీమా నాయక్ కోరారు. మొక్కలు నాటి వాటిని సంరక్షించడమే శ్రీనివాసరావుకు మనమిచ్చే నిజమైన నివాళి అని అన్నారు. ప్రతీ ఏటా ఈ ప్రాంతంలోనే కొత్తగా వచ్చే అధికారులకు శిక్షణ తరగతులు ఏర్పాటు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అటవీ అధికారి కిష్టా గౌడ్, వరంగల్, మహబూబాబాద్, ఖమనమం డీఎఫ్‌వోలు అనుష్ అగర్వాల్, విశాల్, రేవంత్‌చంద్ర, ఎఫ్ఆర్‌వోల అసోసియేషన్ అధ్యక్షుడు సందీప్‌రెడినడ, ఎఫ్‌డీవోలు కోటేశ్వరరావు, పోలీస్ సీఐ ఇంద్రసేనారెడ్డి, చంద్రుగొండ తహసీల్దార్ సంధ్యారాణి, ఎంపీడీవో అశోక్, ఎస్పై స్వప్న, మాజీ జెడ్పీటీసీ కొనకండ్ల వెంకటరెడ్డి, ఆయా జిల్లాలకు చెందిన అటవీ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## 15న ఖమ్మం, భద్రాద్రి జిల్లాల్లో సీఎం రేవంత్‌రెడ్డి పర్యటనలను జయప్రదం చేయండి

**రాష్ట్ర మార్క్‌ఫెడ్ డైరెక్టర్, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల**

**పాల్వంచ టౌన్, ఆగస్టు 13 - ప్రభాతవార్త:**



రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఈ నెల 15వ తేదీన ఉమ్మడి ఖమ్మం, భద్రాద్రి జిల్లాల్లో జరపనున్న అధికార పర్యటనను జయప్రదం చేయాలని డీసీఎంఎస్ చైర్మన్, రాష్ట్ర మార్క్‌ఫెడ్ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు కోరారు. మంగళవారం స్థానిక అయ్యప్పనగర్‌లోని పొంగులేటి శ్రీనన్న క్యాంపు కార్యాలయంలో పాల్వంచ కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కొత్వాల మాట్లాడుతూ... రాష్ట్రంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఒకే దఫా రూ.2 లక్షల రుణమాఫీ చివరి విడతను సీఎం రేవంత్‌రెడ్డి వెల్లడించనున్నారన్నారు. ఉమ్మడి ఖమ్మం, భద్రాద్రి జిల్లాల్లో లక్షలాది ఎకరాలకు నీరందించే సీతారామ ప్రాజెక్టును ప్రారంభించనున్నారన్నారు. ఖమ్మం జిల్లా వైరాలో ముఖ్యమంత్రి బహిరంగలో పాల్గొననున్నారన్నారు. భద్రాద్రి జిల్లా పూసుగూడెం, ఖమ్మం జిల్లా వైరాలో జరిగే కార్యక్రమాల్లో భారీగా ప్రజలు హాజరై సీఎంకి ఘన స్వాగతం పలకాలని కొత్వాల పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కొండం వెంకన్న, బద్ది కిషోర్, జలీల్, ఎస్‌వీఆర్‌కే ఆచార్యులు, కనగాల నారాయణరావు, బాలినేని నాగేశ్వరరావు, కాపర్తి వెంకటాచారీ, చాందనపాషా, చింతా నాగరాజు, బత్తుల వెంకటేశ్వరరావు, గంగిరెడ్డి భువన సుందర్‌రెడ్డి, వై.వెంకటేశ్వర్లు, శనగా రాంచందర్ రావు, వాసుమల్ల సుందర్‌రావు, పాబోలు నాగేశ్వరరావు, మాలోత్ కోటి నాయక్, కందుకూరి రాము, దారా చిరంజీవి, పులి సత్యనారాయణ, పైడిపల్లి మహేష్, సామా వెంకట్‌రెడ్డి, గండు భరత్, ఉండేటి శాంతివర్ధన్, సూర్యకిరణ్, భట్టు వీరూ నాయక్‌లు పాల్గొన్నారు.

# రెజొనెన్స్ శ్రీనగర్‌లో విద్యార్థుల మాక్ పోలింగ్

## మాక్ పోలింగ్‌లో పాల్గొన్న అర్బన్ సిఐ భాను ప్రకాష్

**ఖమ్మం విద్యావిభాగం, ఆగస్టు 13, ప్రభాతవార్త:**

శ్రీనగర్ కాలనీలోని రెజొనెన్స్ స్కూల్‌లో విద్యార్థులకు ఎన్నికల పట్ల అవగాహన కల్పించేందుకు మాక్ పోలింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా ఖానాపురంహావేలి సిఐ ఆర్.భానుప్రకాష్ పాల్గొన్నారు. స్కూల్ డైరెక్టర్లు కొండా శ్రీధర్‌రావు, కొండా కృష్ణవేణితో పాటు కార్పొరేటర్ నీరజ, విద్యార్ధి ఎన్నికలను ప్రారంభించి పోలింగ్ ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా సిఐ భాను ప్రకాష్ మాట్లాడుతూ రెజొనెన్స్‌స్కూల్‌ను శ్రీనగర్‌లో స్థాపించి నాణ్యమైన విద్యతో పాటు విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి పాటు పడుతూ ఎంతో






మంది విద్యార్దులను ఉన్నత శిఖరాలు అధిరోహించేలా చేస్తున్న యాజమాన్యాన్ని అభినందించారు. విద్యార్ది దశలోనే నాయకత్వ లక్షణాలు అలవర్చుకొనుటకు మాక్ ఎన్నికలు నిర్వహించడటం పట్ల సంతోషాన్ని వ్యక్తపరుస్తూ కొండా శ్రీధర్‌రావు విద్యార్దుల పట్ల చూపిస్తున్న ముందు చూపును అభినందించారు. డైరెక్టర్ కొండా శ్రీధర్‌రావు మాట్లాడుతూ రెజొనెన్స్‌స్కూల్ శ్రీనగర్ విద్యార్థిని, విద్యార్దులకు భారతదేశ ఎన్నికల విధానాలను పరిచయం చేస్తూ వారిలో ఎన్నికల పట్ల అవగాహనను ప్రత్యక్ష అనుభూతిని కలిగిస్తూ ప్రజాస్వామిక విలువలను నాయకత్వ లక్షణాలను మంచి వ్యక్తిత్వాన్ని పెంపొందించేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ కొండా కృష్ణవేణి, ప్రిన్సిపల్ ఉపాధ్యాయులు, ఉపాధ్యాయేతర సిబ్బంది, విద్యార్థిని, విద్యార్దులు పాల్గొన్నారు.




ఖమ్మం, కార్పొరేషన్, రఘునాధపాలెం, కల్చరల్, ఖమ్మం రూరల్

## కవి సీతారాంకు దేవులపల్లి రామానుజరావు పురస్కారం

**ఖమ్మంకల్చరల్, ఆగస్టు 13, ప్రభాతవార్త:**



తెలంగాణ సారస్వత ప ˇరిషత్తు ఏటా ప్రదానం చేసే డాక్టర్ దేవులపల్లి ం రామానుజరావు పురస్కారానికి ఈ సారి ప్రముఖ కవి విమర్శకుడు డాక్టర్ ఆర్.సీతారాం ఎంపికయ్యారు. ఇదిగో ఇక్కడిదాకే సన్నాప్ మాణిక్యం, కుప్పం కవితలు వంటి కవితా సంపుటాలు అదే పుట మొదలై విమర్శ వ్యాస సంపుటాలు, పరిశోధన గ్రంథాలను సీతారాం వెలువరించారు. ఈ నెల 24న దేవుల పల్లి రామానుజరావు 107వ జయంతి సందర్భంగా పరిషత్తులోని డాక్టర్ దేవులపల్లి రామా నుజరావు కళా మందిరంలో పరిషత్తు అధ్యక్షులు ఆచార్య ఎల్లూరి శివారెడ్డి అధ్యక్షతన జరిగే సభలో హైకోర్టు న్యాయమూర్తి జస్ట్ కె.లక్ష్మణ్ ముఖ్య అతిధిగా పాల్గొని సీతారామ్‌కు 25వేల రూపాయల నగదు, ప్రశంసాపత్రం, జ్ఞాపిక అంద జేసి శాలువాతో సత్కరిస్తానని పరిషత్తు ప్రధాన కార్య దర్శి డాక్టర్ జె.చెన్నయ్య మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.

## త్రిశూల్ వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డులో మహిళల ప్రతిభ

**పాల్వంచ టౌన్, ఆగస్టు 13 – ప్రభాతవార్త:**



గ్లోబల్ టాలెంటెడ్ లేడీస్ అండ్ కిడ్స్ ఒరిజినల్ ఫౌండేషన్ మన అమ్మకు సారె పాల్వంచ విభాగం జిల్లా నుంచి 100 మంది మహిళా మణులు హేవతన్ కో లోగో దేశభక్తి గేయం త్రిశూల్ వరల్డ్ బుక్ ఆఫ్ రికారునడ చేయడం జరిగింది. పాల్వంచలో, కేపీస్ రోడ్‌లో ఫంక్షన్ హాల్‌లో చేయడం జరిగింది. డాక్టర్ పెండ్యాల రోజాలక్ష్మీ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. పాల్వంచ చాంబర్ ఆఫ్ కామర్స్ కన్వీనర్ చలువాది ప్రకాష్, పాల్వంచ మండల ప్రెసిడెంట్ తాటికొండ సురేష్‌బాబు,వాసవీ క్లబ్ ప్రెసిడెంట్ శ్రీనివాస్, పసుమర్తి మౌనిక, కొప్పరపు సౌజన్య, వంకధార ఇందిరా, తాటిపల్లి దీప్తి, తాటికొండ స్వప్న, చెరుకూరి పార్వతి, శైలజ, కటుకూరి రమాదేవి, వారణాసి ధనలక్ష్మీ, పసుమర్తి నిర్మల, కొంకిమల్ల శ్రీవాసవీ, పసుమర్తి శాంతిలు పాల్గొన్నారు.

# సీఎం సభను జయప్రదం చేయండి



## జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు దుర్గా ప్రసాద్

**ఖమ్మం,ప్రభాతవార్త ప్రత్యేక ప్రతినిధి:**

రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సభను పెద్ద ఎత్తున విజయవంతం చేయాలని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గా ప్రసాద్ పిలుపునిచ్చారు. మొట్ట మొదటి సారి మన ఖమ్మం జిల్లాకు ముఖ్యమంత్రిగా విచ్చేయుచున్న రేవంత్‌రెడ్డికి భారీ స్వాగత ఏర్పాట్లు జరుగుతున్నాయని వైరాలో జరిగే భారీ బహిరంగసభకు రైతులు ప్రజలు కాంగ్రెస్ శ్రేణులు లక్షలాదిగా తరలిరావాలన్నారు. మంగళవారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈనెల 15వ తేదిన జరిగే భారీ బహిరంగ సభలోనే ముఖ్యమంత్రి రైతులకు సంబంధించిన రెండు లక్షల రూపాయల పంట రుణాలను మాఫీ చేస్తారని ఆయన తెలిపారు. దేశ చరిత్రలోనే 32.50లక్షల మంది రైతులకు రుణ విముక్తి కల్పించేందుకు రూ.31వేల కోట్లు కేటాయించి రేవంత్‌రెడ్డి ప్రభుత్వం రికార్డు సృష్టించిందన్నారు. మొదటి విడతగా రూ.లక్ష లోపు రుణాలు తీసుకున్న 11,14,412 మంది రైతులకు రూ.6034.97కోట్లు విడుదల చేసిన రేవంత్ సర్కార్. ఇక రెండో విడత కింద రూ. లక్ష నుంచి లక్షన్నర వరకు రుణాలు తీసుకున్న దాదాపు 6,40,823 మంది రైతుల ఖాతాల్లో రూ.6190.01కోట్లు జమ చేసిం దన్నారు. మూడో విడతలో లక్షన్నర నుంచి రూ.2లక్షల వరకు తీసుకున్న రుణాలను ప్రభుత్వం మాఫీ చేస్తుందని పేర్కొన్నారు.

**– సీతారామరాజు లింక్ కెనాల్‌ను ప్రారంభిస్తారు –**

రైతు రుణమాఫీతో పాటుగా దశాబ్దాల నుంచి గోదావరి జలాల కోసం ఎదురు చూస్తున్న ఖమ్మం జిల్లా కృష్ణ ఆయకట్టు రైతాంగం కలలు నిజం చేస్తూ సీతారామ రాజీవ్ లింకు కెనాల్‌ను ముఖ్యమంత్రి ప్రారంభిస్తారని ఆయన తెలిపారు. దీని ద్వారా గోదావరి జలాలు ఏనుకూరు వద్ద సాగర్ ఎడమ కాలువకు లింకు చేయడం ద్వారా దాదాపు లక్ష 20వేల ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందుతుందని ఆయన పేర్కొన్నారు. అదే విధంగా అక్కడ నుంచి అదే లింక్ కెనాల్ వైరా రిజర్వాయర్‌లోకి లింక్ చేయడం ద్వారా వైరా రిజర్వాయర్‌ను గోదావరి జలాలతో నింపుకునే కార్యక్రమానికి కూడా శ్రీకారం చుడతారని దుర్గా ప్రసాద్ పేర్కొన్నారు. ఈ పాత్రికేయుల సమావేశంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, మాజీ శాసన మండలి సభ్యులు పోట్ల నాగేశ్వరరావు, బాలసాని లక్ష్మీనారాయణ, జిల్లా మహిళా అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, అనుబంధ సంఘ అధ్యక్షులు సయ్యద్ గౌస్, పుచ్చకాయల వీరభద్రం, సయ్యద్ ముజాహిద్ హుస్సేన్, మొక్కా శేఖర్‌గౌడ్ పాల్గొన్నారు.

## 57వ డివిజన్‌లో అభివృద్ది పనులకు శ్రీకారం

**కార్పొరేషన్, ఆగస్టు 13, ప్రభాతవార్త:**

నగరంలో 57వ డివిజన్‌లో ఖమ్మం కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎండి ముస్తఫా మంగళవారం పలు అభివృద్ది పనులు చేపట్టారు. డివిజన్‌లోని డ్రైనేజ్, సిసి రోడ్లు, ప్రైమరీ స్కూల్, దేవుడిగుడి మొదలగు పనులకు స్వీకారం చుట్టారు. దీంతో డివిజన్



ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



# 15న స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా సినీ సంగీత విభావరి

**ఖమ్మం కల్చరల్, ఆగస్టు 13, ప్రభాతవార్త:**

ఈనెల 15న 77వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా స్వర మాధురి కల్చరల్ యూనిట్ ఖమ్మం వారి ఆధ్వర్యంలో స్థానిక భక్తరామదాసు కళాక్షేత్రంలో సినీ సంగీత విభావరిని నిర్వహిస్తున్నామని స్వరమాధురి కల్చరల్ యూనిట్ ఖమ్మం అధ్యక్షులు ఆదిరాజు పురుషోత్తమరావు మంగళవారం జరిగిన సమావేశంలో పేర్కొన్నారు. అలనాటి తెలుగు చలన చిత్రాల మధురమైన సినీ గీతాలు, దేశభక్తి, పద్యాలతో కూడిన గీతాలు ప్రముఖ సీనియర్ గాయని యు.పావని గుంటూరు వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్, తెలుగు జీనియస్ బుక్ ఆఫ్ రికార్డ్ ఆవార్డుల గ్రీహిత మాలతి నాయుడు, ఖమ్మం వి.ప్రసన్న, సీనియర్ గాయని కొత్తగూడెం, మెగా రికార్డ్స్, ఐకాన్ ఆవార్డ్స్ గ్రహీతలు, సీనియర్ గాయకులు వివిరెడ్డి, ఖమ్మం జూనియర్ ఘంటసాల ఎ.పున్నయ్య, సీనియర్ గాయకులు శేఖర్‌బాబు, ఖమ్మం ప్రైడ్ ఇండియా ఆవార్డు గ్రహీత ఆకుల గణపతిరాజు, సీనియర్ గాయకులు ఎస్.ప్రకాష్‌లు ఆలపిస్తారని తెలిపారు. మధ్యాహ్నం 3.30నిమిషాల నుండి సా.5.00గంటల వరకు భారతమాతకు జేజేలు మినీ సంగీత విభావరి ఆ తర్వాత సాయంత్రం 5.గంటలకు జ్యోతి ప్రజ్వల సభా కార్యక్రమం ఉంటుందన్నారు. కావున కళాభిమానులు, సంగీత విద్వాంసులు తదితరులు సమయపాలన పాటించి పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్వరమాధురి కల్చరల్ యూనిట్ ఖమ్మం అధ్యక్షులు ఆదిరాజు పురుషోత్తమరావు, గౌరవ సలహాదారులు జల్లా లక్ష్మీనారాయణ అడ్వకేట్, ఆకుల గణపతిరాజు, గద్దల కుటుంబరావు పాల్గొన్నారు.

## విద్యార్థులకు చట్టాలపై అవగాహన అవసరం

**ఖమ్మం లీగల్, ఆగస్టు 13, ప్రభాతవార్త:**

విద్యార్దులు బాల్యదశ నుంచి వారు కన్న కలలను సాకారం చేసుకోవాలని ఉన్నత శిఖరాలకు చేరుకునే విధంగా తల్లిదండ్రులకు మంచి పేరు తెచ్చే విధంగా కష్టపడాలని జిల్లా న్యాయసేవాదికార సంస్థ తరపున డిప్యూటీ ఛీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్‌కౌన్సిల్ మల్లెబోయిన వలరాజు అన్నారు. మంగళవారం ఖమ్మం పట్టణంలో గల గిరిజన బాలుర వసతి గృహంలో నిర్వహించిన న్యాయ విజ్ఞాన సదస్సులో భాగంగా ఆయన మాట్లాడుతూ విద్యార్దులు ఈవిటీజింగ్, ర్యాగింగ్‌లకు పాల్పడితే నిర్భయచట్టం క్రింద కేసులు పెడతారని, మాదక ద్రవ్యాలకు, మత్తు పదార్దాలకు బానిసలు కావద్దని అన్నారు. ఖమ్మం జిల్లా న్యాయసేవాదికార సంస్థ తరపున అట్టడగు వర్గాల వారికి పేదవారికి ఉచిత న్యాయ సహాయం అందిస్తామని వివరించారు. ఈ కార్యక్రమంలో వసతి గృహ పర్యవేక్షణాధికారి యల్.బాలాజి, సిబ్బంది పాల్గొన్నారు.




# మణుగూరు ఏరియా ఉత్తమ ఉద్యోగులు వీరే

*మణుగూరు, ప్రభాతవార్త, ఆగష్టు 13 :*
సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలో నిబద్దతతో విధులు నిర్వహిస్తున్న 10మందిని ఉత్తమ ఉద్యోగులుగా ఎంపికచేసినట్లు ఏరియా డీజీఎం(పర్సనల్) ఎస్.రమేష్ మంగళవారం తెలిపారు. ఉత్తమ ఎన్‌సీడబ్ల్యూఏ ఉద్యోగిగా ఏరియా వర్క్‌షాపులో విధులు నిర్వహిస్తున్న షేక్ మైబాషా(ఎలక్ట్రీషియన్)ను ఎంపికచేసినట్లు ఈ నెల 15న జరగనున్న స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో కొత్తగూడెంలో సీఅండ్ఎండీ చేతులమీదుగా బహుమతి ప్రధానం, సన్మానం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఏరియా పీకేఓసీ-2 ఈపీ ఆపరేటర్‌లు అన్న ఆంజనేయులు, బి.వెంకటజానకిప్రసాద్,



ఓసీ-4లో ఫిట్టర్‌గా పనిచేస్తున్న రావూరి లక్ష్మారావు, మణుగూరు ఓసీలో ఈపీ ఆపరేటర్‌గా పనిచేస్తున్న మురుకుంట్ల సందీప్, ఫిట్టర్‌గా పనిచేస్తున్న జల్లారపు రమేష్, కేపీయూజీ మైన్‌లో ఫోర్‌మెన్ మెకానిక్‌గా పనిచేస్తున్న బాణాల ప్రసాద్, కేసీహెచ్‌పీలో ఎంవీ డ్రైవర్‌గా పనిచేస్తున్న బానోత్ లాలాజీ, ఏరియా వర్క్‌షాపు నందు టర్నర్, మిషనిస్టుగా పనిచేస్తున్న గోలి గంగాధర్‌రావు, ఏరియా సర్వే విభాగంలో హెడ్‌చైన్‌మెన్‌గా పనిచేస్తున్న మంతెన శ్రీనివాసరాజులను ఉత్తమ ఉద్యోగులుగా ఎంపికచేయడం జరిగిందని, ఈ నెల 15న స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా పీవీకాలనీ కమ్యూనిటీహాలు నందు వీరికి ఏరియా జీఎం చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు అందజేసి సన్మానించడం జరుగుతుందని ఆయన తెలిపారు.

## కామ్రేడ్ కేఎల్ మహేంద్రకు ఘననివాలి

*మణుగూరు, ప్రభాతవార్త, ఆగష్టు 13 :*



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా పీవీకాలనీ ఏఐటీయూసీ కార్యాలయం నందు కామ్రేడ్ కేఎల్.మహేంద్ర వర్థంతి కార్యక్రమాన్ని ఏఐటీయూసీ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. తొలుత కేఎల్.మహేంద్ర చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బ్రాంచి నాయకులు ఎంవీ.రామనర్సయ్య, మేకల ఈశ్వర్, జి.పుల్లారావు, నాగరాజు, సురేందర్, గంగాధర్, రాజశేఖర్, రవికుమార్, శ్రీనివాస్, పద్మావతి, సుధాకర్, ఇమాముద్దీన్, ప్రవీణ్, హుస్సేన్, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

## డీజీఎం(ఈఅండ్ఎం) కలిసిన ఏఐటీయూసీ నాయకులు

*మణుగూరు, ప్రభాతవార్త, ఆగష్టు 13 :*



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా డీజీఎం(ఈఅండ్ఎం) పి.రామకృష్ణను ఏరియా ఏఐటీయూసీ బ్రాంచి నాయకులు మంగళవారం కలిశారు. మణుగూరు ఏరియా స్టోర్స్‌కు బదిలీపై ఆయన రావడంతో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంవీ.రామనర్సయ్య, ఆవుల నాగరాజు, సురేందర్, గంగాధర్, శరత్‌బాబు, రంగనాయకులు, విజయ్‌కుమార్, చారీ తదితరులు పాల్గొన్నారు.

## ఫైర్ స్టేషన్‌ను సందర్శించిన ఎమ్మెల్యే పాయం

*మణుగూరు, ప్రభాతవార్త, ఆగష్టు 13 :*



మణుగూరు ఫైర్‌స్టేషన్‌ను మంగళవారం పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు సందర్శించి పరిశీలించారు. అక్కడి సిబ్బందితో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. అన్నిసమస్యలను సకాలంలో పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో వెంకటేశ్వరరావు, పీఆర్ ఏఈ రామారావు, మండల కాంగ్రెస్‌పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ

**మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 13 :** మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ప్రజాభవన్ నందు మంగళవారం పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు చేతులమీదుగా రూ.8.75లక్షల విలువల గల సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. మణుగూరు, అశ్వాపురం మండలాల కాంగ్రెస్‌పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలపై ఎమ్మెల్యే పాయం పర్యటన

- మున్సిపల్ అధికారులు సక్రమంగా విధులు నిర్వహించడంలేదు
- మణుగూరు మున్సిపల్ కమిషనర్‌పై ఆగ్రహం

*మణుగూరు, ప్రభాతవార్త, ఆగష్టు 13 :*



మణుగూరు మున్సిపాలిటీలో ప్రజాసమస్యలు తెలుసుకునేందుకు పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మంగళవారం పర్యటించారు. మున్సిపాలిటీలో ఎక్కడి సమస్యలు అక్కడే ఉన్నాయని, అస్తవ్యస్తంగా మున్సిపాలిటీ ఉందని, అధికారులు సక్రమంగా విధులు నిర్వహించడంలేదని మున్సిపల్ కమిషనర్ ఉమామహేశ్వరరావుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. తొలుత సుందరయ్యనగర్, మేదరబస్తీ తదితర ప్రాంతాల్లో పర్యటించి, అక్కడి ప్రజలతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. అంతర్గతరోడ్లు, డ్రైనేజీల అభివృద్ధి, విద్యుత్‌స్తంభాల ఏర్పాటు తదితర సమస్యలు వెంటనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని ఆయన ప్రజలకు హామీనిచ్చారు. దోమల నివారణకు అవసరమైన చర్యలు తీసుకోవాలని, మంచినీటి సమస్యను వెంటనే పరిష్కరించాలని, పారిశుధ్యం పనులు మెరుగుపరచాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. మణుగూరు తహశీల్దార్ రాఘవరెడ్డి, మున్సిపల్ ఏఈ సత్యనారాయణ, ఎలక్ట్రికల్ ఏఈ వేణుగోపాల్, మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు పీర్నాకి నవీన్, శివసైదులు, కూచిపూడి బాబు, పాతూరి వెంకన్న, అబ్దుల్లా తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ గర్ల్స్ హాస్టల్‌ను పరిశీలించిన ఎమ్మెల్యే పాయం

*మణుగూరు, ప్రభాతవార్త, ఆగష్టు 13 :*
పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మంగళవారం మణుగూరు మండల కేంద్రంలోని ఎస్సీ బాలికల హాస్టల్‌ను సందర్శించి పరిశీలించారు. విద్యార్థులకు మెనూ అమలుచేయాలని, ఎట్లాంటి నిర్లక్ష్యం వహించవద్దని అన్నారు. తొలుత హాస్టల్ చుట్టూ ప్రహరిగోడను, అక్కడ ఉన్న పిచ్చిమొక్కలను పరిశీలించి వెంటనే తొలగించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. హాస్టల్ రికార్డులు సక్రమంగా ఉండాలని, విద్యార్థులకు మంచివిద్యతో పాటు నాణ్యమైన భోజనాన్ని అందజేయాలని, విద్యార్థులపట్ల నిర్లక్ష్యం చూపితే చర్యలు ఉంటాయని ఆయన వార్డెన్‌ను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు పీర్నాకి నవీన్, బల్లెం సురేష్, తాటి భిక్షం తదితరులు పాల్గొన్నారు.



## మల్లెలమడుగు పాఠశాలలో బయాలజీ క్విజ్ పోటీలు

*అశ్వాపురం,ఆగస్టు13,ప్రభాతవార్త.*



మండలంలోని మల్లెలమడుగు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రస్తుత విద్యాసంవత్సరం ఆరంభంనుండి ఇప్పటివరకు పూర్తయిన బయాలజీ సిలబస్‌లో బయాలజీ మాష్టారు డాక్టర్ గాజర్ల వీరభద్రం నేతృత్వంలో సోమవారం విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించారు. క్విజ్‌లో ప్రథమ బహుమతి సంజనశ్రీ, ద్వితీయ బహుమతి అక్షయ సాధించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కొండవీటి గోపీ వరప్రసాద్ విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు మాట్లాడుతూ విద్యార్థులు బయాలజీ మాదిరిగానే అన్నిసబ్జెక్టులను ఇష్టపూర్తిగా చదివి పరీక్షలలో మెరుగైన ఫలితాలు సాధించాలని అన్నారు. క్విజ్ పోటీలకు ముఖ్య అతిథిగా ఇక్కడ పనిచేసి బదిలీపైవెళ్ళిన సోషల్ మాష్టారు మురళి హాజరై స్కోర్‌బోర్డు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు శ్రీనివాసరెడ్డి వీరయ్య శ్రీనివాసరావు కృష్ణమూర్తి అనురాధ చిట్టిబాబు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## మధ్యహ్నా భోజన పథకాన్ని హరే రామ,హరే కృష్ణ ఫౌండేషన్ కి ఇవ్వద్దు

*కొత్తగూడెం,ప్రభాతవార్త:*
మధ్యహ్నా భోజన పథకాన్ని హరే రామ,హరే కృష్ణ ఫౌండేషన్ కి అప్పగించాలనే ప్రభుత్వ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని సీఐటీయు నాయకులు కొమరం కాంతారావు డిమాండ్ చేశారు. మధ్యహ్నా భోజనపథకం కార్మికులకు ఉపాధిలేకుండా చేసే రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. పెండింగ్‌లో ఉన్న బిల్లులు జీతాలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ తహశీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి తహశీల్దార్ నాగప్రసాద్ కు వినతి పత్రం అందజేశారు. తాము అధికారంలోకి వస్తే 10 వేల రూపాయలు జీతాలు పెంచుతామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ జీతం పెంచకుండానే కార్మికలకు అన్యాయం చేస్తుందని సీఐటీయు విమర్శించింది. ఎన్నికల వాగ్దానం ప్రకారం వేతనాలు పెంచాలని, పెండింగ్ బిల్లులు వెంటనే రిలీజ్ చేయాలని సీఐటీయు డిమాండ్ చేసింది. మధ్యహ్నా భోజన పథకం నిర్వాహణను మెరుగు పరుస్తామని చెప్పి ప్రైవేటు ఏజెన్సీలకు అప్పచెప్పడం ప్రభుత్వం బాధ్యతారాహిత్యానికి నిదర్శనం అని పేర్కొంది. ఈ కార్యక్రమంలో మధ్యహ్నాభోజన మండల కార్మికుల గొగ్గలి భద్రకళ, రమాదేవి, తాటి లక్ష్మి, శాంతమ్మ, శామల, సావిత్రి తధితరలు పాల్గొన్నారు..



## ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డిని కలిసిన టీఎన్జీవోస్

ప్రభాతవార్త- సుబేదారి:



హనుమకొండ జిల్లా టీఎస్‌జీవోస్ యూనియన్ అధ్యక్షులు ఆకుల రాజేందర్ ఆధ్వర్యంలో ఉద్యోగ సంఘాల నేతలు ఆస్ట్రేలియా పర్యటన దిగ్విజయంగా ముగించుకొని నగరానికి విచ్చేసిన వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా నాయిని రాజేందర్‌రెడ్డి మాట్లాడుతూ ఉద్యోగులకు అనునిత్యం అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తామని పేర్కొన్నారు. నియోజకవర్గ అభివృద్ధికి ఉద్యోగులంతా సంపూర్ణ సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఆకుల రాజేందర్ మాట్లాడుతూ అర్హులకు సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తున్నామని, నాయిని రాజేందర్‌రెడ్డి నాయకత్వంలో నియోజకవర్గ అభివృద్ధికి సంపూర్ణ సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బైరి సోమయ్య, అసోసియేట్ అధ్యక్షులు పుల్లూరి వేణుగోపాల్, కేంద్ర సంఘం నేతలు శ్యామ్‌సుందర్, సారంగపాణి, లక్ష్మిప్రసాద్, జిల్లా నేతలు రాజమౌళి, సురేష్, రామ్‌ప్రసాద్, రాజేష్‌ఖన్నా, రాజేశ్వర్‌రెడ్డి, భగవాన్‌రెడ్డి, రమేష్, పవన్‌కుమార్, సురేందర్, సదయ్య, దశరథ్, అనూప్, ప్రణయ్, గౌతమ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## పెద్దమోరి పనులను పరిశీలించిన ఎమ్మెల్యే నాయిని

ప్రభాతవార్త- బాలసముద్రం:



తుది దశ పనులకు చేరుకున్న నయింనగర్(పెద్దమోరి) నిర్మాణ పనులను వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్‌రెడ్డి, కమీషనర్ తానాజీ వాకడే మంగళవారం పరిశీలించారు. నిర్ణీత సమయానికి అందేలా పనులను వేగవంతం చేయాలని సూచించారు. ఇటు బ్రిడి నిర్మాణం పనులు, సైడు కాలవ పనులుబ్రిడ్జికి ఇరువైపుల సుందరీకరణ పనులు సమపాలుగా చేయాలని తెలిపారు. నిర్మాణ దశలో ప్రజలకు పాదాచార మార్గాన్ని కూడా అందుబాటులో ఉంచాలని తాత్కళిక ప్రజా రవాణాలో ఇబ్బంది లేకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు అబూబకర్, విజయశ్రీ, సయ్యద్‌రజాలి, ఎస్ఈ స్మార్ట్ సిటి ప్రవీణ్‌చంద్ర, ఈఈ జీడబ్ల్యూఎంసీ రాజయ్య, ఇరిగేషన్ డీఈఈ హర్షవర్ధన్, జీడబ్ల్యూఎంబీ సీహెచ్‌వో రమేష్, పీఎంసీ స్మార్ట్ సిటీ టీం, నేషనల్ హైవే, ఏఈ చేతన్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ముత్యాలమ్మ బోనాలకు విస్తృత ఏర్పాట్లు

కారేపల్లి, ఆగస్టు 13, ప్రభాతవార్త :



సింగరేణి గ్రామంలో ముత్యాలమ్మ తల్లి అమ్మవారికి శ్రావణ బుధవారం రోజున జరిగే బోనాలకు విస్తృత ఏర్పాట్లు కమిటీ భ్యులు మంగళవారం చేపట్టారు. ప్రతి సంవత్సరం శ్రావణమాసంలో గ్రామ ప్రజలు అమ్మవారికి బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకోవడం ఆనవాయితీగా వస్తుంది. అయితే పరిసరాల్లో ఏర్పాట్లకు సంబంధించి గ్రామ పెద్దలు చేపట్టారు. గుడి చుట్టూ చెత్తా చెదారం తొలగించి పరిసర ప్రాంతాలను శుభ్రపరిచారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు ఇమ్మడి తిరుపతిరావు, తలారి దేవప్రకాష్, తొగరా రామస్వామి, తురక రాంబాబు, సోమందుల రాములు, సోమంతుల నాగరాజు, మైప నర్సయ్య, ఎస్ వెంకన్న, చెవుల శ్రీను, తొగర శ్రీను, బోగిళ్ళ వెంకటేశ్వర్లు, ఎన్ సురేష్, పొక్కిలి యుగేందర్ తదితరులు పాల్గొన్నారు.

## మాట నిలబెట్టుకున్న ఏకైక పార్టీ కాంగ్రెస్

**-రైతు పాలిట ఆపద్భాందవుడు సిఎం రేవంత్‌రెడ్డి**

**-బ్లాక్ కాంగ్రెస్ మండల మాజీ అధ్యక్షుడు మహ్మద్ రజాక్**

పరకాల, ఆగస్టు 13, ప్రభాతవార్త



మాటకు కట్టుబడి ఉండి ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ అని రైతులకు రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేస్తునన్న మాట నిలబెట్టుకొని మూడు విగతలల్లో రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేసి రైతుల పక్షపాతిగా నిలిచిన సిఎం రేవంత్‌రెడ్డికి రైతులు ఎల్లవేళల రుణపడి ఉంటారని బ్లాక్ కాంగ్రెస్ మండల మాజీ అధ్యక్షుడు మహ్మద్ రజాక్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరంగల్ వేదికగా రైతు దీక్ష రేషన్‌లో ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండి రెండు లక్షల రుణమాఫీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు. రైతులకు రెండు లక్షల రుమాఫీ చెసి రైతుల రుణ ఖాతాల్లో జమ అవుతుందని పేర్కొన్నారు. ఇది రైతు పక్షపాతి ప్రభుత్వమని మరోసారి నిరూపించుకున్నారని, తెలంగాణలోని చారిత్రాత్మకమైన ఈ రైతు రుణమాఫీ కార్యక్రమంలో గ్రామాలలో రైతులందరు కలిసి పండుగలు జరుపుకున్నారని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో రైతులకు అన్ని విధాలుగా ఉండగా ఉంటుందని రైతును రాజు చేయడమే లక్ష్యంగా పార్టీ ముందుకు పోతుందన్నారు. లక్ష రూపాయల రుణాలు ఉన్నరైతులకు రుణ నిధులు ఖాతాలో నేరుగా జమవుతున్నాయని, రెండో విడుతలో 1.50లక్ష రూపాయల లోపు రుణాలు ఉన్న రైతుల ఖాతాల్లో జమ వుతున్నాయన్నారు. మూడో విడుతలో ఆగస్టు 15న రెండు లక్షల రుణాలు ఉన్న రైతులందరికి మాఫీ చేయడం పై రాష్ట్ర ప్రభుత్వం కసరత్తు చేస్తుందన్నారు. రైతులకు విడతల వారిగా రెండు లక్షల రుణమాపీ చేసి రైతుల పక్షాన నిలిచిన రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డికి ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రైతుల పక్షపాతి ఆపద్భాందవులుగా నిలిచిన కాంగ్రెస్ పార్టీ నాయకులకు రైతులు ఎల్లవేళలా రుణపడి ఉంటారని రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీకి మరింత బలం చేసుకూరుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ హయాంలోనే ఉచిత కరెంటు 108 వాహనం సేవలు, ఇందిరమ్మ ఇండ్లు అలాగే రునమాఫీ రైతులకు ఇచ్చిన మాట నిలబెట్టుకుందని కొనియాడారు. తెలంగాణలో మరో పదేళ్లు కాంగ్రెస్ ప్రభుత్వమే కొనసాగుతుందని వారు ధీమా వ్యక్తం చేశారు.

## బంగ్లాదేశ్‌లోని హిందు కుటుంబాలకు రక్షణ కల్పించాలి

**-బిజెపి పట్టణ ప్రధాన కార్యదర్శి గాజుల నిరంజన్**

పరకాల, ఆగస్టు 13, ప్రభాతవార్త



బంగ్లాదేశ్‌లో ఉంటున్న హిందూ కుటుంబాలకు తక్షణం అవసరమైన రక్షణ కల్పించి అల్లర్ల కారణంగా సర్వం కోల్పోయిన వారికి అవసరమైన ఆర్థిక సహాయం అందించి అన్ని రకాలుగా ఆదుకునేలా భారత ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని భారతీయ జనతా పార్టీ పరకాల పట్టణ ప్రధాన కార్యదర్శి గాజుల నిరంజన్ కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బంగ్లాదేశ్‌లో జరిగిన అల్లరలో ఆ దేశంలోని హిందు కుటుంబాలే లక్ష్యంగా నరమేథం సృష్టించడం జీర్ణించుకోలేక పోతున్నామని ఆందోళనతో ఆగ్రహం వ్యక్తం చేశారు. అల్లర్లకు కారకులైన వారిని కఠినంగా శిక్షించాలన్నారు. తాజాగా బంగ్లాదేశ్‌లో ఉంటున్న వెయ్యిమంది కుటుంబాలకు చెందిన వారు బెంగాల్‌లోని కూచ్‌బెహార్‌లోని రిజర్వాయర్‌లో నిలవబడి తమను భారతదేశంలోకి అనుమతివ్వాలని బోర్డర్ సెక్యూరిటీ ఫోర్సును అభ్యర్తిస్తున్నారని వార్తలో చూసామన్నారు. వారికి బంగ్లాదేశ్ పూర్తి స్థాయిలో రక్షణ కల్పించేలా భారత ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. గత కొన్ని రోజులుగా బంగ్లాదేశ్‌లో హిందు దేవాలయాలు, మతపరమైన స్థలాలు, వ్యాపార సంస్థలు, హిందు మైనార్టీల ఇళ్లు దెబ్బతిన్నాయని చెప్పారు. బంగ్లాదేశ్‌లోని ప్రతి జిల్లాలో ఈ దారుణమైన చర్య జరుతున్నట్లు వివరించారు. చివరకు హిందు స్మశాన వాటికలను కూడా జిహాది శక్తులు ధ్వంసం చేశాయన్నారు. ఆలయాలు భారీగా తెబ్బతిన్నాయని బంగ్లాదేశ్‌లో వారి హింద, భీభత్సానికి గురికాని ఏ జిల్లా కూడా మిగలలేదన్నారు. భారత్ నుంచి విడిపోయిన సమయంలో బంగ్లాదేశ్‌లో 32 శాతం ఉన్న హిందువులు... ఇప్పుడు 8 శాతం కంటే తక్కువగా ఉన్నారని వారు కూడా నిరంతరం జీహాది మూఖల దౌర్జన్యాలకు గురవుతూనే ఉన్నారని తీవ్ర ఆవేదన చెందారు.

## ఘనంగా ఎంపీ పుట్టినరోజు వేడుకలు

**పార్లమెంట్ నియోజవర్గ అభివృద్ధికి ఎంపీ రేణుక విశేష కృషి**

**రోగులకు పాలు, పండ్లు అందజేస్తున్న కాంగ్రెస్ నేతలు**

కారేపలి, ఆగస్టు 13, ప్రభాతవార్త :



ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధికి రాజ్యసభ ఎంపీ రేణుక చౌదరి చేసిన కృషి ఫలితమే నేడు ఖమ్మం జిల్లా అన్ని రంగాలలో అభివృద్ధి సాదిస్తుందని పోలంపల్ల మాజీ సర్పంచ్ దారావత్ బద్రునాయక్, నేతలు మంగళవారం పేర్కొన్నారు. ఈ సందర్భంగా మాజీ కేంద్రమంత్రివర్యులు రాజ్యసభ సభ/్యలు గారపాటి రేణుకచౌదరి పుట్టినరోజును పురస్కరించుకొని సింగరేణి ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న వారికి పోలంపల్లి మాజీ సర్పంచ్ ధారావత్ బద్రునాయక్ ఆశ్వర్యంలో కాంగ్రెస్ నేతలు పండ్లు, బ్రెడ్ ఫ్యాకెట్‌లు, స్వీట్లు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... ఖమ్మం పార్లమెంట్ సభ/్యరాలిగా పనిచేసిన కాలంతో రేణుకచౌదరి రూ. కోట్ల నిధులతో నియోజకవర్గ అభివృద్ధికి విశేష కృషి చేశారన్నారు. నాడు చేసిన అభివృద్ధి.... నేడు ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గంలో పలు ప్రాంతాలు అభివృద్ధి చెందుతున్నాయన్నారు. ఏజన్సీ ప్రాంతాల అభివృద్ధికి విశేషంగా కృషి చేసిన ఎంపీ రేణాకా చౌదరి మరిన్ని పుట్టినరోజు పండుగలు జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పోలంపల్లి మాజీ సర్పంచ్ ధారావతు భద్రునాయక్, గుగులోత్ భగవాన్‌దాస్, మాజీ ఎంపీటీసీ గడ్డం వెంకటేశ్వర్లు, స్దానిక సింగరేణి ప్రభుత్వ ఆస్పత్రి డా॥ సురేష్, భాగ్యనగర్ గ్రామ శాఖ అధ్యక్షులు భూక్యా తారాచంద్, సక్రు నాయక్, భూక్యా హుస్సేన్ నాయక్, ధన్జిలాల్, వినాయక్, గణేష్, షుక్రియ, పులి వీరన్న, యశ్వంత్, బానోతు లక్ష్మణ్, కిషన్, బానోత్ సుమన్, బానోతు భీముడు తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలతో మానసికోల్లాసం ఏటీడీవో జహీరుద్దీన్

కారేపల్లి, ఆగస్టు 13, ప్రభాతవార్త :

క్రీడలు మానసికోల్లాసానికి దోహదపడతాయని జిల్లా గిరిజన సంక్షమ్ర సహాయ అధికారి షేక్ జహీరుద్దీన్ మంగళవారం పేర్కొన్నారు. మండల పరిధిలోని ప్రభుత్వ గిరిజన ఆశ్రమ ఉన్నత పాఠశాలలో క్రీడోత్సవాలను ప్రారంబించారు. ఈ సందర్భంగా షేక్ జహీరుద్దీన్ మాట్లాడుతూ.... చదువుతోపాటు క్రీడల్లోనూ ప్రతిభ చాటాలని చెప్పారు. క్రీడలు దేహదారుడ్యానికి కూడా దోహదపడతాయన్నారు. క్రీడల్లో గెలుపు ఓటములు సహజమని, ఓడిన క్రీడాకారులు నిరుత్సాహపడకుండా గెలిచేందుకు ప్రయత్నించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రదానోపాధ్యాయులు ఎల్ రాములు, వార్డెన్ బి వీరన్న, పీఈటీ డి వీరన్న, సీనియర్ ఉపాధ్యాయులు డీఎస్ నాగేశ్వరరావు, బి వెంకటేష్, జి సక్రాం, ఏ దేవసింగ్, టి మనాసింగ్, ఎం రాంబాబు, సిహెచ్ వెంకటేశ్వర్లు, డి తార, బి పద్మ, బి సక్రాం, వీరన్న, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## దాత సహకారంతో వెంకటేశ్వరస్వామికి వితరణ

**ఆలయ అభివృద్ధికి దాతలు సహకరించాలి**

కారేపల్లి, ఆగష్టె 13, ప్రభాతవార్త :



మండల కేంద్రమైన కారేపల్లిలో వెంకటేశ్వరస్వామి దేవస్దానం కారేపల్లి సంత స్వామి వారికి కారేపల్లి వాస్తవ్యులు గుప్తా హార్డ్‌వేర్ యజమాని ఎ( నర్సింహారావు, మాధవి దంపతులు స్వామి వెండి కళ్ళను మంగళవారం వితరణగా అందజేశారు. ఈ సందర్బంగా ఎండోమెంట్ సిబ్బంది మూడు మోహన్ మాట్లాడుతూ.... ఆలయ అభివృద్ధికి దాతలు సహకరించాలని కోరారు. ఆలయ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచటంలో ఎండోమెంట్ సిబ్బందికి స్దానిక ప్రజలు తమ వంతు సహకారం అందివ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగురాలికి వసుధ

# ఫౌండేషన్ చేయూత

*భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :*



భద్రాచలంలోని సుభాష్‌నగర్ కాలనీకు చెందిన ఓ దివ్యాంగురాలికి వసుధ ఫౌండేషన్ మంగళవారం ఆర్థిక సాయం చేసి చేయూత అందించింది. వివరాలలోకి వెళితే .. బానోత్ సుభద్ర అనే మహిళకు తన భర్తను కోల్పోవడమే కాకుండా వెన్నుపూసకు దెబ్బ తలగంతతో ఇళ్ళు గడవని పరిస్థితి నెలకొనడంతో దివ్యాంగురాలైన పోషించలేక అవస్థలు పడుతుండగా ఇటీవల చేయూత మీ సేవా ట్రస్ట్ నిర్వహకుడు భూక్యా రంజిత్‌నాయక్ నిత్యావసర సరుకులు, ఆర్థిక సహాయం అందించారు. అదేవిధంగా వసుధ ఫౌండేషన్ డివిజన్ సభ్యుడు వేజ్ముశ్న శ్రీనివాసరాజుకు ఆ కుటుంబ పరిస్థితిని వివరించారు. ఆయన ఫౌండేషన్ చైర్మన్ మంథెన వెంకటరామరాజు దృష్టికి తీసుకుని వెళ్లగా వెంటనే స్పందించి సంస్థ తరుపున ఆర్థిక సహాయం విడుదల చేశారు. మంగళవారం రూ.10వేలను దివ్యాంగురాలికి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు పి.వి.సత్యనారాయణ, క్లాసిక్ షరీఫ్, రంజిత్‌నాయక్, బీఆర్ఎస్ నాయకురాలు సీతామహాలక్ష్మి పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సభను జయప్రదం చేయండి

*కల్లూరు, ఆగస్టు 13, ప్రభాతవార్త*



ఈ నెల 15వ తేదీన వైరాలో జరగనున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సభను జయప్రదం చేయాలని రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్‌కుమార్ కోరారు. మంగళవారం కల్లూరు మార్కెట్ కమిటీ ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సభకు మండలం నుంచి నాయకులు, కార్యకర్తలు, మహిళా అభిమానులు అత్యధిక సంఖ్యలో తరలివచ్చి జయప్రదం చేయాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు పట్ల ప్రజలు ఆదరణ పొందుతున్నారని, అర్హులైన ప్రతి ఒక్కరికి ఋణమాఫీ అందుతుందని, కష్టపడే వారికి పదవులు తప్పనిసరిగా అందుతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బాగం నీరజ, కాంగ్రెస్ నాయకులు భాగం ప్రభాకర్, ఏనుగు సత్యంబాబు, మాజీ మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు అన్నమరాజు, మాజీ సర్పంచ్‌లు కొండపల్లి శ్రీమన్నారాయణ, తోటకూర శేషగిరిరావు, పసుమర్తి మోహన్‌రావు, ఎస్టీ సెల్ నాయకులు శివ, చేపల సొసైటి మాజీ జిల్లా అధ్యక్షులు బాలరాజులతో పాటు గ్రామ, మండల స్థాయి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలు ప్రమాద బీమా చెక్కులు పంపిణి

*కల్లూరు, ఆగస్టు 13, ప్రభాతవార్త*

కల్లూరు తపాల కార్యాలయంలో ప్రమాద బీమా చేయించుకున్న వ్యక్తులు మృతిచెందడంతో వారికి మంజూరైన ప్రమాద బీమా చెక్కులను జిల్లా పోస్టల్ అధికారి వి. వీరభద్రస్వామి పంపిణీ చేశారు. మంగళవారం కల్లూరు గ్రామ పంచాయితీ కార్యాలయంలో కాకాటి ధనమ్మ, (పంచాయితీ కార్మికురాలు) రూ. 549 లు తపాల కార్యాలయంలో ప్రమాద భీమా చెల్లించింది. కాగా ధనమ్మ రోడ్డు ప్రమాదంలో మృతిచెందగా నామిని విశ్వనాధంకు రూ. 10 లక్షల చెక్కును అందజేశారు. అలాగే పెనుబల్లి మండలం లంకపల్లి గ్రామానికి చెందిన రాచూరి శ్రీనివాసరావు లంకపల్లి తపాలా కార్యాలయంలో రూ. 549లు ప్రమాద బీమా చెల్లించారు. ఆయన కూడా రోడ్డు ప్రమాదంలో మృతిచెందడంతో నామిని అయిన జక్కుల మానసకు రూ. 10 లక్షల చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో తపాల శాఖ అధికారులు రాజేష్, రాజా, ఎస్‌పిఎం రామకృష్ణ, సీనియర్ బ్రాంచి పోస్ట్ మాస్టర్ రమేష్, కల్లూరు, తల్లాడ, పెనుబల్లి మండలాలకు చెందిన పరిధిలోని బ్రాంచి పోస్టు మాస్టర్లు పాల్గొన్నారు.




## మధ్యాహ్నభోజన కార్మికులకు పెండింగ్ బిల్లులు చెల్లించాలి

*దమ్మపేట, ఆగస్టు 13 ప్రభాతవార్త:*



మధ్యాహ్నభోజన కార్మికులకు పెండింగ్ బిల్లులు చెల్లించాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పిట్టల అర్జున్ డిమాండ్ చేశారు. మంగళవారం మండలం లోని మందలపల్లి సిఐటియు కార్యాలయంలో జరిగిన సమావేశంలో అర్జున్ మాట్లాడుతూ మధ్యాహ్న భోజన పథకాన్ని హరే రామ హరే కృష్ణ ఫౌండేషన్‌కు కట్టపెట్టే ప్రయత్నాలను రాష్ట్ర ప్రభుత్వం విరమించు కోవాలన్నారు. గత 24ఏళ్ళుగా ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు వండి పెడు తున్నాని ఎన్ని కష్టాలు, ఇబ్బందులు పడుతున్నా వారి సమస్యలు పరిష్కారం కావడం లేదన్నారు. ప్రస్తుతం వండి పెడుతున్న కార్మికులను పక్కన పెట్టి స్వచ్ఛంద సంస్థలకు ఇవ్వడం అంటే పొమ్మన కుండ పొగ పెట్టడమేనని అన్నారు. ఈ కార్యక్రమంలో ఈశ్వరమ్మ, జ్యోతి, జయ, కృష్ణవేణి, సత్యవతి, సుజాత, వెంకటమ్మ, బుల్లెమ్మ, వీరమ్మ పాల్గొన్నారు.

## సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలి

### -టీఎస్ యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.కృష్ణ

*భద్రాచలంక్రైం, ప్రభాతవార్త ::*



పట్టణంలో యూటీఫ్ సభ్యత్వ నమోదు కార్యక్రమం సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు టి.రమ అధ్యక్షతన బాలికోన్నత పాఠశాల భద్రాచలం నందు ఉపాధ్యాయులను ఉద్దేశించి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.కృష్ణ మాట్లాడుతూ ... సీపీఎస్ రద్దు చేయాలని, రాష్ట్ర ప్రభుత్వం బకాయిపడిన ఐదు వాయిదాల డీఏ సాధించుకోవాలని, ఆమోదయోగ్యమైన ఫిట్మెంట్‌తో 01.07.2023 నుంచి తెలంగాణ రెండవ పీఆర్సీ అమలు చేయించుకోవాలని, ట్రెజరీ ఆమోదం పొంది ఆర్థిక శాఖ వద్ద మూలుగుతున్న బిల్లులన్నింటిని క్లియర్ చేయించుకోవాలని, డీఈవో, డిప్యూటీ ఈవో ఎంఈవో డైట్ బీఈడీ కాలేజీ లెక్చరర్ ప్రమోషన్లు, జూనియర్ లెక్చరర్‌లో 40 శాతం ప్రమోషన్ కోట పునరుద్ధరించాలని పలు సమస్యలపై ఉద్యోగులందరూ కలిసి టీఎస్‌యూటీఎఫ్ నాయకత్వంలో ఐక్యంగా పోరాటం చేసి సాధించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఎస్.విజయ్‌కుమార్, మండల అధ్యక్షుడు ఎం.రమేష్‌చంద్, ఉపాధ్యక్షుడు ఎస్.ఆశాలత, మండల కార్యదర్శి కే.పుష్పలత, పాఠశాల ఉపాధ్యాయునీలు పాల్గొన్నారు.

## సీఆర్‌పీఎఫ్ 151 బెటాలియన్ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ

*చర్ల, ప్రభాతవార్త :*

గురువారం జరిగే స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని సీఆర్‌పీఎఫ్ 151 బెటాలియన్ (కలివేరు) క్యాంపు ఆధ్వర్యంలో మంగళవారం భారీ ర్యాలీ నిర్వహించారు. కలివేరు గ్రామం నుంచి ప్రారంభమైన ర్యాలీ తెగడ గంపెనగూడెం రైసుపేట మీదుగా చర్లకు చేరుకుని మండల కేంద్రంలోని అన్ని వీధుల్లో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా నినాదాలు చేశారు. ర్యాలీలో సీఆర్‌పీఎఫ్ అధికారులు, సిబ్బంది, యువత, కలివేరు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.






## తుమ్మలపై అసత్య ఆరోపణలు సరికాదు

*దమ్మపేట, ఆగస్టు 13 ప్రభాతవార్త:*



రాష్ట్ర వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుపై అసత్య ఆరోపణలు చేయడం సరికాదని మండలానికి చెందిన తుమ్మల అభిమానులు హితవు పలికారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా అభివృద్ధే లక్ష్యంగా తన పని తాను చేసుకుంటూ పోతున్న తుమ్మలపైన కొందరు చేస్తున్న రాజకీయ అసత్య ఆరోపణలను ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. గత 40 ఏళ్ళ రాజకీయ జీవితంలో అవినీతి మచ్చలేని నాయకుడిని చూసి జిల్లా ప్రజలు గర్వ పడుతున్నారని అన్నారు. జిల్లా రైతాంగానికి ఉపయోగ పడే గోదావరి జలాలను రైతాంగానికి అందించి రైతుల కళ్ళల్లో ఆనందం చూడాలని పనిచేస్తూ ఉంటే మీ స్వార్థ రాజకీయాల కోసం అసత్య ఆరోపణలు చేయడం సరికాదన్నారు.

## రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ

*అశ్వారావుపేట రూరల్, ఆగస్టు 13 ప్రభాతవార్త:*



మాజీ కేంద్ర మంత్రి, రాజ్యసభ సభ్యురాలు రేణుక చౌదరి పుట్టిన రోజు సందర్భంగా మండల కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో ప్రభుత్వ వైద్యశాలలోని రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. మంగళవారం కాంగ్రెస్ నాయకులు రేణుకా చౌదరి జన్మదినంను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మొగళ్ళపు చెన్నకేశవరావు, జేష్ట సత్య నారాయణ చౌదరిలు మాట్లాడుతూ ఉమ్మడి ఖమ్మం జిల్లాలో రేణుకా ఎంతో అభివృద్ధి చేశారని అందులో ఆమె పాత్ర మరువలేనిదని ప్రశంసి ంచారు. ఈ కార్యక్రమంలో ఎస్‌కె పాషా, బాలయ్య, సత్య నారాయణ, సురేష్, అనిల్, మోహన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## తపాలా సేవలను సద్వినియోగం చేసుకోండి

*అశ్వారావుపేట రూరల్, ఆగస్టు 13 ప్రభాతవార్త:*

తపాలా సేవలను మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఖమ్మం డివిజనల్ పోస్టల్ సూపరింటెండెంట్ వీరభద్రస్వామి పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని నారంవారిగూడెం తపాలా కార్యాలయంలో డిసిడిపి కార్యక్రమంలో భాగంగా తపాలా శాఖ ద్వారా అందిస్తున్న ఇన్సూరెన్స్, బ్యాంకింగ్ సేవల గురించి వివరించారు. గ్రామీణ చిన్న మొత్తాల పొదుపు, సేవింగ్ అకౌంట్, పిపిఎఫ్, టిడి, రికరింగ్, గ్రామీణ తపాలా జీవిత భీమాల గురించి తెలిపారు. తక్కువ ప్రీమియంతో అధిక బోనస్ పొందవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోస్టల్ ఇన్‌స్పెక్టర్ రమేష్ నాయక్, శేఖకుమార్, ఐఓ వెంకటేశ్వర్లు, సెర్ప్ సిసి అపర్ణ, గ్రామ దీపిక రేవతి, కృష్ణకుమారి, బిపిఎం దూర్వాసనరావు, ఎబిపిఎం రామారావు, అంగన్‌వాడీ టీచర్ తదితరులు పాల్గొన్నారు.



# రాష్ట్ర రైతాంగ పండుగను జయప్రదం చేయండి



వ్యవసాయ శాఖమాత్యులు తుమ్మల నాగేశ్వరరావు



**వైరా, ఆగస్ట్13,ప్రభాతవార్త:** ఖమ్మం జిల్లా వైరాలో తెలంగాణ రాష్ట్ర రైతాంగ పండుగను నిర్వహిస్తున్నామని రాష్ట్ర వ్యవసాయ సహకార శాఖామంత్రి తుమ్మల నాగేశ్వరరావు వెల్లడించారు. కేవలం ఉమ్మడి ఖమ్మం జిల్లా రైతాంగానికి పరిమితం కాదని తెలంగాణ రాష్ట్ర రైతాంగ పండుగని ఆయన పేర్కొన్నారు. వైరాలో ఈనెల15న సిఎం రేవంత్‌రెడ్డి పాలొనగన రైతు బహిరంగ సదస్సు సభ స్థలంలోజరుగుతున్న ఏర్పాట్లను వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్‌నాయక్, రాష్ట్ర గిడ్డంగుల హస్తకళ అభివృద్ధి సంస్థల చైర్మన్‌లు రాయల నాగేశ్వరరావు, నాయుడు సత్యనారాయణ, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ కలిసి మంగళవారం సాయంత్రం పరిశీలించారు. అనంతరం ఎమ్మెల్యే రాందాస్‌నాయక్ అధ్యక్షతన జరిగిన విలేకరుల సమావేశంలో తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడారు. 2007 ప్రాంతంలో అప్పటి సిఎం రాజశేఖర్‌రెడ్డి ఒత్తిడి మేరకు యుపిఏ చైర్‌పర్సన్ సోనియాగాంధి నేతృత్వంలో నాటి ప్రధానమంత్రి మన్మోహన్‌సింగ్ ప్రభుత్వం దేశవ్యాప్తంగా రూ.72000కోట్లు రూపాయల రైతు రుణాలు రద్దు చేసిందని పేర్కొన్నారు. కాంగ్రెస్ లోక్‌సభ పక్షనేత రాహుల్‌గాంధి వరంగల్‌లో ప్రకటించిన డిక్లరేషన్ ప్రకారం ప్రస్తుతం మళ్లీ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో ఇందిరమ్మ రాజ్యం ప్రజా ప్రభుత్వం ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫిని రూ.31వేల కోట్లు రుణం రద్దు చేసిందని, ఒక సువర్ణ అక్షరం అని తెలిపారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం 2014 ఎన్నికల్లో హామీ మేరకు లక్షలోపు రుణాన్ని నాలుగు విడతలుగా అమలు చేసిందని, ఆ నిధులు రైతును వడ్డీ రుణాలకు సరిపోలేదని విమర్శించారు. 2018లో మళ్లీ లక్ష రుణమాఫీ చేస్తానని హామీ ఇచ్చిన బిఆర్ఎస్ ఎన్నికల చివరి సంవత్సరం రైతు వ్యతిరేకతను ఊహించి హైదరాబాద్‌లో ఓఆర్ఆర్‌ను తాకట్టు పెట్టి అరకొరగా రుణమాఫి చేసిందని ఆరోపించారు. ఈ నెల15న వైరాలో రూ.2లక్షల రుణమాఫి చెక్కులను సిఎం రేవత్‌రెడ్డి అందజేస్తారని వివరించారు. అందుకు అవసరమైన నిధులను రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క సమకూర్చడం కోసం హైదరాబాద్‌లో ఉన్నారని తెలిపారు. గతంలో రూ.8000కోట్ల రూపాయలు ఖర్చు చేసినప్పటికి సీతారామ ప్రాజెక్టు నుంచి చుక్కనీరు కూడా ఇవ్వలేదని ఆరోపించారు. గోదావరి జలాలే కాకుండా రాష్ట్రంలో అన్ని ప్రాజెక్టులు నీటిని అందించే అర్హత తమ ప్రభుత్వానికి ఉందని పేర్కొన్నారు. తనకు పదవి టికెట్ అధికారం కోసం ఏనాడు తాపత్రయం పడలేదని సాగునీటిని అందించి తన జీవితాన్ని పరిపూర్ణం చేసుకునేందుకే తనకి ఇచ్చిన అవకాశం సద్వినియోగం చేస్తున్నానని స్పష్టం చేశారు. వైరాలోజరిగే భారీ బహిరంగ సదస్సును జయప్రదం చేయాలని కోరారు. అనంతరం వైరా రిజర్వాయర్‌ను ఆయన సందర్శించి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మార్క్‌ఫెడ్ మాజీ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్, రాష్ట్ర పిసిసి కార్యదర్శి కట్ల రంగారావు, రాష్ట్ర కిసాన్ మోర్చా నాయకులు నల్లమల వెంకటేశ్వరరావు, వైరా మున్సిపాల్ చైర్మన్ సూతకాని జైపాల్,జిల్లా మహిళా అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, కాంగ్రెస్‌నాయకులు ఫనితి సైదులు, సూరంపల్లి రామారావు, కట్ల సంతోష్, వడ్డే నారాయణ, దాసరి దానియేలు పాల్గొన్నారు.

# వైరాలో ఘనంగా రాజ్యసభ సభ్యురాలు రేణుకాచౌదరి జన్మదిన వేడుకలు

**వైరా, ఆగస్ట్13,ప్రభాతవార్త:** వైరాలో మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు టిపిసిసి కార్యదర్శి కట్ల రంగారావు ఆధ్వర్యంలో రాజ్యసభ సభ్యురాలు రేణుకాచౌదరి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ జన్మదిన వేడుకలకు వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్‌నాయక్ ముఖ్య అతిధిగా పాల్గొని జన్మదిన కేక్‌ను కట్ చేసి కార్యకర్తలకు మిఠాయిలు పంచారు. అనంతరం ఎమ్మెల్యే మాలోతు రాందాస్‌నాయక్ మాట్లాడుతూ రేణుకాచౌదరి భవిష్యత్తులో మరెన్నో పదవులు అనుభవించాలని, వారి నాయకత్వంలో ఖమ్మం జిల్లా ఎంతో అభివృద్ధి చెందాలని వారు ఆయురారోగ్య ఐశ్వర్యాలతో ఉండాలని ఆయన పేర్కొన్నారు. ఈ జన్మదిన వేడుకల్లో రాష్ట్ర హస్తకళల అభివృద్ధి సంస్థ కార్పొరేషన్ చైర్మన్ నాయుడు సత్యనారాయణ, రాష్ట్ర మాజీ మార్క్‌పెడ్ చైర్మన్ బొర్రా రాజశేఖర్, వైరా మున్సిపాల్ చైర్మన్ సూతకాని జైపాల్, మండల పార్టీ అధ్యక్షులు శీలం వెంకటనర్సిరెడినడ, వైరా పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఏదునూరి సీతారాములు, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పొదిల హరినాథ్, దాసరి దానియేలు, దొడ్డా పుల్లయ్య, మచ్చా బుజ్జి, బిడికె.రత్నం, మిట్టపల్లి నాగేశ్వరరావు, కట్ల సంతోష్, కోసూరి శ్రీనివాస్, దార్న రాజశేఖర్, బొళ్ళ గంగారావు, ఫణిది సైదులు, ఫణితి శ్రీను, కొప్పురావూరి శబరినాథ్, మల్లు రామకృష్ణ, రేచర్ల నాగేశ్వరరావు, వెంపటి రంగారావు, మట్టూరి



కృష్ణారావు, రేచర్ల రాముడు, గుత్తికొండ వీరబాబు, కర్నాటి హనుమంతరావు, సూర్యదేవర శ్రీధర్, నంద్రు నాగరాజు, గుడిపూడి సురేష్, పమ్మి అశోక్, సయ్యద్ అన్వర్‌పాషా, పుల్లంరాజు, కొల్లి రమేష్, మట్టూరి వెంకటేశ్వరరావు, చప్పిడి వెంకటేశ్వర్ల, పోటు మధు, కొమరనేని కిరణ్, వీరంశెట్టి సీతారాములు, గొల్లపూడి కృష్ణారావు, గరిడేపల్లి కిషోర్, షేక్ మోసిన్, షేక్ నజీర్, తెల్లగారపు సురేష్, బండ్ల కృష్ణ, పటాన్ సల్మాన్‌ఖాన్, వైరా మండల సోషల్ మీడియా కన్వీనర్ కంభంపాటి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## గోదావరి జలాలతోనే ఉమ్మడి జిల్లా అభివృద్ధి

**ప్రాజెక్టుపై మభ్యపెడుతున్న కాంగ్రెష్, బీఆర్ఎస్**

**నిర్లక్ష్యం చేసిన వారే ప్రాజెక్టుతో ప్రయోజనం చేశామంటున్నారు...**

**బ్యారేజీ నిర్మాణంతోనే సస్యశ్యామలం..**

**కారేపల్లి, ఆగస్టు 13, ప్రభాతవార్త :** రైతులు వాగులు, చెరువులు, చెక్ డ్యామ్‌లతో వ్యవసాయం చేయలేరని గోదావరి జలాలతోనే ఉమ్మడి జిల్లా అభివృద్ధి సాధ్యమని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు మంగళవారం పేర్కొన్నారు. కారేపల్లిలోని భాగం రామనర్సయ్య భవన్‌లో సీతారామ ప్రాజెక్టు నీళ్ళు కారేపల్లి, కామేపల్లి మండలాలకు ఇవ్వాలని డిమాండ్‌తో రైతు సదస్సు వజ్జా రామారావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సదస్సులో బొంతు రాంబాబు మాట్లాడుతూ.... సీతారామ ప్రాజెక్టు ప్రయోజనాలపై కాంగ్రెస్, బీఆర్ఎస్‌లు ఉమ్మడి జిల్లా ప్రజలను మభ్యపుచ్చుతున్నాయని విమర్శించారు. గోదావరిపై దుమ్ముగూడెం ప్రాజెక్టు సాధన కోసం 2003లో సీపీఐ (ఎం) నేత తమ్మినేని వీరభద్రం చేసిన మహాప్రస్థానం పాదయాత్ర 2004లో సీపీఐ (ఎం) శాసన సభ్యుల డిమాండ్‌తో కదిలిన ప్రభుత్వం 2005 డిసెంబర్ 31న అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ఇందిరాసాగర్, రాజీవ్ సాగర్ పేరుతో శంఖుస్థాపన చేశారన్నారు. ఆ ప్రాజెక్టు పైప్ లైన్‌తో నిలిచిందన్నారు. అధిక ప్రాంతాలు నీరందేలా ప్రణాళిక రూపొందించి 2016 డిసెంబర్‌లో రోళ్ళపాడు వద్ద అప్పటి సీఎం కేసీఆర్ శంఖుస్థాపన చేయటం జరిగిందన్నారు. అది 10ఏండ్లు సాగినా పనులు పూర్తి కాలేదన్నారు. గోదావరి నీటిని 67టీఎంసీ వినియోగం లక్ష్యంగా సీతారామ ప్రాజెక్టు రూపకల్పన జరిగింది. కానీ ఇప్పటి వరకు గోదావరి బోర్డు నుండి పూర్తి అనుమతులు ఇవ్వలేదన్నారు. గోదావరి నీటి వినియోగంపై ఆంధ్రప్రదేశ్ అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నారు. 16కిలో మీటర్ల ఫారెస్టు క్లియరెన్స్ ఇవ్వాల్సిందని, ఇవి ఏమి కాకుండా ప్రాజెక్టు పూర్తి చేశామని కాంగ్రెస్, బీఆర్ఎస్‌లు చెప్పుకుంటున్నాయన్నారు. దుమ్ముగూడెం వద్ద 18 క్యూసెక్ మీటరు నీటి ఎత్తిపోసే 6మోటార్ల ద్వారా నీరు అందించాల్సి ఉంటుందని,. ప్రస్తుతం వర్షాకాలం మాత్రమే నీరు అందించటం సాధ్యమన్నారు. పూర్తి స్థాయిలో ప్రాజెక్టు కోసం బ్యారేజీ నిర్మించి 66అడుగులు నీటి నిల్వ చేయాల్సి ఉంటుందన్నారు. కారేపల్లి మండలానికి సీతారామ ప్రాజెక్టు నీళ్ళు రావాలంటే చీమలపాడు ప్రాంతంలో ఎత్తిపోతల ఏర్పాటు చేసి అక్కడి నుండి గాదెపాడు చెరువు ద్వారా బయ్యారం చెరువుకు కలపాల్సి ఉంటుందన్నారు. ఉమ్మడి జిల్లా సస్యశ్యామలం కోసం రైతు సంఘం ఆధ్వర్యంలో పెద్దఎత్తున ఉద్యమిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దుగ్గి కృష్ణ, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కొండబోయిన నాగేశ్వరరావు, సీపీఐ (ఎం) మండల కార్యదర్శి కే నరేంద్ర, రైతు సంఘం మండల అధ్యక్షులు ముండ్ల ఏకాంబరం, నాయకులు తలారి దేవప్రకాష్, దాసరి మల్లయ్య, పండగ కొండయ్య, ముక్కా సీతారాములు, చల్లా రమేష్, భూక్యా రమేష్, మల్లమ్మ పాల్గొన్నారు.







## 15వ తేదీన జరగనున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి భారీ రైతు బహిరంగ సభను విజయవంతం చేయండి



మాజీ జెడ్పిటిసి బొర్రా ఉమాదేవి, శీలం వెంకటనర్సిరెడ్డి

**వైరా, ఆగస్ట్13,ప్రభాతవార్త:** వైరా మండల మాజీ జెడ్పిటిసి బొర్రా ఉమాదేవి వినూత్న ప్రచారానికి శ్రీకారం చుట్టారు. ఈ నెల15వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రైతులకు రెండు లక్షల రుణమాఫీ, సీతారామ ప్రాజెక్టు ద్వారా రాజీవ్‌సాగర్, లింక్ కెనాల్ నుండి వైరా రిజర్వాయర్‌కు గోదావరి జలాలను అనుసంధానం చేయడం, రాష్ట్ర చరిత్రలోనే వైరా మండల కేంద్రంలోని న్యూలిటిల్ ఫ్లవర్ పాఠశాల సమీపంలో ఉన్న మైదానంలో సుమారు లక్ష మంది రైతులతో జరగనున్న భారీ బహిరంగ సభను విజయవంతం చేయాల్సిందిగా వైరా మండల పరిధిలోని సిరిపురం గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ మహిళా రైతులను రైతు కూలీలను కలిసి ముఖ్యమంత్రి రేవత్‌రెడ్డి రైతు భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలినసందిగా కోరుతున్నారు. వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్‌నాయక్ అధ్యక్షతన జరగనున్న ఈ భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని డిప్యూటీ సిఎం మల్లు భట్టివిక్రమార్క, రెవెన్యూ శాఖమంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, వ్యవసాయ శాఖమంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఖమ్మం ఎంపి రామసహాయం రఘురామిరెడ్డి, రాజ్యసభ సభ్యురాలు రేణుకాచౌదరి, వివిధ నియోజకవర్గాల ఎమ్మెల్యేలు, వివిధ శాఖల మంత్రులు హాజరవుతారని, ఈ బహిరంగ సభను విజయవంతం చేయాల్సిందిగా ఆమ కోరారు. ఈ కార్యక్రమంలో వైరా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శీలం వెంకటనర్సిరెడినడ, మాజీ జెడ్పిటిసి నంబూరు కనకదుర్గ, సిరిపురం గ్రామ మాజీ సరనపంచ్ మట్టూరి ప్రసూనాంబ, వైరా మున్సిపాల్ కౌన్సిలర్లు ఫణితి ఉషారాణి, గుగులోతు లక్ష్మీబాయి, పోటు శ్రీదేవి, తుమ్మల విజయకుమారి, సింగు భవాని, నాయకులు మచ్చా బుజ్జి, మోరంపూడి బాబు, దొడ్డా పుల్లయ్య, మట్టూరి కృష్ణారావు, మట్టూరి నాగేశ్వరరావు, సాదినేని నాగేశ్వరరావు, నారపోగు నాగరాజు, చప్పిడి వెంకటేశ్వర్లు, పఠాన్‌జాని, గద్దె మల్లికార్జునరావు, కృష్ణ, కూరాకుల నాగమణి, లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల్లో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి

**బడ్జెట్‌లో విద్యా, వైద్యానికి నిధులు పెంచాలి**

**ఐద్వా జిల్లా ఉపాధ్యక్షురాలు మెరుగు రమణ**

**వైరా, ఆగస్ట్13,ప్రభాతవార్త:** ఎన్నికల్లో మహిళలకు ఇచ్చిన హామీలు అన్నింటిని వెంటనే అమలు చేయాలని, కేంద్ర, రాష్ట్ర బడ్జెట్‌లో విద్యా, వైద్యానికి అధికంగా నిధులు పెంచాలని ఐద్వా జిల్లా ఉపాధ్యక్షురాలు మెరుగు రమణ డిమాండ్ చేశారు. అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం(ఐద్వా), వైరా పట్టణ కమిటీ సమావేశం అధ్యక్షురాలు మచ్చా మణి అధ్యక్షతన స్థానిక బోడేపూడి వెంకటేశ్వరరావు భవనంలో జరిగింది. ఈ సందర్భంగా మెరుగు రమణ మాట్లాడుతూ 100 రోజుల్లో ఆరు గ్యారంటీలను అమలు చేస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చి 8 నెలలు అవుతున్నా నేటికి ఇచ్చిన హామీలను అమలు చేయలేదని విమర్శించారు. మహిళలకు ప్రతి నెలా రూ.2500ల పథకాన్ని వెంటనే ప్రారంభించాలని మహిళలకు తులం బంగారం, నూతన రేషన్‌కార్డులు, నూతన పెన్షన్‌లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. సీజనల్ వ్యాధులతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, ప్రభుత్వ హాస్పిటల్లఓ డాక్టర్లు, అన్ని రకాల మందులు అందుబాటులో ఉంచాలని కోరారు. మహిళలపై దాడులు రోజురోజుకు పెరుగుతున్నాయని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మహిళలపై జరుగుతున్న దాడులను అరికట్టాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం మహిళల 33% రిజర్వేషన్ బిల్లును వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఐద్వా వైరా పట్టణ కార్యదర్శి గుడిమెట్ల రజిత, చావా కళావతి, బత్తుల ప్రమీల, భూక్యా విజయ, తాటి కృష్ణకుమారి, బందెల అమృతమ్మ తదితరులు పాల్గొన్నారు.



## పార్టీలో కష్టపడ్డ వారికే భవిష్యత్తు

### ఆగస్టు 15 సీఎం సభకు వేలాదిగా తరలి రండి

### సీఎం సభకు వెయ్యి ట్రాక్టర్లతో ర్యాలీ

### పార్టీ కార్యకర్తల సమావేశంలో డా. మట్టా

సత్తుపల్లి, ఆగష్టు 13, (ప్రభాతవార్త):



కాంగ్రెస్ పార్టీలో కష్టపడి పనిచేసే ప్రతి కార్యకర్తకు భవిష్యత్ ఉంటుందని రానున్న స్థానిక సంస్థ ఎన్నికల్లో అలాంటి వ్యక్తులకు టికెట్ ఇవ్వడానికి పార్టీ వెనుకాడేదే లేదని రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డా. మట్టా దయానంద్ విజయ్ కుమార్ అన్నారు. సత్తుపల్లిలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పట్టణ, మండల స్థాయి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తల సమావేశం మంగళవారం సొసైటీ ఉపాధ్యక్షులు గాదె చెన్నకేశవరరావు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో డా. మట్టా మాట్లాడుతూ ఉమ్మడి ఖమ్మం జిల్లా రైతాంగానికి సీతారామ ప్రాజెక్టు ద్వారా గోదావరి జలాలను అందించాలనే సంకల్పంతో నిర్మించిన ఈ ప్రాజెక్టును ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ఆగస్టు 15వ తేదీన ములకలపల్లి మండలం, పూసుగూడెం వద్ద పంప్ హౌస్‌ను లాంఛనంగా ప్రారంభించి గోదావరి జలాలను విడుదల చేయనున్నారు. అనంతరం వైరాలో ఏర్పాటు చేసే బహిరంగ సభకు సత్తుపల్లి నియోజకవర్గం నుండి పెద్ద ఎత్తున తరలి రావాలని నియోజకవర్గ వ్యాప్తంగా డా. మట్టా దయానంద్ జన సమీకరణలో నిమగ్నమయ్యారు. సిఎం రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తరువాత తొలిసారి ఖమ్మం జిల్లాకు విచ్చేస్తున్న సందర్భంగా సత్తుపల్లి నియోజకవర్గం నుండి ప్రతి మండలం నుండి 300 ట్రాక్టర్లు చొప్పున 1000 ట్రాక్టర్లతో రైతాంగం ర్యాలీతో పెద్ద ఎత్తున ఈ సభకు తరలి వెళ్లేందుకు సన్నాహాలు చేస్తున్నారు. సత్తుపల్లి, వేంసూరు దూరం కావడం మూలంగా తల్లాడ, కల్లూరు, పెనుబల్లి మండలాల నుండి ఈ ట్రాక్టర్లతో మిగతా మండలాల నుండి ద్విచక్రవాహనాలతో, కార్లతో తరలి రావాలని కార్యకర్తలను, రైతులను, నాయకులను డా. మట్టా దయానంద్ కోరారు.

#### మాజీ ఎమ్మెల్యేకి సవాల్ విసిరిన డా. మట్టా

సత్తుపల్లి పట్టణంలో పలు ప్రభుత్వ వసతి గృహాలు మరియు ప్రభుత్వ హాస్పిటల్స్ తదితరు కార్యాలయాల్లో ప్రభుత్వ పథకాలు ఏ విధంగా అందుతున్నాయనే విధంగా పరిశీలించడానికి వెళ్లినందుకు తనపై మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ద్వారా చేసిన దుష్ప్రచారాలపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తాను హాస్టల్‌లో తనిఖీ చేసిన అనంతరం నేడు పిల్లలకు సక్రమంగా భోజనం మరియు ఇతర రకాల సదుపాయాలను కల్పిస్తున్నారని ఎమ్మెల్యేగా ఐదేళ్ల చేసి ఒక హాస్టల్‌ను విజిట్ చేసిన పాపాన పోలేదని, తాను ప్రభుత్వానికి,, ప్రజలకు అనుసంధానంగా ప్రజల ఎమ్మెల్యేగా కొనసాగుతున్నామని ఇందులో ఎలాంటి అవినీతి అక్రమాలకు పాల్పడటం లేదని ఆయన అన్నారు. ఆ విధంగా చూసుకుంటే సత్తుపల్లి పట్టణంలో, మండలంలో ప్రతి పనిలో అవినీతి, అక్రమాలు చోటు చేసుకున్నాయని నిరూపించడానికి సిద్ధంగా ఉన్నామని, ఆయన సిద్ధమేనా అని సవాల్ విసిరారు. వీటి వల్ల అధికారులు బలై పోతారనే ఉద్దేశంతోనే తాము ఉపేక్షించామని ఈసందర్భంగా ఆయన అన్నారు. అసెంబ్లీలో ఎమ్మెల్యే డా. రాఘమయి ఉన్నప్పటికీ ఈ నియోజకవర్గంలో ప్రజలు ఇబ్బందులకు గురవకుండా ఉండేందుకు తాను ప్రజల మధ్యే ఉంటూ నియోకవర్గ అభివృద్ధికి పాటు పడుతూ కార్యకర్తలకు అండగా ఉంటూ పారదర్శక పాలన అందిస్తున్నామని ఈసందర్భంగా డా. మట్టా దయానంద్ అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు శివ వేణు, ఏఎంసి చైర్మన్ దోమ ఆనంద్, మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ తోట సుజలారాణి, బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు నారాయణవరపు శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు భీమిరెడ్డి సుబ్బారెడ్డి,ఆర్.సుబ్బారావు, పింగళి శామ్యుల్, గోలి శ్రీనివాసరెడ్డి, ఉడతనేని అప్పారావు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## అనారోగ్యంతో వివాహిత మృతి

పెనుబల్లి, ఆగష్టు 13, ప్రభాతవార్త

పెనుబల్లి మండలం లంకపల్లి గ్రామానికి చెందిన ఓ వివాహిత స్త్రీ మంగళవారం ఉదయం మృతిచెందింది. గ్రామానికి చెందిన రాయల లక్ష్మి (35) గత వారం రోజులుగా జ్వరంతో బాధపడుతు తీవ్రం అనారోగ్యానికి గురికావడంతో సోమవారం సాయంత్రం ఖమ్మం ఆసుపత్రికి తరలించగా ఆరోగ్యం క్షీణించి లక్ష్మి మృతిచెందింది. దీంతో మృతురాలి బంధువులు ఆర్ఎంపి వైద్యుడు నిర్లక్ష్యంగా వైద్యం అందించారని, మోతాదుకు మించిన ఇంజెక్షన్లు ఇచ్చారని ఆరోపిస్తూ గ్రామంలో ఆందోళనకు దిగారు. స్థానిక పెద్ద మనుషులు సర్ది చెప్పడంతో ఆందోళన కార్యక్రమం విరమించారు. మృతురాలికి భర్త, ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఆర్ఎంపి వైద్యుని నిర్లక్ష్యం మూలంగానే మృతిచెందినట్లు బంధువులు, భర్త తెలిపారు.

## వైనాడ్ మృతుల కుటుంబాలకు విరాళాలు సేకరిస్తున్న సీపీఐ

### విరాళాలు అందించిన డా. మట్టా, కాంగ్రెస్ నాయకులు

సత్తుపల్లి, ఆగష్టు 13, (ప్రభాతవార్త):

ఇటీవల భారీ వర్షాల ప్రభావం మూలంగా కేరళ రాష్ట్రంలోని వైనాడ్ ప్రాంతంలో కొండ చర్యలు విరిగిపడి వందలాది మంది అమాయక ప్రజలు



మృత్యువాతపడిన సంఘటన దృష్ట్యా అట్టి బాధిత కుటుంబాలకు చేయూతనందించేందుకు సిపిఐ నాయకుల బృందం విరాళాల సేకరణ చేపట్టింది. దీనిలో భాగంగా సత్తుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సిపిఐ జిల్లా నాయకులు దండు ఆదినారాయణ, మండల పార్టీ కార్యదర్శి యోబు ఆధ్వర్యంలో మంగళవారం విరాళాల కార్యక్రమానికి రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డా. మట్టా దయానంద్ విజయ్ కుమార్ విరాళం అందజేశారు. ఆయనతో పాటు ఏఎంసి చైర్మన్ దోమ ఆనంద్, సొసైటీ ఉపాధ్యక్షుడు గాదె చెన్నారావు, మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ తోట సుజలారాణి,మండల పార్టీ అధ్యక్షుడు శివ వేణు, కాంగ్రెస్ నాయకులు పింగళి శామ్యూల్, గోలి శ్రీనివాసరెడ్డి, కౌన్సిలర్ కంటె నాగలక్ష్మీ, జక్కుల ప్రభాకర్, భీమిరెడ్డి సుబ్బారెడ్డి, తదితర పార్టీ నాయకులు విరాళాలు అందించారు.

## తమ్మిలేరు బ్రిడ్జిపై ధర్నా చేసిన బీజేపీ నాయకులు

సత్తుపల్లి, ఆగష్టు 13, (ప్రభాతవార్త):

సత్తుపల్లి టూ రాజమండ్రి వైపుకు వెళ్లే ప్రధాన జాతీయ రహదారిపై ఉన్న తమ్మిలేరు బ్రిడ్జిపై ఇటీవల కురిసిన భారీ వర్షాలకు దెబ్బతినడంతో వాహన రాక పోకలకు చాలా ఇబ్బందిగా ఉందని, ఇట్టి బ్రిడ్జిని వెంటనే మరమ్మతులు చేయాలని బీజేపీ పార్టీ నాయకులు మంగళారం ఆందోళన చేపట్టారు. సత్తుపల్లి పట్టణ శివారులోని జేవీఆర్ పార్కు సమీపంలో పూర్వం నిర్మించిన ఈ తమ్మిలేరువాగుపై నిర్మించిన ఈ బ్రిడ్జి దెబ్బతినడం వల్ల వాహనదారులు భయం గుప్పెట్లో ర హదారులు కొనసాగిస్తున్నారని, ఈ బ్రిడ్జి స్థానంలో కొత్త బ్రిడ్జిని ఏర్పాటు చేయాలని బ్రిడ్జి వద్ద బీజేపీ మండల, పట్టణ అధ్యక్షులు పాలకొల్లు శ్రీనివాస్, ఆచంట నాగస్వామిల ఆధ్వర్యంలో మంగళవారం బ్రిడ్జి వద్ద ధర్నా, రాస్తారోకో నిర్వహించారు. అదే విధంగా ఇదే ఊరి బయట ఉన్న ఫ్లైఓవర్ బ్రిడ్జిపై కూడా పెచ్చులు ఊడి బ్రిడ్జి దెబ్బతిందని, దీంతో పాటు సింగరేణి జేవీఆర్ఓసీ వద్ద, ఎన్టీఆర్ కెనాల్ వద్ద నిర్మించిన బ్రిడ్జి కూడా దెబ్బతిందని, ఈ దెబ్బతిన్న బ్రిడ్జిలన్నీ ప్రధాన రహదారిపై ఉండటం వల్ల వాహనదారులు రాక పోకలకు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని,వెంటనే జిల్లా మంత్రులు, స్థానిక ఎమ్మెల్యే జోక్యం చేసుకొని అధికారులచే మరమ్మతుల పనులు చేయించాలని ఈ సందర్భంగా బీజేపీ నాయకులు శ్రీనివాస్, నాగస్వామిలు కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు సిహెచ్.వసంతరావు, శివ యాదవ్, విజయ్, శేషగిరిరావు, నర్సింహామూర్తి, నాగరాజు పాల్గొన్నారు.



## విద్యార్థులకు నోట్ పుస్తకాలు అందజేత

తల్లాడ, ఆగష్టు 13, ప్రభాతవార్త

తల్లాడ లయన్స్ క్లబ్ అధ్యక్షులు బెల్లంకొండ ఆంజనేయులు ఆధ్వర్యంలో దగ్గుల ప్రభాకర్‌రెడ్డి ఆర్థిక సహాయంతో మండల కేంద్రమైన తల్లాడ పిఎస్ స్కూల్‌లో 1 నుండి 5వ తరగతుల విద్యార్థినీ విద్యార్థులకు మంగళవారం నోట్ పుస్తకాలు వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ కటికి వెంకటేశ్వరరావు, ట్రెజరర్ శీలం వెంకటరెడ్డి, మాజీ అధ్యక్షులు వేమిరెడ్డి వెంకట నారాయణరెడ్డి, తోట మురళీ, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




## ఎమ్మెల్యేని కలిసిన బ్రేక్ ఇన్స్‌పెక్టర్

సత్తుపల్లి, ఆగష్టు 13, (ప్రభాతవార్త):

సత్తుపల్లి మోటార్ వెహికిల్ ఇన్స్‌పెక్టర్‌గా ఇటీవల ఇంచార్జి బాధ్యతలు



స్వీకరించిన జొన్నలగడ్డ శ్రీనివాసరావు ఎమ్మెల్యే డా. మట్టా రాఘమయి దయానంద్‌ను, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డా. దయానంద్ విజయ్ కుమార్‌ను మంగళవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఇప్పటి వరకు ఇక్కడ పని చేసిన బ్రేక్ ఇన్స్‌పెక్టర్ యోగేశ్వరసింగ్ దీర్ఘకాలిక సెలవుపై వెళ్లడంతో ఖమ్మం బ్రేక్ ఇన్స్‌పెక్టర్‌గా పని చేస్తున్న జొన్నలగడ్డ శ్రీనివాసరావును సత్తుపల్లి ఇంచార్జి బ్రేక్ ఇన్స్‌పెక్టర్‌గా ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేయడంతో ఇటీవల ఆయన బాధ్యతలు స్వీకరించడం జరిగింది. మర్యాద పూర్వకంగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వారిని కలిసుకొని ఎమ్మెల్యే డా. రాఘమయి దయానంద్‌కు పుష్పగుచ్ఛం అందజేశారు.

## బదిలీపై వెళ్ళిన తల్లాడ పీహెచ్‌సి సిబ్బందికి ఘన సన్మానం

తల్లాడ, ఆగష్టు 13, ప్రభాతవార్త

తల్లాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో విధులు నిర్వర్తించి వివిధ ప్రాంతాలకు బదిలీపై వెళ్ళిన సిబ్బందిని మంగళవారం తల్లాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ రత్న మనోహర్ ఆధ్వర్యంలో ఘనంగా



సన్మానించారు. బదిలీపై వెళ్ళిన వసంత కుమారి, సుజాత, పద్మావతి, శారద, జయకుమారి, ఝాన్సీ, రత్తయ్య, సోమ్లా నాయక్ తదితరుల సేవలను గుర్తు చేస్తూ శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వైద్యులు రత్న మనోహర్ మాట్లాడుతూ ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి బదిలీ అనేది తప్పనిసరి అని, కానీ వారు పనిచేసిన సమయంలో తమ తోటి సిబ్బందితో, ప్రజలతో కలిసిమెలిసి పనిచేసినప్పుడే వారి సేవలకు గుర్తింపు ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారితో పాటు డాక్టర్ అల్తాఫ్, డాక్టర్ శ్రీకాంత్, మహేష్, గోపి, శిరీష, శ్రీను, సీహెచ్.ఓ భాస్కర్, సూపర్‌వైజర్లు పెద్ద పుల్లయ్య, కమల, భద్రమ్మ, ఝాన్సీలక్ష్మి, ఎంఎల్‌హెచ్‌పిలు, ఎఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొని సిబ్బందిని ఘనంగా సత్కరించారు.



# వైరాలో జరిగే సిఎం సభను జయప్రదం చేయండి

### మండల కాంగ్రెస్ నేతలు పిలుపు

*నేలకొండపల్లి, ఆగస్టు 13 ప్రభాతవార్త:*

ఈ నెల 15వ తేదీన వైరాలో జరుగు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బహిరంగసభకు అధిక సంఖ్యలో కాంగ్రెస్ శ్రేణులు తరలివచ్చి జయప్రదం చేయాలని నేలకొండపల్లి మండల కాంగ్రెస్ నాయకులు నెల్లూరి భద్రయ్య, బొడ్డు బొందయ్య, మామిడి వెంకన్న, వెన్నపూసల సీతారాములు, రాయపూడి నవీన్, వంగవేటి నాగేశ్వరరావు, మైసా శంకర్, జెర్రిపోతుల సత్యనారాయణ, బచ్చలకూరి నాగరాజు, ఆరెకట్ల గురవయ్య పిలుపు నిచ్చారు. మంగళవారం నేలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ కార్యాయం నందు కాంగ్రెస్ పార్టీ ముఖ్యకార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ వేరాలో జరిగే బహిరంగసభలో రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, పలువురు మంత్రులు, ఎంపిలు, ఎమ్మెల్యేలు, పార్టీ ముఖ్య నాయకులు పాల్గొంటారని వారు చెప్పారు. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి నాయకత్వంలో పాలేరు నియోజకవర్గం నుంచి భారీ ఎత్తున కాంగ్రెస్ శ్రేణులతో పాటు జనసమీకరణ చేయనున్నట్లు వారు చెప్పారు. వైరాలోజరిగే బహిరంగసభకు నేలకొండపల్లి మండలం నుంచి అధిక సంఖ్యలో కాంగ్రెస్ శ్రేణులు, ప్రజలు తరలి వచ్చి విజయవంతం చేయాలని



వారు కోరారు. ఈ సమావేశంలో రామచంద్రాపురం పిఏసిఎస్ అధ్యక్షుడు గూడవల్లి రామబ్రహ్మం, నేలకొండపల్లి మండల కాంగ్రెస్ నాయకులు చింతనిప్పు సైదులు, రాయపూడి నారాయణరావు, జెర్రిపోతుల అంజనీ, కందిమళ్ళ హరిబాబు, ఈవూరి శ్రీనివాసరెడ్డి, కైలాసపు వెంకటేశ్వర్లు, మోర మల్లయ్య, గుడిబోయిన వెంకటేశ్వర్లు, మదార్‌సాహెబ్, కడియాల నరేష్, తేజావత్ రాధాకృష్ణ, అనంతు సత్యనారాయణ, అయితనబోయిన శ్రీనివాసరావు, రాంబాబు, పల్లెబోయిన లక్ష్మీనారాయణ, ఎం.రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్ఏఎస్ పరీక్షకు విద్యార్ధులను సిద్ధం చేయండి

### జిల్లా అకాడమిక్ మోనిటరింగ్ అధికారి కేశవపట్నం రవికుమార్ వెల్లడి

*నేలకొండపల్లి, ఆగస్టు 13 ప్రభాతవార్త:*

బోధన, మూల్యాంకనము లలో ఎన్ఏఎస్ పరీక్ష వ్రాయటానికి విద్యార్ధులను సిద్ధం చేయాలని జిల్లా అకాడమిక్ మోనిటరింగ్ అధికారి కేశవపట్నం రవికుమార్ వెల్లడించారు. మంగళవారం నేలకొండపల్లి లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల నందు జరుగుతున్న కూసుమంచి, నేలకొండపల్లి మండల గణిత పాఠశాల సహాయకుల కాంప్లెక్స్ సమావేశంను ఆయన సందర్శించారు. నేషనల్ అచివ్మెంట్ సర్వే ప్రాధాన్యతను, బోధనా, మూల్యాంకనములలో ఎన్ఎస్ పరీక్ష వ్రాయటానికి విద్యార్థులకు అవసరమైన సూచనలు ఆయన చేసారు. క్రమబద్ధమైన విధానంలో కాంప్లెక్స్ సెషన్స్ నిర్వహిస్తున్నందుకు రిసోర్స్ పర్సన్స్, పార్టిసిపేట్స్‌ను ఆయన అభినందించారు. స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చేపడుతున్న



అభివృద్ధి పనులైన కిచెన్ గార్డెన్, విద్యార్థులకు సిద్ధం చేస్తున్న రాగిజావ, మధ్యాహ్నం భోజనంను ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల నోడల్ అధికారి చలపతిరావు, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు రమేష్, కాంప్లెక్స్ రిసోర్స్ పర్సన్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# నేషనల్ హైవే రోడ్డుకు నేలకొండపల్లి వద్ద ఎంట్రీ, ఎగ్జిట్ ఏర్పాటు చేయాలి

**-మంత్రులు పొంగులేటి, జూపల్లి, ఎంపికి కాంగ్రెస్ నేతల వినతి**

**-మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి హామీ**

*నేలకొండపల్లి, ఆగస్టు 13 ప్రభాతవార్త:*

కోదాడ టూ ఖమ్మం నేషనల్ హైవే రోడ్డు పైకి వాహనదారులు వెళ్ళి వచ్చేందుకు నేలకొండపల్లి గ్రామం వద్ద ఎంట్రి, ఎగ్జిట్‌కు అనుసంధానంగా రోడ్డు ఏర్పాటు చేయాలని నేలకొండపల్లి మండలంకు చెందిన కాంగ్రెస్ నాయకుడు కొమ్మూరి నరేష్ ఆధ్వర్యంలో పలువురు నాయకులు రాష్ట్ర రెవెన్యూ,గృహనిర్మాణ, సమాచారశాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర పర్యాటక, ఎక్సైజ్‌శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, ఖమ్మం ఎంపి రామసహాయం రఘురామరెడ్డికి విజ్ఞప్తి చేసారు. ఈ మేరకు సోమవారం నేలకొండపల్లి పర్యటనకు వచ్చిన వారికి వినతిపత్రాలను అందచేసారు. పర్యాటకంగా అభివృద్ధి చెందుతున్న నేలకొండపల్లి గ్రామం నందు ఎన్నో ప్రాచీన దేవాలయాలు, దక్షిణ భారతదేశంలోనే అతి పెద్దదైన బౌద్ధస్థూపం, భద్రాచలం శ్రీసీతారామ చంద్ర స్వామి దేవాలయం నిర్మాత, ప్రముఖ వాగ్గేయకారుడు, పరమ భక్తాగ్రేసరుడు అయిన భక్తరామదాసు జన్మస్థలం కావడంతో ఈ ప్రాంతం ఎంతగానో చారిత్రాత్మకంగా, పర్యాటకంగా ప్రాముఖ్యతను సంతరించుకుందని వారు చెప్పారు. ఇంతటి ప్రాముఖ్యత కల్గిన నేలకొండపల్లి గ్రామంకు వివిద ప్రాంతాల నుంచి వచ్చే పర్యాటకులకు నేషనల్ హైవే పైకి వెళ్ళి వచ్చేందుకు ఎంట్రి, ఎగ్జిట్ ఏర్పాటు చేయడం ఎంతో అవసరమని కాంగ్రెస్ నాయకులు అందచేసిన వినతిపత్రంలో పేర్కొన్నారు. జాతీయ రహదారి పైకి వెళ్ళి వచ్చేందుకు గ్రామంలో ఎక్కడ ఎగ్జిట్, ఎంట్రి లేకపోవడం వలన ప్రజలకు, ఈ ప్రాంతకు వచ్చే పర్యాటకులకు ఎంతో ఇబ్బందికరంగా మారుతుందని వారు చెప్పారు. ఎంతో చారిత్రక, పర్యాటక ప్రాంతంగా ఉన్న నేలకొండపల్లి వద్ద నేషనల్ హైవే పైకి వెళ్ళి వచ్చే విధంగా సంభందిత అధికారులు ఎగ్జిట్, ఎంట్రి ఏర్పాటు చేయక పోవడం బాధకరమని వారు చెప్పారు. నేలకొండపల్లి గ్రామం వద్ద జాతీయ రహదారి పైకి వెళ్ళి వచ్చే విధంగా అనుసంధానంగా ఎంట్రి, ఎగ్జిట్ రహదారి సౌకర్యం కల్పించాలని. దీని వలన నేలకొండపల్లి మండలం లోని ప్రజలకు, పర్యాటకులకు ఎంతో ఉపయోగపడుతుందని వారు చెప్పారు. నేషనల్ హైవే రోడ్డు నిర్మాణం వలన ఈ ప్రాంతం లోని అనేక మంది సన్న,చిన్నకారు రైతులు తమ భూములను కోల్పోవలసి వచ్చిందని, మిగిలిన కొద్దిపాటి భూమికైనా ఎక్కువ ధరకు అమ్ముకునే వీలు లేకుండా పోయిందని వారు అన్నారు. నేషనల్ హైవే రోడ్డు పైకి ఎక్కుటకు, దిగుటకు సంభందిత అధికారులు గ్రామంలో నేషనల్ హైవే రోడ్డుకు అనుసంధానంగా రహదారి ఏర్పాటుకు ఎక్కడా మార్కింగ్ చేయలేదని వారు చెప్పారు. పైనంపల్లి వద్ద



గల టోల్‌గేట్ బైపాస్ రోడ్డులో ఎక్కితే 20కిలో మీటర్‌ల వరకు దిగే పరిస్థితి లేదన్నారు. నేషనల్ హైవే రోడ్డు వెళ్ళే మార్గం లోని స్థానిక ప్రభుత్వ కళాశాలల సమూహం సమీపంలో కానీ, ఆచార్లగూడెం గ్రామ క్రాస్‌రోడ్డు వద్ద కానీ నేషనల్ హైవే రోడ్డు పైకి వెళ్ళి వచ్చే విధంగా వాహనాలకు ఎంట్రి, ఎగ్జిట్ సౌకర్యం కల్పించాలని వారు కోరారు. దీంతో స్పందించిన రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచారశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తప్పకుండా నేషనల్ హైవే పైకి వాహనాలు వేళ్ళి వచ్చే విధంగా ఎంట్రి, ఎగ్జిట్ ఏర్పాటుకు కృషి చేస్తానని ఆయన కాంగ్రెస్ నాయకులకు హమీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పచ్చా కృష్ణారావు, గుండా బ్రహ్మం, అబ్దుల్, కోటి తదితరులు పాల్గొన్నారు.




## 7వ రోజుకు చేరిన దివ్యాంగుల నిరసన ధీక్షలు

*నేలకొండపల్లి, ఆగస్టు 13 ప్రభాతవార్త:*



దివ్యాంగుల ఆత్మ గౌరవంను కించపర్చే విధంగా అనుచిత వ్యాఖ్యానాలు చేసిన ఐఏఎస్ అధికారిణి స్మితసబర్వాల్ వెంటనే దివ్యాంగులకు క్షమాపణలు చెప్పాలని తెలంగాణ దివ్యాంగుల జాయింట్ యాక్షన్ కమిటి (టిడిజేఏసి) ఆధ్వర్యంలో దివ్యాంగులు నేలకొండపల్లి లోని పిఎస్ఆర్ సెంటర్ నందు చేపట్టిన నిరసన ధీక్షలు మంగళవారం నాటికి ఏడవ రోజుకు చేరాయి. దివ్యాంగుల రిజర్వేషన్‌ల పై అనుచిత వ్యాఖ్యానాలు చేసిన స్మితసబర్వాల్ పై కఠిన చర్యలు చేపట్టాలని, దివ్యాంగుల హక్కుల చట్టంను అన్ని పోలీసు స్టేషన్‌లలో అమలు చేసే విధంగా జిల్లా పోలీసు ఉన్నతాధికారులు తగిన చర్యలు చేపట్టాలని దివ్యాంగులు నినాధాలు చేస్తూ డిమాండ్ చేసారు. ఈ నిరసనధీక్షా శిభిరంను సిపిఐఎంఎల్ మాస్‌లైన్ పాలేరు డివిజన్ నాయకుడు పగిడికత్తుల రామదాసు, స్కూల్స్ స్వీపర్స్ సంఘం జిల్లా అధ్యక్షుడు ఎస్‌కే.ఇమామ్‌ఖాదర్ సందర్శించి సంఘీభావం తెలిపారు. ఈ నిరసన ధీక్షా శిభిరంలో దివ్యాంగుల జాయింట్ యాక్షన్ కమిటి గౌరవాధ్యక్షుడు గరిడేపల్లి వెంకటేశ్వర్లు, అధ్యక్షుడు పివి చలమయ్య, ఉపాధ్యక్షుడు బాకీ రామకృష్ణ, కార్యదర్శి చిర్రా బిక్షం, సంఘం నాయకులు ఎర్రం రామారావు, గడిపూడి భాస్కరరావు, ఎస్‌కే.విక్టర్‌పాల్, రామారావు, కొరివి వీరన్న, పిల్లి నాగరాజు, వీరబాబు, వై.నాగరాజు, డి.కోటేశ్వరరావు, సిహెచ్ శ్రీను, వాసురావు, ఏసు, చందు, పుల్లయ్య, పచ్చిపాల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు సాగర్ కాలువలో పడి వృద్ధురాలు మృతి

*నేలకొండపల్లి, ఆగస్టు 13 ప్రభాతవార్త:*

కొత్తకొత్తూరు గ్రామం లోని సిఆర్‌నగర్‌కు చెందిన గుగులోత్ బుజ్జి (70) అనే వృద్ధురాలు మృ తదేహం మంగళవారం అదే గ్రామం సమీపం లోని పవం ప్లాంట్ లాకుల వద్ద నీళ్ళలో తేలియాడుతూ గ్రామస్తులకు కన్పిం చింది. సోమవారం సాయంత్రం వృద్ధురాలు గుగులోత్ బుజ్జి ప్రమాదవశాత్తు సాగర్ కాలువలో పడి ఉంటుందని గ్రామస్తులు చెప్పారు. గుగులోత్ బుజ్జికి ముగ్గురు కుమారులు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.

## బదిలీపై వెళ్తున్న గని మేనేజర్‌కు సన్మానం

*రుద్రంపూర్, ఆగస్టు 13 - ప్రభాతవార్త:*

బదిలీపై వెళ్తున్న పీవీకే 5 గని మేనేజర్ పాలడుగు శ్రీనివాస్‌ను టీబీజీకేఎస్ ఆధ్వర్యంలో సన్మానించారు. శాలువ కప్పి సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఉపాధ్యక్షుడు గడప రాజయ్య, కూసన వీరభద్రం, రాసూరి శంకర్, నెమిళ్ల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



# బీఆర్ఎస్ పాలనలో రాష్ట్రం అన్ని రంగాల్లో విధ్వంసం

## కీర్తి, ప్రతిష్ట, ప్రచారం కోసం బటన్ నొక్కే వ్యక్తిని కాదు

## హరీష్‌రావు వ్యాఖ్యలపై మంత్రి తుమ్మల తీవ్ర భావోద్వేగం



**ఖమ్మం బ్యూరో, ప్రభాతవార్త:**
బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో అవినీతి, ఆరాచకం, దోపిడి, నిర్లక్ష్యంతో రాష్ట్రం విధ్వంసం జరిగిందని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాజీ మంత్రి హరీష్‌రావుపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ఖమ్మంలోని క్యాంపు కార్యాలయంలో మంగళవారం జరిగిన విలేకర్ల సమావేశంలో తుమ్మల మాట్లాడుతూ బీఆర్ఎస్ పాలనలో కేసీఆర్ ప్రారంభించిన సీతారామ ప్రాజెక్టును ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ప్రస్తుత మంత్రులు బటన్ నొక్కడం వింతగా ఉందని హరీష్‌రావు చేసిన వ్యాఖ్యలపై మంత్రి తుమ్మల తీవ్ర భావోద్వాగానికి గుర్రైయ్యారు. కీర్తి,ప్రతిష్ట, ప్రచారం, ప్రకటనలు, జై కొట్టంచుకోవటాలు మీకే చెల్లుబాటు అవుతాయని వారు విమర్శించారు. మీ పదేళ్ల పాలనలో రాష్ట్రం అదోగతి పాలైందని ఆ పాపాలను కడిగేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందని వీలుంటే మీరు కూడా వైరాలో జరిగే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సభకు వచ్చి గోదావరి జలాలతో ఆ పాపాలను కడుక్కోవచ్చని విమర్శించారు. తన 40ఏళ్ల రాజకీయ జీవితంలో ఎప్పుడూ చేసే పనిలో క్రెడిట్ కోసం ఆరాటపడలేదని మంత్రి అన్నారు. చేసిన పనుల్లో మంచి కనబడాలి కానీ, ప్లెక్సీల్లో కాదనే మనస్తత్వం తనదని చెప్పారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని పది నియోజకవర్గాలకు గోదావరి నీళ్లు అందించాలనే భావించాను తప్ప, తనకు వ్యక్తిగత స్వార్థం లేదన్నారు. ప్రజలను గందరగోళంలో పెట్టాలని, దాని ద్వారా రాజకీయ లబ్దిపొందాలని బీఆర్ఎస్ ప్రయత్నిస్తుందన్నారు. తాను అభిమానించే వ్యక్తులు కూడా ప్రస్తుతం మాట్లాడుతున్న తీరు తనను బాధపెట్టిందని తుమ్మల చెప్పారు. సీతారామ ప్రాజెక్టులో ఇప్పటికి పూర్తయింది. కేవలం మూడు పంప్‌హౌజ్‌లు మాత్రమేనన్నారు. టన్నెల్స్ పూర్తి కాకుండా, 155 స్ట్రక్చర్స్ పూర్తికాకుండా, ఫీల్డ్ చానల్స్ లేకుండా, డిస్ట్రిబ్యూటరీలు లేకుండా ఒక ఎకరానికి కూడా నీళ్లు రావన్నారు. అన్ని రావాలంటే ఇంకో ఐదేళ్ల సమయం, రూ.10వేల కోట్లు కావాలని చెప్పారు. అప్పటిదాకా వేచి ఉండకూడదనే ఉద్దేశ్యంతోఏ తమ ప్రభుత్వంలో ముఖ్యమంత్రి ఇరిగేషన్ మంత్రులున ఒప్పించి వైరా లింక్ కెనాల్‌ను తీసుకున్నామని వివరించారు. ఉమ్మడి రాష్ట్రంలో తెలుగుగంగతో పాటు అనేక చారిత్రాత్మిక ప్రాజెక్టుల్లో తన భాగస్వామ్యం ఉందన్నారు. శ్రీశైలం లెఫ్ట్ బ్యాంక్ కెనాల్, రైట్ బ్యాంక్ కెనాల్ తన చేతుల మీదుగా పనులు జరిగాయన్నారు. సాగర్ మీద నిర్మించిన ప్రతి లిఫ్ట్ మీద తన పేరు ఉందన్నారు. ఆ రైతుల ఆనందం కోసం, వారి పంటనలు చూసి ఆనందపడేవాడినన్నారు. ఖమ్మం జిల్లాకు గోదావరి నీళ్లు తీసుకురావాలనేది తన సుదీర్ఘ రాజకీయ కోరిక అని దాని కోసమే పార్టీలు మారానన్నారు. కేసీఆర్ ఆహ్వానం మేరకే అప్పట్లో బీఆర్ఎస్‌లో చేరానని, ఆయనతోనే సీతారామకు శంకుస్థాపన చేయించానన్నారు. రెండోసారి బీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత నాలుగైదేళ్ల పాటు నిర్లక్ష్యం చేసి కేవలం పంప్ హౌజ్‌లకు మాత్రమే పరిమితం చేశారన్నారు. ఆ తర్వాత రాహుల్‌గాంధీ పిలుపు మేరకు ఈ ప్రభుత్వంలో భాగస్వామ్యం అయ్యే అవకాశం వచ్చిందని చెప్పారు. రూ.8వేల కోట్లు ఖర్చు చేసినా ఒక్క ఎకరాకు నీళ్లిచ్చే అవకాశం లేకపోవడంతో భద్రాచలంకు సీఎం రేవంత్‌రెడ్డి వచ్చిన సమయంలో వైరా లింక్ కెనాల్ గురించి చెప్పి, ఒప్పించానన్నారు.

**– కుహనా విమర్శలకు సమాధానం చెప్పను**

ఏ ప్రాజెక్టు కట్టినా, ఎంత అభివృద్ది చేసినా ఆ డబ్బు ప్రజల కష్టంతో, వాళ్ల ట్యాక్‌లతో వచ్చిందేనని తుమ్మల అన్నారు. తన గురించి తెలిసిన వాళ్లు కూడా విమర్శలు చేస్తున్నారని, ఇకపై అలాంటి కుహనా విమర్శలకు సమాధానం చెప్పబోనన్నారు. అధికారం కోల్పోయాక ఇప్పుడు కొందరు హాస్టళ్లు, సోషల్ వెల్ఫేర్ అంటూ పరామర్శలు చేస్తున్నారని, గత పదేళ్లలో మీకు గురుకు రాలేదా, కళ్లకు కనబడలేదా అని ప్రశ్నించారు. బీఆర్ఎస్ అవినీతి, నిర్లక్ష్యం వల్లే విద్యార్థులకు ఈ అరిష్టం వచ్చిందన్నారు. రుణమాఫీ విషయంలో వాట్సాప్‌లో సమాచారం ఇవ్వాలని అంటున్నారని, రెండోసారి ప్రభుత్వ హాయంలో చేసిన రుణమాఫీ గురించి ముందుగా సోషల్ మీడియాలో వివరాలు తెలుసుకోవాలని ఎద్దేవా చేశారు. తమ ప్రభుత్వం రుణమాఫీ ప్రక్రియ ఇంకా పూర్తి కాలేదని, అప్పుడే ఎందుకు తొంద రపడుతున్నారని ప్రశ్నించారు. అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు తిరస్కరించి, పార్లమెంట్ ఎన్నికల్లో కూడా సక్రమమైన నిర్ణయం తీసుకున్నారన్నారు. తమ ప్రభుత్వం తప్పు చేస్తే ప్రజలే శిక్షిస్తారని అన్నారు. బీఆర్ఎస్ తప్పులను తమపై రుద్దాలని చూస్తేఅదితమకు అంటదని తుమ్మల స్పష్టం చేశారు.



# గాంధీనగర్ గురుకుల బాలుర పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఏసీబీ బృందం

## ఆధారాలతో నివేధిక సమర్పణ

## విలేఖరులతో ఏసీబీ, డీఎస్పీ రమేష్

**కారేపల్లి, ఆగస్టు 13, ప్రభాతవార్త ః**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గురుకుల పాఠశాలలో చదివే విద్యార్థుల సౌకర్యం వసతులు, నిర్వహణ, ఇతర అంశాలపై సమగ్ర నివేధికలో భాగంగా ఏర్పాటు చేసిన తనిఖీ బృందం మంగళవారం రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న గురుకులాలలో తనిఖీలు చేపట్టింది. ఇందులో భాగంగా కారేపల్లి మండల పరిధిలోని గాంధీనగరంలో బాలుర గురుకుల పాఠశాలలో ఏసీబీ డీఎస్పీ వై రమేషన నేతృత్వంలో తెల్లవారుజాము నుంచే ఆకస్మిక తనిఖీలను చేపట్టారు. ఈ సందర్భంగా ఉమ్మడి ఖమ్మం జిల్లా ఏసీపీ డీఎస్పీ వై రమేష్ విలేకరులతో మాట్లాడుతూ... రాఊష ప్రభుత్వ ఆదేశాలతో జరుగుతున్న ఈ తనిఖీలలో భాగంగా వివిద విభాగాలకు సంబందించిన నిపుణులైన అధికారులతో పాటు 20మంది ఈ తనికీలలో పాల్గొన్నారు. గాంధీనగర్ గురుకుల బాలుర పాఠశాలలో 640మంది ఈ విద్యా సంవత్సరంలో ఉండగా ఈ రోజున 149 మంది అబ్సెంట్ అయినట్లు గుర్తించారు. మొత్తం 27మంది సిబ్బందిలో ఇద్దరు సిబ్బంది ఎటువంటి సమాచారం లేకుండా విధులకు రాలేదని పేర్కొన్నారు. ప్రధానంగా వంట గది, భోజనశాల, హాల్, మూత్రశాలలు, మరుగుదొడ్ల నిర్వహణ అస్తవ్యస్తంగా ఉన్నట్లు గమనించామన్నారు. కనీసం చేపట్టాల్సిన పారిశుద్ధ్యం లేకపోవడంతో పాఠశాల మొత్తం అపరిశుభ్రం తాండవిస్తుండడం కనిపించిందన్నారు. పాఠశాల తరగతి గదులలో విద్యార్ధులకు అవసరమైన ఫర్నిచర్, ఫ్యాన్లు సైతం సరిగా లేదని, విద్యుత్ బోర్డులలో వైర్లు సైతం బయటికి కనిపించినట్లు గుర్తించడం జరిగిందన్నారు. పాఠశాలలో నీటి సమస్య నెలకొని ఉందని, నీటి కోసం ఏర్పాటు చేసిన మోటారు తక్కువ శక్తి కలిగిందని, వాటిని మార్చాల్సిన అవసరం ఉందన్నారు. తనిఖీ బృందం గమనించిన అన్ని అంశాలను ఫోటో సాక్ష్యాదారాలతో ఉన్నతాధికారులకు నివేదిక రూపంలో అందజేస్తామన్నారు. అనంతరం తనిఖీ బృందం అడిగిన సమాచారం, ఇతర రికార్డులను పాఠశాల ప్రిన్సిపాల్ హరికృష్ణ అందించారు. ఈ కార్యక్రమంలో తనిఖీ బృందం అధికారులు కిరణ్‌కుమార్, విజయ్‌కుమార్, రామ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# జెండా పండుగలో పాల్గొనునున్న మంత్రి తుమ్మల

**కొత్తగూడెం, ఆగస్టు 13 – ప్రభాతవార్త:**



జిల్లా కేంద్రమైన కొత్తగూడెం ప్రగతి మైదాన్‌లో ప్రభుత్వ ఆధ్వర్యంలో జరిగే స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ముఖ్య అతిథిగా రాష్ట్ర వ్యవసాయశాఖా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పాల్గొని జెండాను ఆవిష్కరించనున్నట్లు సమాచారం. పంద్రాగస్టు వేడుకల్లో మంత్రి పాల్గొననున్న దృష్ట్యా అధికారులు తగిన ఏర్పాట్లు చేస్తున్నారు. జెండా ఆవిష్కరణ అనంతరం పోలీసుల గౌరవవందనం స్వీకరించి స్టాల్స్‌ను పరిశీలించి ప్రజలను ఉద్దేశించి ప్రసంగించనున్నారు. అదే విధంగా విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలను తిలకిస్తారు.

# స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల ఏర్పాట్లు సక్రమంగా నిర్వహించాలి

## జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్

**ఖమ్మం, ఆగస్టు 13, ప్రభాతవార్త:**
స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని ఖమ్మం పోలీస్ పరేడ్ గ్రౌండ్స్‌లో చేపట్టనున్న ఏర్పాట్ల గురించి జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ మంగళవారం పెరేడ్ గ్రౌండ్ సందర్శించి అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్, అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పకడ్బందిగా నిర్వహించాలని అధికారులకు ఆదేశించారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు భద్రత, బందోబస్తు, పోలీసుల కవాతు, రిహార్సల్స్ తదితర అంశాలపై అధికారులతో చర్చించారు. జెండా ఆవిష్కరణ ముఖ్య అతిధి ప్రసంగం, స్వాతంత్ర్య సమరయోధుల సన్మానం అనంతరం నిర్వహించే సాంస్కృతిక కార్యక్రమాలు, ఉత్తమ సేవలు అందించిన అధికారులు, ఉద్యోగులకు అందించే ప్రసంసాపత్రాలు ప్రధానంలను అధికారులు పర్యవేక్షణ చేయాలని, ఎక్కడా ఎలాంటి సమస్యలు ఉత్పన్నం కలగకుండా అన్ని



ముందస్తు చర్యలు తీసుకోవాలని అన్నారు. పబ్లిక్ అడ్రస్ సిస్టం ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని, విద్యుత్ అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. పారిశుద్ధ్యం, వేడుకులకు వచ్చే ప్రజలు, సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించే పిల్లలకు, త్రాగునీరు తదితర ఏర్పాట్లు చేయాలన్నారు. ముందస్తుగా రిహార్సల్స్ చేసుకుంటే సమస్యలు రావని కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డిసిపి ఎ.నరేష్‌కుమార్, జిల్లా విద్యాధికారి సోమశేఖరశర్మ, జిల్లా పౌర సరపరాల అధికారి చందన్‌కుమార్, ఏసిపి సి.సుశీల్‌సింగ్, ఆర్ఎంఓ రాజశేఖర్, అర్బన్ తహాశీల్దార్ సిహెచ్.స్వామి, ఆర్ఐ కామరాజు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి

## - సమీక్షించిన ఎస్‌వోటు జీఎం కోటిరెడ్డి

**రుద్రంపూర్, ఆగస్టు 13 – ప్రభాతవార్త:**



పంద్రాగస్టు సందర్భంగా ఏరియాలో జరిగే వేడుకలకు అన్ని ఏర్పాట్లు చేయాలని ఎస్‌వోటు జీఎం కోటిరెడ్డి ఆదేశించారు. ఏరియా జీఎం ఆదేశానుసారం జీఎం కార్యాలయంలో, ప్రొఫెసర్ జయశంకర్ గ్రౌండ్ రుద్రంపూర్‌లో జరిగే వేడుకల ఏర్పాట్లపై ఎస్‌వోటు జీఎం సంబంధిత అధికారులతో సమీక్షించారు. త్వరితగతిన పనులు పూర్తి చేయాలని, సివిల్ డిపార్ట్‌మెంట్‌ను గ్రౌండ్ లెవలింగ్, ఇతర సివిల్ పనులను త్వరితగతిన రక్షణతో చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏజీఎం సివిల్ రామకృష్ణ, డీజీఎం శివకేశవరావు, ఏజీఎం ఫైనాన్స్ హనా సుమలత, డీవైపీఎంలు ఎం.శ్రావణ్‌కుమార్, సీనియర్ పీవో మురళి, ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్‌లు అనీల్, శంకర్, వి.శ్రీనివాసరావు, ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ , సివిల్ సూపర్‌వైజర్‌లు పాల్గొన్నారు.